PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 297 | విజయవాడ, శనివారం 1 జూన్ 2024 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 1 June 2024 | Rs

విద్యుత్ కోతలతో ఆక్వా రైతుల గగ్గోలు

- ఏరియేటర్ల నిర్వహణకు డీజిల్ వినియోగం
- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రోజుకు రూ.2.86 కోట్ల ఆర్థిక భారం

లోపలి పేజీలో..

వార్మప్ మ్యాచ్‌కు టీమిండియా సిద్ధం

- బంగ్లాదేశ్‌తో పోరు నేడు
- టి20 ప్రపంచకప్ రేపటినుంచే..

6

ప్రజ్వల్ రేవణ్ణను వైద్య పరీక్షల నిమిత్తం బెంగళూరులోని బౌరింగ్ ఆసుపత్రికి తరలిస్తున్న సిట్ అధికారులు

ప్రజ్వల్ రేవణ్ణకు ఆరు రోజుల సిట్ కస్టడీ

బెంగళూరు : మహిళలపై లెక్కలేనన్ని అత్యాచారాలకు, లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జెడిఎస్ నాయకుడు, ఎంపి ప్రజ్వల్ రేవణ్ణను ఆరు రోజుల పాటు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కస్టడీకి అప్పగిస్తూ 42వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. శుక్రవారం తెల్లవారుజామున జర్మనీలోని మ్యూనిచ్ నగరం నుండి బెంగళూరుకు చేరుకున్న ఆయనను సిట్ మహిళా బృందం అదుపులోకి తీసుకుని నగరంలోని సిఐడి ప్రధాన కార్యాలయానికి తరలించింది. బెంగళూరులోని బౌరింగ్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం న్యాయ స్థానం ఎదుట ఆయనను హాజరుపరిచారు.

మాజీ ప్రధాని దేవగౌడ మనుమడు, హసన్‌లో తిరిగి ఎంపీగా పోటీ చేసిన రేవణ్ణ పోలింగ్ ముగిసిన వెంటనే అంటే ఏప్రిల్ 27న జర్మనీ వెళ్లిపోయారు. తర్వాత సిబిఐ ద్వారా సిట్ అభ్యర్థించడంతో ఆయన ఆచూకీ తెలియజేయాలని కోరుతూ ఇంటర్‌పోల్ బ్లూకార్నర్ నోటీసు జారీ చేసింది. తనపై వస్తున్న ఆరోపణలు, నమోదైన కేసుల వెనుక రాజకీయ కుట్ర వుందని ప్రజ్వల్ ఎదురుదాడి చేశారు.. తాను డిప్రెషన్‌లోకి వెళ్లినట్లు ఈ వారం ఒక వీడియో ప్రకటన జారీ చేశారు. ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు వున్న సెషన్స్ కోర్టులో మే 29న ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశారు.

దానిపై అభ్యంతరాలు ఏమైనా వుంటే తెలియజేయాల్సిందిగా సిట్‌కు సెషన్స్ కోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా, ప్రజ్వల్ రేవణ్ణపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పలు పార్టీలు, మహిళా సంఘాలు, ప్రజాసంఘాలు ఆందోళనలు నిర్వహించాయి. ఈ అంశం కర్ణాటక ఎన్నికల్లో ప్రచారాంశంగా మారింది. కాంగ్రెస్‌సహా పలు పార్టీలు ప్రచార సభల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. జెడిఎస్ మిత్రపక్షం కావడంతో ప్రధాని నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షా బిజెపి ఎన్నికల ప్రచార సభల్లో ఈ అంశాన్ని ప్రస్తావించలేదు.

సెక్స్ కుంభకోణంలో ట్రంప్ దోషి

- జులై 11న శిక్ష ఖరారు
- న్యూయార్క్‌లోని మన్‌హటన్ కోర్టు తీర్పు

5

ఎబి వెంకటేశ్వరరావుకు పోస్టింగ్

- ఇలా బాధ్యతలు స్వీకరణ..
- అంతలోనే రిటైర్మెంటు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు సీనియర్ ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావుకు పోస్టింగ్ ఇచ్చింది. ప్రింటింగ్, స్టేషనరీ అండ్ స్టోర్స్ పర్చేజ్ కమిషనరుగా ఎబి వెంకటేశ్వరరావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి శుక్రవారం ఉదయం ఉత్తర్వులు జారీ చేశారు. మధ్యాహ్నం ఆయన బాధ్యతలు చేపట్టారు. డైరెక్టర్ జనరల్ హోదాలో వున్న ఎబి వెంకటేశ్వరరావును వైసిపి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పరికరాల కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడ్డారంటూ సస్పెండ్ చేసింది. ఈ ఐదేళ్లపాటు అనేక కేసులు, హైకోర్టు, సుప్రీం కోర్టు, కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ (క్యాట్) మెట్లు ఎక్కి అనేక విచారణలు ఎదుర్కొని మొత్తంగా ఆయన లక్ష్యం మేరకు యూనిఫామ్‌తోనే రిటైర్ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కొన్నేళ్ల తర్వాత ఇదే ఆఫీసులో ఛార్జ్ తీసుకుంటున్న తనకు అండగా నిలిచిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 'ఇవాళే నా ఉద్యోగ విరమణ రోజు, ఈ రోజే పోస్టింగ్ ఆర్డర్ తీసుకున్నా.. సాయంత్రం ఉద్యోగ విరమణ చేసే అవకాశం నాకు మాత్రమే వచ్చింది' అని ఎబి వెంకటేశ్వరరావు అన్నారు. యూనిఫామ్‌తో ఉద్యోగ విరమణ చేయడంతో తన కల నెరవేరినట్లుగా భావిస్తున్నానని తెలిపారు.

నిప్పుల వర్షం

వడగాడ్పులతో పిట్టల్లా రాలుతున్న జనం

బీహార్‌లో 10 మంది పోలింగ్ సిబ్బందితో సహా 14 మంది బలి

ఉత్తరప్రదేశ్‌లో 166 మంది, ఒడిశాలో 10 మంది, జార్ఖండ్‌లో నలుగురు మృతి

న్యూఢిల్లీ : దేశంలో నిప్పుల వర్షం కురుస్తోంది. గత వారం రోజుల నుంచి ఉత్తరభారతంలో 50 డిగ్రీల సెల్సియస్ వరకూ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వడగాడ్పులకు వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. శుక్రవారం ఒక్కరోజే వివిధ రాష్ట్రాల్లో 50 మందికిపైగా మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. బీహార్‌లో 10 మంది పోలింగ్ సిబ్బందితో సహా 14 మంది మరణించగా, ఉత్తరప్రదేశ్‌లో 166 మంది, ఒడిశాలో 10 మంది, జార్ఖండ్‌లో నలుగురు మరణించారు. ఉత్తర ప్రదేశ్‌లోని మిర్జాపూర్‌లో ఎన్నికల విధుల కోసం నియమించిన ఏడుగురు భద్రతా సిబ్బంది వడగాల్పులతో మరణించారని ఒక విలేకరి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. బీహార్‌లో శుక్రవారం మధ్యాహ్నానికి గత 24 గంటల్లో 10 మంది పోలింగ్‌సిబ్బంది సహా 14 మంది ప్రాణాలు కోల్పోయారని బీహార్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. భోజ్‌పూర్‌లో ఐదుగురు, రోహతస్‌లో ముగ్గురు ఎన్నికల సిబ్బంది మరణించారు. కైమూర్, ఔరంగాబాద్ జిల్లాల్లో ఒకొక్కరు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మరో నలుగురు చనిపోయారు. రాష్ట్రంలోని బక్సర్‌లో అత్యధికంగా 47.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవగా, చాలా ప్రాంతాల్లో 44 డిగ్రీల కంటే అధికంగా నమోదైంది. జూన్ 8 వరకూ అన్ని పాఠశాలలు, కోచింగ్ సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించారు. బీహార్‌లో శనివారం చివరి దశలో భాగంగా 8 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

న్యూఢిల్లీలో ఎండ వేడిమి భరించలేక తలను నీటితో తడుముకుంటున్న మహిళ

జార్ఖండ్‌లో వడగాడ్పులకు నలుగురు మరణించారు. 1,326 మంది వడదెబ్బకు గురై వివిధ ఆసుపత్రుల్లో చేరారు. పాలములో ముగ్గురు, జంషెడ్‌పూర్‌లో ఒకరు మరణించినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని దల్తోంగంజ్, గర్హ్వా ప్రాంతాల్లో అత్యధికంగా 47 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవగా, మిగిలిన జిల్లాల్లో 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఒడిశాలోని రూర్కెలా ప్రభుత్వ ఆసుపత్రిలో 10 మంది వడదెబ్బ కారణంగా మరణించారు.

యుపిలో రెండు రోజుల్లో 166మంది మృతి

ఉత్తరప్రదేశ్‌లో గత రెండు రోజుల్లోనే 166 మంది మరణించారు. మధ్య ఉత్తరప్రదేశ్‌లో వేడిగాలుల కారణంగా 47 మంది చనిపోయారు. వారణాసి, పరిసర జిల్లాల్లో 72 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రయాగ్‌రాజ్‌లో 11 మంది, కౌశాంబిలో తొమ్మిది మంది, ప్రతాప్‌గఢ్‌లో ఒకరు, గోరఖ్‌పూర్‌లో ఒక బాలికతో సహా ముగ్గురు మరణించారు. అంబేద్కర్ నగర్‌లో నలుగురు, శ్రావస్తి, గోండాలో ఒక్కొక్కరు వడదెబ్బకు, ఝాన్సీలో ఆరుగురు చనిపోయారు. ఘజియాబాద్‌లో ఒక శిశువుతో సహ నలుగురు, ఆగ్రాలో ముగ్గురు, రాంపూర్, లఖింపూర్ ఖేరీ, పిలిభిత్, షాజహాన్‌పూర్‌లో ఒక్కొక్కరు మరణించారు. సహరాన్‌పూర్‌లోని శివాలిక్ కొండల్లో కార్చిచ్చు రేగింది. ప్రయాగ్‌రాజ్ రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు చెలరేగడంతో, ఆ ప్రాంతంలో కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా కరెంటు కోతలతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్నో, ఝాన్సీ, లఖింపూర్, రాయ్‌బరేలీలో కరెంటు కోతతో ప్రజలు,వ్యాపారులు ఆందోళనకు దిగారు. అయోధ్య, గోండాలో కూడా నిరసనలు తెలిపారు.

మరో 2 రోజుల పాటు వడగాల్పులు

దేశంలోని ఉత్తర, వాయువ్య, మధ్య ప్రాంతాల్లో కొనసాగుతున్న భారీ ఉష్ణోగ్రతలు మరో రెండు రోజుల పాటు కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) ప్రకటించింది. తరువాత క్రమంగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయని తెలిపింది. దేశంలో అనేక ప్రాంతాలు అధిక ఉష్ణోగ్రతలతో బాధపడుతుండగా, మణిపూర్, అస్సాంలు రెమాల్ తుపాను కారణంతో భారీ వర్షాలకు గురవుతున్నాయి. శుక్రవారం అనేక ప్రాంతాలు జలమయ్యాయి. రాబోయే ఐదు రోజుల్లో అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, సిక్కింలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది.

విభజనకు పదేళ్ళు

పెండింగ్‌లోనే సమస్యలు

పట్టించుకోని కేంద్రం



ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

సమైక్య రాష్ట్ర విభజన జరిగి జూన్ రెండవ తేదినాటికి పదేళ్లు గడుస్తోంది. అయినా, ౦ండు రాష్ట్రాల మధ్య విభజన అంశాలు సమస్యలు అనేకం అపరిష్కృతంగానే ఉన్నాయి. ఈ పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ అంశాన్ని ఏమాత్రం పట్టించుకోలేదు. ఇరు రాష్ట్రాల సమీక్షల్లో పరిష్కారం కాని అనేక అంశాలు కేంద్రం ముందకు వెళ్లినప్పటికీ తనకు సంబంధం లేదన్నట్లు వ్యవహరించింది.

షీలా బిడే కమిటీ ఏమైంది

విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 లోని అంశాలు అపరిష్కృతంగానే ఉన్నాయి. . హైదరాబాద్ నగరంలో ఉమ్మడి ఆస్తులుగా ఉన్న వాటిల్లో పంపకాలు ఇంకా పూర్తి కాలేదు. అక్కడ ఉన్న భవనాలు, భూములుపై ఇంకా వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. ఇరిగేషన్, ఆర్‌టిసి వంటి సంస్థల్లో భారీ ఎత్తున స్థిరాస్తులు ఉన్నాయి. షెడ్యూల్ తొమ్మిదిలో ఉన్న విత్తనాభివృద్ధి సంస్థ, అగ్రో ఇండస్ట్రియల్ అభివృద్ధి సంస్థ, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వంటి సంస్థల ఆస్తులపై చర్చలు మాత్రమే జరుగుతున్నాయి తప్ప పరిష్కారం కనిపించడం లేదు. వీటి పరిష్కారానికి కేంద్రం నియమించిన షీలా బిడే కమిటీ తొలి దశలో కొన్ని అంశాలపై దృష్టి సారించి పరిష్కారాలు చూపించినప్పటికీ పెద్దగా పురోగతి లేదు.

తేలని విద్యుత్ బకాయిలు

ఇక రెండు రాష్ట్రాల మధ్య విద్యుత్ బకాయిల అంశం అపరిష్కృతంగానే ఉండిపోయింది. బకాయిలు చెల్లించాలని ఆంధ్రా డిమాండ్ చేస్తుండగా, ఎంతో తేలడం లేదంటూ తెలంగాణ జాప్యం చేస్తోంది. విభజన సమయంలో ఉద్యోగుల పంపకాల కోసం కమలనాధన్ కమిటీ ఏర్పాటుచేసినప్పటికీ పదేళ్లు దాటుతున్నా ఇంకా ఆ సమస్య వెంటాడుతూనే ఉంది. తెలంగాణకు చెందిన వారు ఇప్పటికీ అనేక మంది ఆంధ్రాలోనే పనిచేస్తూ తమను తెలంగాఖు పంపించాలన్న డిమాండ్ కూడా చేస్తున్నారు

హైదరాబాద్ తెలంగాణకే..

విభజన చట్టం ప్రకారం పది సంవత్సరాల పాటు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంది. ఓటుకు నోటు వివాదం తరువాత అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనాయంత్రంగా మొత్తాన్ని హడావిడిగా అమరావతికి తరలించింది. కొన్ని నిర్మాణాలను చేపట్టింది. మరోవైపు సాంకేతికంగా హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగానే కొనసాగింది. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, ఎన్నికల కమిషన్ రికార్డుల్లో టిడిపి, వైసిపిల కార్యాలయల అడ్రసులు సైతం హైదరాబాద్‌లోనే ఉన్నాయి జూన్ రెండుతో పదేళ్ల గడువు ముగియడంతో హైదరాబాద్ తెలంగాణ రాజధానిగా పూర్తిస్థాయిలో కొనసాగనుంది. మరోవైపు రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత మూడు రాజధానులలంటు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రకటనతో అమరావతి భవితవ్యం అగమ్యగోచరంగా మారిన విషయం తెలిసిందే.

విద్యార్థుల ఇళ్లకు ఉపాధ్యాయులు

- ఏడాదికి రెండు సార్లు సందర్శన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యార్థుల ఇళ్లను ఉపాధ్యాయులు సందర్శించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 1 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల ఇళ్లను ఏడాదికి రెండు సార్లు సందర్శించాలని పేర్కొంది. 'తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల గృహ సందర్శన' కార్యక్రమం పేరుతో పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ జిఓ 26ను విడుదల చేశారు. 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఈ కార్యక్రమం అమలుకానుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ప్రతియేటా జూన్‌లో తొలిసారి, జనవరిలో మరోసారి విద్యార్థుల ఇళ్లను సందర్శించాలని ఆదేశించారు. జూన్‌లో సందర్శించిన సమయంలో ప్రతి విద్యార్థికీ వ్యక్తిగత వార్షిక విద్యా ప్రణాళికను రూపొందించాలన్నారు. అర్థసంవత్సర పరీక్షల తరువాత జనవరిలో సందర్శించి విద్యార్థుల పురోగతిపై చర్చించి కోర్సులో అవసరమైన సవరణలు చేయాలని పేర్కొన్నారు.

స్వామి వివేకానంద చికాగో సందేశం తెలుసా?

మోడీని ప్రశ్నించిన సీతారాం ఏచూరి



న్యూఢిల్లీ : స్వామి వివేకానంద చికాగో ప్రసంగపు ముగింపు మాటలు ప్రధాని మోడీకి తెలుసా? అని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రశ్నించారు. తమ స్వంత మతమే ప్రత్యేకించి మనుగడ సాగించాలని కలలు కనే వారిని చూసి తాను జాలి పడతానని స్వామి వివేకానంద చేసిన వ్యాఖ్యలను ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. ప్రపంచ మతాల మహా సమ్మేళనం ముగింపు సమావేశంలో స్వామి వివేకానంద ఇలా అన్నారు.. తాత్వికవేత్త, రామకృష్ణ పరమహంస శిష్యుడైన వివేకానంద 1893 సెప్టెంబరు 11-17 మధ్య చికాగోలో జరిగిన మహా సమ్మేళనంలో చారిత్రక రీతిలో ప్రసంగించారు. ప్రఖ్యాతి చెందిన ఆయన ప్రసంగంలోని ఒక కొటేషన్‌ను ఆ పోస్ట్‌లో ఏచూరి పంచుకున్నారు.

"తమ మతం ప్రత్యేకంగా మనుగడ సాగించాలని, ఇతరుల మతాలు నాశనమై పోవాలని ఎవరైనా కలలు కన్నట్లైతే నేను వారిని చూసి జాలి పడతా. 'ఘర్షణ కాదు సాయపడాలి', సమీకరణ కావాలి, విధ్వంసం కాదు, శాంతి సామరస్యతలు కావాలి, కలహాలు కాదు." అని ప్రతి మతం బ్యానర్‌పై త్వరలో రాయబడుతుందని ఆ వ్యక్తికి చూపిస్తా" అని వివేకానంద ఆనాటి ప్రసంగంలో పేర్కొన్నారు.

లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా మోడీ ఇతర బిజెపి నేతలు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, ప్రసంగాలను సిపిఎం ఇతర ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా విమర్శించాయి. శనివారం చివరి దశ పోలింగ్ జరగబోతోంది. మోడీ, బిజెపి నేతలు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారంటూ సిపిఎం అనేకసార్లు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ప్రచారం ముగించుకున్న ప్రధాని మోడీ గురువారం సాయంత్రం కన్యాకుమారి చేరుకుని అక్కడ వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద 45గంటల ధ్యానాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం కూడా ఎన్నికల స్టంట్ అని, 2019 ఎన్నికల సందర్భంలో కేదారినాథ్‌లో ఆయన ఇదేవిధంగా చేశారని పలువురు విమర్శిస్తున్నారు.

అతిసారతో మరో ఇద్దరు మృతి

- విజయవాడలో 15 రోజుల్లో 8 మంది మృత్యువాత

ప్రజాశక్తి- విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్

విజయవాడ నగరంలో అతిసార పలు ప్రాంతాలకు రోజురోజుకూ విస్తరిస్తోంది. మొదటగా మొగల్రాజపురంలో వెలుగుచూసిన అతిసార... ఆ తర్వాత పాయకాపురం ప్రాంతానికి విస్తరించింది. దీంతో, మరణాల సంఖ్య పెరుగుతోంది. పదుల సంఖ్యలో బాధితులు వివిధ ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. తాజాగా ఇద్దరు మరణించడంతో గత పదిహేను రోజుల్లో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. పాయకాపురం రాధానగర్‌కు చెందిన చౌదరి కనకమ్మ (60) గత వారం రోజుల నుంచి వాంతులు, విరోచనాలతో బాధపడుతూ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో గురువారం రాత్రి మృతి చెందింది. మొగల్రాజపురం గుమ్మడి వారి వీధికి చెందిన మెట్టు అంజమ్మ (70) గత మూడు రోజుల నుంచి నగరంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మరణించారు. ఈ రెండు ప్రాంతాలకు చెందిన సుమారు 50 మందికిపైగా బాధితులు వివిధ ప్రయివేటు ఆస్పత్రుల్లోనూ, ఇళ్ల వద్ద చికిత్స పొందుతున్నారు. గత పదిహేను రోజుల్లో మొగల్రాజపురానికి చెందిన శిఖా ఇందిర (36), వల్లూరి దుర్గారావు (46), కాకర్లమూడి ఇందిర (55), ఇడుపుల కల్యాణ్ (26), పాయకాపురానికి చెందిన రామవరపు సన్యాసమ్మ (80), యడ్లపల్లి వినయ్ సిద్ధార్థ (7 నెలలు) అతిసారతో మరణించారు.

కలుషిత నీరే కారణం

గత రెండు నెలలుగా నగరంలో కలుషిత నీరు సరఫరా అవుతోంది. భవానీపురంలోని హెడ్ వాటర్ వర్క్స్ వద్ద నుండి నీటిని శుద్ధిచేయకుండా పంపిణీ చేస్తున్న నీరు రంగుమారి వస్తోందని, బురద నీళ్లు వస్తున్నాయని ప్రజలు ఫిర్యాదులు చేసినా నగర పాలక సంస్థలో పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. దీనికితోడు నగరంలో డ్రెయినేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతోపాటు అనేకచోట్ల పైపులు లీకై మురుగునీరు కలవడంతో అతిసార ప్రబలుతోందని చెబుతున్నారు.

మృతుల కుటుంబాలకు సిపిఎం నేతల పరామర్శ

అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్నట్లు పలువురు బాధితులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి తదితరులు పరామర్శించారు. బాధితుల ఇళ్లకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. స్థానికులు మాట్లాడుతూ కలుషిత నీటి వల్లే పలువురు అస్వస్థతకు గురైనట్లు నేతల దృష్టికి తీసుకొచ్చారు.

ధ్యానంలో మోడీ.. దేశం సంగతేంటి?

- ఇన్‌ఛార్జిని నియమించకపోవటం బాధ్యతారాహిత్యం
- మోడీ తీరుపై మాజీ ఉన్నతాధికారుల అసంతృప్తి

ఉపాధి పనుల్లోనూ 'వెలివేత'

- దళిత మహిళ ఆత్మహత్యాయత్నం

లోపలి పేజీలో..

అసైన్డ్ భూముల వివరాల వెల్లడికి గోప్యత ఎందుకు?

పూసపాటిరేగ మండలం చోడమ్మ అగ్రహారంలో అసైన్డు భూమి

- పెద్దల ఒత్తిడే కారణమన్న అనుమానాలు
- వివాదమౌతున్నా పెదవి విప్పని అధికారులు

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

'ఫైల్ నడిచి చాలా రోజులు కావచ్చింది కదా..! ఎన్ని ఎకరాలనేది ఫిగర్ సరిగా గుర్తులేదు. డిఆర్‌ఒను అడగండి. నేను కూడా డిఆర్‌ఒకి చెప్తాను.'



జిల్లాలోని అసైన్డ్ భూముల వివరాల గురించి కలెక్టర్ ఎస్. నాగలక్ష్మిని ప్రజాశక్తి ప్రశ్నించినప్పుడు ఆమె ఇచ్చిన జవాబిది!

'అబ్బో అసైన్డ్ ల్యాండ్ వివరాలా? ఇప్పుడు ఇవ్వలేం. అంతా ఎలక్షన్ పనిలో ఉన్నాం కదా. ఏదైనా కౌంటింగ్ పూర్తయితే తప్ప చెప్పలేం. అయినా ఈ వివరాలు మీకు ఇవ్వాలన్న విషయం కలెక్టర్ గారు కూడా నాకు చెప్పలేదు.'

కలెక్టర్ సూచన మేరకు డిఆర్‌ఓ ఎస్‌డి అనితను కలవగా, ఆమె స్పందన ఇది!

ఇప్పుడే కాదు. కొంతకాలంగా విజయనగరం జిల్లాలో అసైన్డ్ భూముల వివరాలను వెల్లడించడానికి అధికారయంత్రాంగం ఏదో ఒక సాకుతో వాయిదా వేస్తూనే ఉంది. అధికారుల ఈ దాటవేత ధోరణి వెనుక అసైన్డ్ భూములపై కన్నేసిన 'పెద్దల' ఒత్తిడి ఏమైనా ఉందా అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ విషయం మీడియాలో చర్చనీయాంశమైనా అధికారయంత్రాంగం పెదవి విప్పకపోవడంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఇవీ కారణాలు

9/23 ఆర్డినెన్స్ ద్వారా 2003నాటికి ముందు దళితులు, ఇతర పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములపై పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిప్రకారం 20ళ్ల క్రితం పంపిణీచేసిన భూముల వివరాలు, అందులో ప్రస్తుతం సాగులోవున్న భూమి, సాగుచేస్తున్న రైతులు తదితర వివరాలను గత ఏడాది అక్టోబర్ నెలలోనే అన్ని జిల్లాల్లోనూ సేకరించారు. సిసిఎల్ఎకు నివేదికలు కూడా పంపారు. కానీ, విజయనగరం, విశాఖపట్నం వంటి జిల్లాల్లో ఆ వివరాలు బయటపెట్టలేదు. దీనివెనుక ఈ భూములపై కన్నేసిన పెద్దల హస్తం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. క్రయ, విక్రయ ఒప్పందాలు కుదుర్చుకుని ఆ తరువాతే మిగతా 5లో

సజ్జలపై క్రిమినల్ కేసు నమోదు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదైంది కౌంటింగ్ ఏజెంట్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో టిడిపి నేతలు దేవినేని ఉమా, గూడపాటి లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు 153, 505, 125 సెక్షన్ కింద ఆయనపై తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన పార్టీ ఏజెంట్ల అవగాహన సదస్సులో మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు నిబంధనలను అధిగమించి పనిచేయాలని వైసిపి వారికి సూచించారు. దీనిపై గురువారం రాత్రి కేసు నమోదు చేయగా శుక్రవారం పోలీసులు ఫిర్యాదు దారులకు సమాచారం ఇచ్చారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు. అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా కార్డన్ సెర్చ్

- డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎన్నికల కౌంటింగ్ తర్వాత శాంతిభద్రతలను పూర్తి స్థాయిలో పరిరక్షించేందుకే రాష్ట్ర వ్యాప్తంగా కార్డన్ సెర్చ్‌ను కొనసాగిస్తున్నామని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కార్డన్ సెర్చ్ వివరాలను తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా రాష్ట్ర పోలీసుశాఖ ముందుకెళ్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 579 ప్రాంతాల్లోని ముఖ్యమైన కూడళ్లు, గ్రామ శివార్లు, అనుమానిత వ్యక్తులు, పాత నేరస్తుల ఇళ్లు, షాపులు, గడ్డి వాములు, తదితర ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్‌ను నిర్వహించామని తెలిపారు. అలాగే వాహనాల రికార్డులను పరిశీలించి సరైన పత్రాలు లేని 3,524 వాహనాలను సీజ్ చేశామన్నారు. 307 లీటర్ల మద్యాన్ని సీజ్ చేసి 1,400 లీటర్ల నాటుసారా ఊటను ధ్వంసం చేశామని తెలిపారు. ఈ కార్డన్ సెర్చ్‌లో మొత్తం 16 మందిని అరెస్టు చేశామన్నారు.

పోస్టల్ బ్యాలెట్ అంటే భయమెందుకు?

- వైసిపికి ఎంఎల్‌సి అశోక బాబు ప్రశ్న

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోస్టల్ బ్యాలెట్ అంటే వైసిపి నేతలు ఎందుకు అంతగా భయపడుతున్నారో అర్థం కావడం లేదని టిడిపి ఎమ్మెల్సీ పి.అశోక్ బాబు అన్నారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్టాంప్, సీల్ లేకపోయినా, బ్యాలెట్స్‌ను తిరస్కరించొద్దని వాటిని పరిగణనలోకి తీసుకొని కౌంట్ చేయాలని 2023లోనే కేంద్ర ఎన్నికల కమిషనర్ సర్క్యులర్ ఇచ్చారని తెలిపారు.

దీనిని ఉటంకిస్తూ తాము పోస్టల్ బ్యాలెట్ రిజెక్ట్ చేయమని స్పష్టంగా ఎన్నికల కమిషనర్ సర్క్యులర్ ఇచ్చారని పేర్కొన్నారు. హైకోర్టులో ఈ అంశంపై వైసిపి రిట్‌పటిషన్ వేసిందని, చివరకు కేసును వారే విత్‌డ్రా చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కేసు నుంచి తప్పుకోవడమే కాకుండా కేంద్ర ఎన్నికల కమిషన్ వివరణపై ఛాలెంజ్ చేస్తామని వైసిపి కోర్టుకు చెప్పటంలోనే వారి డొల్లతనం తెలుస్తోందని పేర్కొన్నారు.

కౌంటింగ్‌లో అప్రమత్తం

- చీఫ్ ఏజెంట్లకు టిడిపి దిశానిర్దేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికల ఫలితాల లెక్కింపు సమయంలో అప్రమత్తంగా ఉండాలని టిడిపి నేతలు ఆ పార్టీ ఎన్నికల కౌంటింగ్ చీఫ్ ఏజెంట్లకు చెప్పారు. టిడిపి కార్యాలయంలో టిడిపి-జనసేన-బిజెపి అభ్యర్థుల ఎన్నికల కౌంటింగ్ చీఫ్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు ఆధ్వర్యాన ఈ కార్యక్రమం జరిగింది. కౌంటింగ్‌కు వెళ్లేముందు అన్ని దస్త్రాలనూ ఏజెంట్లు వారి వద్దే ఉంచుకోవాలని నాయకులు సూచించారు. లెక్కింపు సమయంలో ఏమైనా అభ్యంతరాలుంటే వెంటనే పార్టీ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

పోస్టల్ బ్యాలెట్ కంటే ఇవిఎం ఓట్లపై దృష్టి ఎక్కువ సాధించాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు కేంద్రాల్లోనే ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్సీ పి అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, నాయకులు కృష్ణయ్య, కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం కార్యాలయం జోలికొస్తే

ఐక్యంగా ప్రతిఘటిస్తాం

ఎండోమెంట్ ఎసిని సస్పెండ్ చేయాలి : అఖిలపక్ష నాయకులు

ప్రజాశక్తి- కడప అర్బన్

వైఎస్ఆర్ జిల్లా సిపిఎం జిల్లా కార్యాలయం జోలికొస్తే ఐక్యంగా ప్రతిఘటిస్తామని అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు. యాదాళ పిచ్చయ్య ట్రస్ట్‌కు, అర్హతలేని సభ్యులకు కడప ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ సహకరించడం దారుణమని అన్నారు. కలెక్టర్ స్పందించి ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం పాత బస్టాండ్‌లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో అఖిలపక్ష నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. సిపిఎం జిల్లా పూర్వ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ 30 సంవత్సరాల కిందట యాదాళ పిచ్చయ్య ట్రస్ట్ స్థలాన్ని రాజకీయ పలుకుబడిగల కొంతమంది కబ్జా చేశారని, వారి నుంచి ట్రస్టు స్థలాన్ని కాపాడాలని ట్రస్ట్ అప్పటి పెద్దలు సిపిఎం జిల్లా కార్యాలయానికి వచ్చి కోరారని వివరించారు. సిపిఎం కార్యాలయ నిర్మాణానికి తాము సహకరిస్తామని వారు హామీ ఇచ్చారని చెప్పారు. ఈ స్థలం ప్రజా ప్రయోజనానికి ఉపయోగపడాలని కోరారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో నాటి సిపిఎం నాయకత్వం, జిల్లాలోని కార్యకర్తలు కబ్జాదారులను తరిమేసి ట్రస్ట్ స్థలాన్ని కాపాడిందని గుర్తు చేశారు. నాటి ట్రస్ట్ సభ్యులు సిపిఎం కార్యాలయ నిర్మాణానికి 20 సెంట్ల స్థలం కేటాయిస్తున్నట్లు తెలియపరచారని వివరించారు. ఆ స్థలంలోనే సిపిఎం కార్యాలయాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఆ తర్వాత సదరు ట్రస్ట్ స్థలం ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆధీనంలోకి వెళ్లిందని చెప్పారు. యాదాళ పిచ్చయ్య 1920కు ముందు నాటి మద్రాస్ బ్రిటిష్ రెసిడెన్సీలోని రిజిస్టర్ కార్యాలయంలో ఈ ట్రస్ట్‌కు కార్యదర్శిగా కలెక్టర్, ట్రస్ట్ అధ్యక్షులుగా జిల్లా మెజిస్ట్రేట్, ట్రస్ట్ మెంబర్‌గా స్వచ్ఛంద సంఘ సేవకుడిని నియమించారని తెలిపారు. సంఘసేవ కార్యక్రమాలకు మాత్రమే వినియోగించేటట్లుగా నిబంధనలు రూపొందించారని చెప్పారు. కాలక్రమంలో యాదళ పిచ్చయ్య కుమారుని తరపు వారసులు లేకుండాపోయారని తెలిపారు. అర్హతలేని వారు ఈ ట్రస్టులో సభ్యులుగా చేరడానికి అధికారంలో ఉన్న ప్రభుత్వాలను ప్రభావితం చేశారని అన్నారు. చట్టవిరుద్ధంగా అక్రమ పద్ధతిలో ట్రస్ట్ మెంబర్లుగా నకిలీ పత్రాలతో, ఫోర్జరీ సంతకాలతో చేరి, దేవాదాయ శాఖ అధికారులతో కలసి రికార్డులను తారుమారు చేసి ట్రస్టు ఆస్తులను నిబంధనలకు భిన్నంగా అనుభవించడానికి, విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఎండోమెంట్ ఎసి శంకర్ బాలాజీని ప్రభావితం చేసి, కోట్ల రూపాయల విలువైన ప్రజా ప్రయోజనాల కోసం ఏర్పర్చిన ట్రస్ట్ స్థలాన్ని దురాక్రమణ చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. దానికి సంబంధించిన రుజువులు, ఆధారాలతో హైకోర్టులో సిపిఎం రిట్ పిటిషన్ వేసి వ్యాజ్యాన్ని నడుస్తోందని తెలిపారు. హైకోర్టు తుదితీర్పు రాకమునుపే సదరు దేవాదాయ శాఖ అనుభవంలో ఉన్న స్థలాన్ని హక్కులేని ప్రయివేటు వ్యక్తులు దురాక్రమణ చేయడానికి సిపిఎం కార్యాలయాన్ని తొలగించడానికి ప్రయత్నించారని వివరించారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సత్తార్, బిఎస్‌పి రాష్ట్ర నాయకులు ఎస్.గుర్రప్ప, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి హరిప్రసాద్, సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు ఎల్.నాగసుబ్బారెడ్డి, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డబ్ల్యు రాము, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి రమణయ్య, ఆప్ జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ సిపిఎం జిల్లా కార్యాలయాన్ని కూల్చాలని చూస్తే సహించలేదని, అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, కార్యదర్శివర్గ సభ్యులు ఐఎన్.సుబ్బమ్మ, బి.మనోహర్, ఎ.రామ్మోహన్, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

అఖిలపక్ష నాయకులు ఎస్ సత్తార్ (కాంగ్రెస్), ఎస్ గుర్రప్ప (బిఎస్‌పి), హరిప్రసాద్ (టిడిపి), శ్రీనివాసులు (ఆప్), చంద్రశేఖరరెడ్డి (సిపిఎం), మనోహర్ (సిపిఎం)తో కలిసి మీడియాతో మాట్లాడుతున్న బి నారాయణ

జస్టిస్ శేషసాయికి హైకోర్టు వీడ్కోలు

ప్రజాశక్తి-అమరావతి

జూన్ 2న పదవీ విరమణ చేయనున్న న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయికి హైకోర్టు శుక్రవారం ఘనంగా వీడ్కోలు చెప్పింది. జూన్ 2న ఆదివారం కావడంతో శుక్రవారం మొదటి కోర్టు హాల్లో చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అధ్యక్షతన న్యాయమూర్తులందరూ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జస్టిస్ శేషసాయి సేవలను సిజె కొనియాడారు. న్యాయమూర్తిగా 23 వేల కేసులు పరిష్కరించారని చెప్పారు. ఒపికకు మారుపేరుగా ఉంటారన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ యర్రంరెడ్డి నాగిరెడ్డి, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కలిగినీడి చిదంబరం, రాష్ట్ర బార్ కౌన్సిల్ ఛైర్మన్ నల్లారి ద్వారకనాథరెడ్డి తదితరులు జస్టిస్ శేషసాయి సేవలను కొనియాడారు. జస్టిస్ శేషసాయి మాట్లాడుతూ.. ఇన్నేళ్లు తనకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ మంతోజు గంగారావు, జస్టిస్ శేషసాయి కుటుంబ సభ్యులు, ఇతర న్యాయమూర్తుల కుటుంబ సభ్యులు, న్యాయవాదులు, రిజిస్ట్రార్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై నేడు తీర్పు

- వైసిపి పిటిషన్‌పై ముగిసిన వాదనలు

ప్రజాశక్తి-అమరావతి

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు చేసేటప్పుడు ఓటరు డిక్లరేషన్‌కు చెందిన ఫామ్-13ఏపై అటెస్టింగ్ అధికారి పేరు, హోదా, సీలు లేకపోయినా అనుమతించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను హైకోర్టులో వైసిపి సవాల్ చేసింది. దీనిని శుక్రవారం హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ మండవ కిరణ్మయి ప్రతాప, జస్టిస్ న్యాపతి విజయ్‌లతో కూడిన డివిజన్ బెంచ్ విచారణ జరిపింది. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో శనివారం సాయంత్రం 6 గంటలకు తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామని ప్రకటించింది.

ఫారమ్-13ఏపై అటెస్టింగ్ అధికారి సంతకం ఉంటే చాలని, పేరు, హోదా, సీలు లేకపోయినా పోస్టల్ బ్యాలెట్‌ను పరిగణనలోకి తీసుకోవచ్చంటూ మే 30న కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ వైసిపి ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. ఆయన తరపున సీనియర్ అడ్వకేట్స్ అభిషేక్ సింఘ్వీ (సుప్రీంకోర్టు), పి వీరారెడ్డి వాదిస్తూ, ఎపిలో సుమారు 5.5 లక్షలకు పైగా పోస్టల్ బ్యాలెట్లు గెలుపోటములను నిర్ణయిస్తాయని, వీటికి సంబంధించిన మార్గదర్శకాల మార్పును రద్దు చేయాలని కోరారు. ఎపిలో మాత్రమే ఈ తరహా ఉత్తర్వులు జారీ చేయడం దారుణమన్నారు. ఎన్నికల్లో చెల్లని ఓట్లను లెక్కింపులో పరిగణనలోకి తీసుకునేలా ఇసి ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అటెస్టింగ్ అధికారి సంతకం సరిపోతుందన్న ఇసి నిర్ణయాన్ని కొట్టేయాలని కోరారు. ఇసి తరపున సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ ప్రతివాదన చేస్తూ, ఎన్నికల విధుల్లో ఉండి ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేసిన ఉద్యోగులకు మాత్రమే 30న జారీ చేసిన ఉత్తర్వులు చెల్లుబాటు అవుతాయన్నారు. ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగ హక్కు గతేడాది ఆగస్టులో నిబంధన 18(ఏ) అమల్లోకి వచ్చిందన్నారు. అలాంటి కేంద్రాల వద్ద అటెస్టింగ్ ఆఫీసర్‌ను రిటర్నింగ్ అధికారే నియమించారని చెప్పారు. ఫారం-13ఏపై అటెస్టింగ్ అధికారి సంతకం ఉంటే సరిపోతుందని వివరించారు.

ఫెసిలిటేషన్ కేంద్రాల వద్ద జరిగిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ అంతా వీడియో రికార్డింగ్ జరిగిందన్నారు. ఇదే కేసులో టిడిపి నేత వెలగపూడి రామకృష్ణబాబు ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదిస్తూ, ఇసి నిర్ణయంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఇరుపక్షాల వాదనలు పూర్తికావడంతో హైకోర్టు తమ నిర్ణయాన్ని శనివారం 6 గంటలకు వెలువరిస్తామని ప్రకటించింది.

రాజులోవ మృతి ఉద్యమానికి తీరని లోటు

- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు.

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

రాజులోవ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు అన్నారు. రాజమహేంద్రవరం నగరంలోని విక్రమ హాల్లో శుక్రవారం సిఐటియు తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులోవ సంస్మరణ సభను నిర్వహించారు. తొలుత రాజులోవ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి అరుణ్ అధ్యక్షత నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన వి ఉమామహేశ్వరరావు మాట్లాడారు. ప్రజా ఉద్యమాల్లో రాజులోవ రెండు దశాబ్దాలుగా కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. రాజులోవ వంటి చురుకైన కార్యకర్తను కోల్పోవడం ప్రజా ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు మాట్లాడుతూ మరణించిన తర్వాత ఉద్యమ సహచరుల మనస్సులో ఎప్పటికి బతికి ఉండే అరుదైన వ్యక్తుల్లో రాజులోవ ఒకరన్నారు. సిఐటియు అఖిలభారత ఉపాధ్యక్షులు జి బేబిరాణి మాట్లాడుతూ కుటుంబాలకు దూరంగా ప్రజా ఉద్యమంలో పనిచేస్తున్న కార్యకర్తలందరికీ ఉద్యమ సహచరులే తోబుట్టువులన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి టి మధు, సిఐటియు ఉపాధ్యక్షులు టి అరుణ్, సిపిఎం కాకినాడ జిల్లా కన్వీనర్ ఎంరాజశేఖర్, కోనసీమ సిఐటియు నాయకులు కృష్ణవేణి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘమైన సిఐటియుకు జిల్లా కార్యదర్శిగా రాజులోవ చురుకైన పాత్ర పోషించారన్నారు. ఎప్పుడూ చిరునవ్వుతో పలకరించే రాజులోవ భౌతికంగా లేకపోవడం ఆయన కుటుంబానికే కాదు ప్రజా ఉద్యమానికి తీరని లోటని అన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి, ఐఎఫ్‌టియు నాయకులు జోజి, సిఐటియు రంపచోడవరం కార్యదర్శి పి వెంకట్, మహిళా సంఘం సీనియర్ నాయకులు సావిత్రి, సిఐ టియు సీనియర్ నాయకులు ఎస్ఎస్ మూర్తి, సిపిఎం నగర కార్యదర్శి బి పవన్, ఎస్ఎఫ్ జిల్లా కార్య దర్శి ఎన్ రాజా తదితరులు పాల్గొన్నారు.

రాజులోవకు నివాళులర్పిస్తున్న ఉమామహేశ్వరరావు, నాగేశ్వరరావు, బేబిరాణి తదితరులు

చందాలతో తాగునీటి పైపులైన్

- పాలకులు, అధికారుల నిర్లక్ష్యంపై విసుగెత్తి గుమ్మడి గండువ గిరిజనుల నిర్ణయం

ప్రజాశక్తి - హుకుంపేట (అల్లూరి జిల్లా)

చందాలు వేసుకుని తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేసుకునే పనిలోకి దిగారు అల్లూరి జిల్లా హుకుంపేట మండలం భీమవరం పంచాయతీ గుమ్మడి గండువ గిరిజనులు. పనులు పూర్తి కాకముందే పోగేసిన డబ్బులు సరిపోలేదని దాతలు సాయపడాలని వారు కోరుతున్నారు. వివరాల్లోకి వెళ్తే... అధికారులకు, సర్పంచ్‌కు, ఎంపిటిసి సభ్యుడికి తాగునీటి సమస్యపై ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకపోయింది. కొండల్లో ఉన్న ఊట నుంచి పైపులైను వేసుకుంటే అన్ని కాలాల్లో నీరు వస్తుందని గ్రామస్తులు చెప్పిన మాటలు అధికారుల చెవికెక్కలేదు. దీంతో గ్రామస్తులు అధికారుల కోసం ఎదురుచూడకుండా చేయిచేయి కలిపారు. గుమ్మడి గండువ పివిజిటి గ్రామం 74 గడపలతో ఉంది. 450 మంది జనాభా నివసిస్తున్నారు. వారంతా ఇంటికి రూ.మూడు వేలు చొప్పున డబ్బులు పోగు చేసుకుని పైపులైన్ నిర్మాణానికి రంగంలోకి దిగారు. ప్రస్తుతం రెండున్నర కిలోమీటర్ల మేర పైపులైన్ వేసుకున్నారు. ఇంకా కిలోమీటరు పైపులైను, ఐదు వేల లీటర్ల కెపాసిటీ కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణం వారికి అవసరం ఉంది. ఇప్పటి వరకూ పోగేసిన డబ్బులు సరిపోవడం లేదని, దాతలు సాయపడాలని గ్రామస్తులు మర్రి బాలన్న, కిల్లో అప్పారావు కోరారు. సమస్యను సిపిఎం వైస్ ఎంపిపి సుడిపల్లి కొండలరావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం, అధికారులు చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

పైపులైన్ పనులు చేపడుతున్న గుమ్మడి గండువ గ్రామ గిరిజనులు

జవహర్ రెడ్డి మా భూముల్లోకి వచ్చారు

- భీమిలి మండలం రైతులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి తమ భూమలను దక్కించుకోవాలని చూస్తున్నారని భీమిలి మండలం అన్నవరం, తూడెం గ్రామాల రైతులు, సాగుదారులు ఆరోపించారు. తాము సాగుచేసుకుంటున్న భూముల్లోకి జవహర్ రెడ్డి ఆయన కుమారుడుతో కలిసి మే 20న వచ్చి పరిశీలించారని, ఆ తరువాత వాళ్ల బ్రోకరైన త్రిలోక్ రౌడీలతో వచ్చి రెవెన్యూ అధికారుల సహకారంతో భూముల స్వాధీనానికి ప్రయత్నించారని వాపోయారు. విశాఖ జిల్లా టిడిపి కార్యాలయంలో జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్‌తో కలిసి శుక్రవారం విలేకరుల సమావేశంలో వారంతా పాల్గొని ఆవేదన వ్యక్తం చేశారు.

జవహర్ రెడ్డి, త్రిలోక్, విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున నుంచి రక్షణ కల్పించాలని కోరారు. హైకోర్టులో స్టేటస్ కో ఉన్న కేసులో తమకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ గురువారం స్థానిక రెవిన్యూ అధికారులు, పోలీసుల సాయంతో తమ భూములను ఆక్రమించి ఫెన్సింగ్ వేసేందుకు ప్రయత్నించగా తాము తీవ్రంగా ప్రతిఘటించామని చెబుతూ ఆ వీడియోలను ప్రదర్శించారు.

'ఉక్కు' కార్మికుల జీతాలు సకాలంలో చెల్లించాలి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్ కార్మికులకు ప్రతి నెలా సకాలంలో జీతాలు చెల్లించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు కె గంగాధర్ డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 1205వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో స్టీల్‌ప్లాంట్‌లోని పలు విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి గంగాధర్ మాట్లాడుతూ ప్లాంట్ ప్రయివేటీకరణ చర్యలను కార్మికులు అడ్డుకోవడంతో కేంద్ర ప్రభుత్వం కొత్త కుట్రలకు పాల్పడుతోందన్నారు. ఉత్పత్తిని తగ్గించడం, కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడం వంటి చర్యలకు దిగుతూ ప్లాంట్‌ను నిర్వీర్యం చేసే దిశగా తీసుకెళ్తోందని వివరించారు. విశాఖ ఉక్కు ఉత్పత్తి అమ్మకాల్లో మెరుగుదల ఉన్నప్పటికీ ప్లాంట్ యాజమాన్యం జీతాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. ఈ జాప్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. రానున్న కాలంలో ఉక్కు పరిరక్షణ ఉద్యమం మరింత ఉధృతం కానుందన్నారు. దీక్షల్లో పోరాట కమిటీ నాయకులు గోవిందు, బొంజుబాబు, సుమన్, వైకుంఠరావు, కృష్ణమోహన్, అలీషా, ఈశ్వర్ పాల్గొన్నారు.

నరేంద్ర మోడీవి పగటి కలలు

- సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

'రాష్ట్రంలో జగన్ వై నాట్ 175 అంటున్నట్లే... కేంద్రంలో నరేంద్ర మోడీ వై నాట్ 400 అంటున్నారు. ఇది మోడీ పగటి కల మాత్రమే. కేంద్రంలో నరేంద్ర మోడీ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల. మోడీ అధికారం కోల్పోతే ఎన్‌డియే నుంచి మొదట బయటకు వచ్చే వ్యక్తి టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు. ఆయన బయటకు రావడాన్ని మేమూ స్వాగతిస్తాం. చంద్రబాబు ఇప్పుడు తప్పు చేశారు. అది శాశ్వతం కాకూడదని కోరుకుంటున్నా' అని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. సార్వత్రిక ఎన్నికలు ముగిసిన సందర్భంగా సిపిఐ అభ్యర్థి పి.మురళి కోసం ప్రచారంలో పాల్గొన్న వారికి తిరుపతి నగరం బైరాగపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్‌లో శుక్రవారం ఆతిథ్య సభ నిర్వహించారు. ఈ సభకు నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఉత్తర భారతదేశంలో బిజెపి ఓడిపోతుందని ఆ పార్టీ నేతలకు స్పష్టంగా తెలుసన్నారు. అయినా, ప్రజల్లో భ్రమ కల్పించడానికి మోడీ అలా చెప్పారని వివరించారు. దక్షిణ భారతదేశంలో బిజెపికి సీట్లు రావన్నారు. రాష్ట్రంలో జగన్ పాజిటివ్ మైండ్‌తో ఉండి ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందేదని చెప్పారు. నెగిటివ్ మైండ్‌తో ఉండడం వల్లే రాష్ట్రానికి ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ బిజెపిలో చేరితే పరిశుద్ధుడు... లేకపోతే అవినీతిపరుడనే ముద్ర వేస్తున్న మోడీ విధానాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాంగటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసులు, ఎంపి అభ్యర్థి వెలగనపల్లి వరప్రసాద్ రాత్రికి రాత్రే పార్టీ మార్చేసి సీట్లు తెచ్చుకున్నారని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి తదితరులు పాల్గొన్నారు.

నిప్పులు కక్కిన సూరీడు

- వినుకొండలో 45.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మరోసారి సూర్యుడు తన ప్రతాపాన్ని చూపాడు. బంగాళాఖాతంలో ఏర్పడిన రేమాల్ తుపాను ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల వాతావరణం చల్లబడ్డా.. ఇపుడు మళ్లీ తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. శుక్రవారం పల్నాడు జిల్లా వినుకొండలో 45.9 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే ప్రకాశం జిల్లా పుల్లలచెరువులో 45.4, ఎన్‌టిఆర్ జిల్లా నందిగామలో 45.3, గుంటూరు జిల్లా తుళ్ళూరు, ఫిరంగిపురంలో 45 డిగ్రీలు, బాపట్ల జిల్లా పర్చూరులో 44.8 డిగ్రీలు, నెల్లూరు జిల్లా జలదంకిలో 44.4 డిగ్రీలు, కృష్ణా జిల్లా కోడూరులో 44.2 డిగ్రీలు, అల్లూరి జిల్లా కూనవరంలో 44 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కుర్మనాథ్ తెలిపారు. రెండు మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 69 మండలాల్లో వడగాడ్పులు వీచాయన్నారు. అలాగే శనివారం విజయనగరం జిల్లాలో ఆరు, పార్వతీపురం మన్యంలో తొమ్మిది మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 43 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు. నైరుతి రుతుపవనాలు కేరళను తాకిన నేపథ్యంలో మరో మూడు రోజుల్లో రాష్ట్రాన్ని తాకే అవకాశం వుందని కూర్మనాథ్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం వుందని తెలిపారు. అలాగే ఆదివారం నుంచి మూడు రోజులు అక్కడక్కడ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.

వడదెబ్బతో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - మక్కువ (పార్వతీపురం మన్యం జిల్లా), వేపాడ (విజయనగరం)

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో శుక్రవారం వడదెబ్బకు ఇద్దరు మృతి చెందారు. పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం చెముడు గ్రామానికి చెందిన కరణం కూర్మి నాయుడు (67) శుక్రవారం ఉదయం పొలం పనిచేస్తున్న కొద్దిసేపటికి అపస్మారక స్థితికి చేరుకున్నారు. పక్కనే అరటి తోటలో పనిచేస్తున్న రైతులు వచ్చి చూడగా అప్పటికే ఆయన మృతి చెందారు. మృతదేహాన్ని కూర్మినాయుడి ఇంటికి తీసుకెళ్లి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

విజయనగరం జిల్లా లక్కవరపుకోట మండలం గొల్జాం గ్రామానికి చెందిన తూర్పాటి సూరిబాబు (36) భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం తన స్వగ్రామం వెళ్తుండగా వేపాడ మండలం పాటూరు సమీపంలో ఓ చికెన్ సెంటర్ వద్ద వడదెబ్బకు గురై స్పృహ కోల్పోయారు. గమనించి స్థానికులు సపర్యలు చేసినప్పటికీ సూరిబాబు అప్పటికే మృతి చెందాడు. ఎస్ఐ రాజేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని లక్కవరపుకోట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గత మూడు రోజులుగా ఎండలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. 43 డిగ్రీల నుండి 45 డిగ్రీల వరకు తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వృద్ధులు, చిన్నపిల్లల పరిస్థితి మరీ దయనీయంగా తయారైంది.

పల్నాడులో ఐదు రోజులు దుకాణాల బంద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లాలో ఎన్నికల పోలింగ్ రోజున, 14, 15 తేదీల్లో ఘర్షణలు జరిగిన నేపథ్యంలో ఓట్ల లెక్కింపునకు అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. 144 సెక్షన్ పక్కాగా అమలు చేస్తామని చెబుతూ ముందస్తుగా ఐదు రోజులపాటు దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు. ఒకటో తేదీ సాయంత్రం ఐదు గంటల నుంచి ఆరోతేదీ వరకు దుకాణాలను మూసివేయాలని జిల్లా ఎస్‌పి మల్లికా గర్గ్ వ్యాపారులకు సూచించారు. ఈ మేరకు పల్నాడు జిల్లా చాంబరు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంగీకరించారు. ఎస్‌పి ఇచ్చిన ఆదేశాల మేరకు వ్యాపారాలు మూసివేస్తున్నట్టు నరసరావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొత్తూరి కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి రామకృష్ణ, కోశాధికారి పచ్చిపులుసు జగన్నాథరావు తెలిపారు. అయితే ఓట్లలెక్కింపునకు మూడు రోజుల ముందుగానే దుకాణాలను మూసివేయాలని అధికారులు ఇచ్చిన ఆదేశాలపై విమర్శలు వస్తున్నాయి.

ప్రస్తుతం కేంద్ర పారామిలటరీ దళాలు, ఎపిఎస్‌పి, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్సు దళాలకు చెందిన దాదాపు రెండు వేల మంది వరకు పల్నాడు జిల్లాలో గస్తీ కాస్తున్నాయి. ఫలితాలు వచ్చిన తరువాత ఏ పార్టీ గెలిస్తే మరో పార్టీ ప్రత్యర్థులపై దాడులకు దిగే అవకాశముందని నిఘా వర్గాలు ఇచ్చిన హెచ్చరికలతో భద్రతా దళాలను దాదాపు 20 రోజులుగా కొనసాగిస్తున్నారు. ఘర్షణలు అనంతరం అదనపు బలగాలు కూడా వచ్చాయి. పోలీసుల వైఫల్యంపై సిట్ దర్యాప్తు ప్రారంభించిన తరువాత ఆయా కేసుల్లో అరెస్టుల పర్వం ప్రారంభమయ్యింది. పోలింగ్ రోజున, తరువాత జరిగిన ఘర్షణలకు సంబంధించి 166 కేసులు నమోదు చేశారు. 1200 మందిని అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఓట్ల లెక్కింపు సామాన్య ప్రజలకు ఇరకాటంగా మారింది. ఏకంగా ఐదు రోజుల పాటు దుకాణాల మూసివేత వల్ల ప్రజలు,వ్యాపారులు, హమాలీలు, చిరు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు.

విద్యుత్ కోతలతో ఆక్వా రైతుల గగ్గోలు

- ఏరియేటర్ల నిర్వహణకు డీజిల్ వినియోగం
- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రోజుకు రూ.2.86 కోట్ల ఆర్థిక భారం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రొయ్యల రైతులకు వేసవి సాగు నిరాశను మిగుల్చుతోంది. అప్రకటిత విద్యుత్ కోతల వల్ల ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా పంటను కాపాడుకునేందుకు అదనపు భారం పడుతోంది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల పరిధిలో 75 వేల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతోంది. వేసవిలో ఎన్నడూ లేనివిధంగా గతేడాది ఫిబ్రవరిలో రొయ్యలకు మంచి ధర లభించింది. 30 కౌంట్‌కు రూ.510 చొప్పున అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది లాభాల పంట పండిస్తుందనే ఆశతో మార్చిలో రైతులు ఉత్సాహంగా సాగు ప్రారంభించారు. విద్యుత్ కోతలు వారి ఆశలపై నీళ్లు జల్లుతున్నాయి. ప్రతి రోజూ మధ్యాహ్నం రెండు గంటల పాటు అప్రకటిత విద్యుత్ కోత విధిస్తున్నారు. కోనసీమలోని ఐ.పోలవరం, అమలాపురం రూరల్, తాళ్లరేవు, అయినవిల్లి, రామచంద్రపురం, ఉప్పలగుప్తం తదితర మండలాల రైతులు కంటిమీద కునుకులేకుండా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో పంటను కాపాడుకునే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు.

తాళ్లరేవులో ఆక్వా చెరువు

రోజుకు రూ.2.86 కోట్లకుపైగా భారం

రొయ్యల సాగులో ఎకరాకు రూ.4 లక్షలు పెట్టుబడి అవుతుంది. పంట చేతికొచ్చే సరికి వంద రోజులు పడుతుంది. ప్రస్తుతం అత్యధిక పంట 50 నుంచి 60 రోజుల మధ్యలో ఉంది. చెరువుల్లో ఆక్సిజన్ తగ్గితే రొయ్యలు చనిపోయే ప్రమాదం ఉంది. వారం రోజులుగా అనధికారికంగా విద్యుత్ కోతలు అమలవుతుండడం, ఏ సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందో తెలియకపోవడంతో రైతులు రొయ్యల చెరువుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. విద్యుత్ సరఫరా నిల్చిపోగానే డీజిల్ ఇంజన్ల ద్వారా ఏరియేటర్లను ఆడించి రొయ్యలకు ఆక్సిజన్ అందిస్తున్నారు. జనరేటర్ ద్వారా ఏరియేటర్ ఆడిస్తే ఎకరాకు గంటకు ఒక లీటరు డీజిల్ ఖర్చవుతుంది. ప్రస్తుతం లీటరు డీజిల్ ధర రూ.96 ఉంది. దీనికి రవాణా ఛార్జీలు కూడా కలిపితే వంద రూపాయల వరకూ అవుతోంది. ఏరియేటర్ నిర్వహణ ఖర్చు రూ.30తో కలిపి ఎకరాకు రూ.130 చొప్పున అదనపు భారం పడుతోంది. రెండు గంటలకు రూ.260 ఖర్చవుతుంది.

ఈ లెక్కన సాగులో ఉన్న 75 వేల ఎకరాలకు రోజుకు సుమారు రూ.2.86 కోట్లు అదనపు భారం పడుతోంది. 25 వేలకుపైగా కుటుంబాలు ఈ రంగంపై ఆధారపడి ఉపాధి పొందుతున్నాయి. 11 రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయి. 13 మంది ప్రధాన కొనుగోలుదారులు ఉన్నారు. ప్రపంచ మార్కెట్‌కు ఉమ్మడి జిల్లా నుంచి ఏటా 1.20 లక్షల నుంచి 1.35 లక్షల మెట్రిక్ టన్నుల రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి.

విద్యుత్ కోతలు నివారించాలి

ఐదెకరాలు కౌలుకు తీసుకుని రొయ్యలు సాగు చేస్తున్నాను. రోజుకు రెండు గంటలు విద్యుత్ కోత విధిస్తున్నారు. ఎకరాకు రూ.260 చొప్పున ఐదు ఎకరాలకు రోజుకు రూ.1,300 అదనపు ఖర్చు అవుతోంది. విద్యుత్ కోతలను నివారించి రొయ్యల సాగు రైతులను ఆదుకోవాలి.

- జి.రమేష్, ఆక్వా రైతు, తాళ్లరేవు

శ్రీవారిని దర్శించుకున్న అమిత్ షా

ప్రజాశక్తి -తిరుమల

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తిరుమల శ్రీవారిని శుక్రవారం దర్శించుకున్నారు. ఆయన భార్యతో కలిసి గురువారం సాయంత్రం తిరుమల చేరుకున్నారు. శుక్రవారం ఉదయం అమిత్ షా దంపతులకు టిటిడి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి అమిత్ షా దంపతులను శాలువాతో సత్కరించారు. దర్శనం అనంతరం తిరుగు ప్రయాణమయ్యారు.

ఉద్యమ కేంద్రంగా యుటిఎఫ్ కార్యాలయం

- ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ్ రావు ఆకాంక్ష

ప్రజాశక్తి-చీరాల (ప్రకాశం జిల్లా)

ఉద్యమాలకు పురిటిగడ్డ చీరాల అని, పొట్టి శ్రీరాములు చేసిన చీరాల-పేరాల ఉద్యమంతో ఆ పేరు వచ్చిందని, అలాంటి ప్రాంతంలో ఏర్పాటు చేసిన నూతన యుటిఎఫ్ కార్యాలయం ఉద్యమ కేంద్రంగా ఉండాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా చీరాలలో గౌతమి కళాశాల సమీపంలో నూతనంగా నిర్మించిన యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయ ప్రారంభోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు హాజరై భవనాన్ని ప్రారంభించారు. కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యుటిఎఫ్ జెండాను సీనియర్ నాయకులు గవిని నాగేశ్వరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సహాధ్యక్షులు బండి భిక్షాలు సభా అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్సీ లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ యుటిఎఫ్ 50 సంవత్సరాల పూర్తి చేసుకొన్న సందర్భంగా నూతన భవనం ఏర్పాటు చేసి.. భవనానికి కామ్రేడ్ దాచూరి రామిరెడ్డి స్వర్ణోత్సవ భవనం పేరుతో ప్రారంభోత్సవం చేయడం శుభపరిణామమన్నారు. దాచూరి రామిరెడ్డి పోరాటయోధుడని అందరికీ ఆదర్శ ప్రాబస్థలని వివరించారు. డిసెంబర్‌లో కాకినాడలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ సభలు నాలుగు రోజుల పాటు జరగనున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రకాశం, గుంటూరుకు మధ్యలో ఉన్న ఆరు నియోజకవర్గాలలో బాపట్ల జిల్లా ఏర్పడిందని, ఈ నేపథ్యంలో ఉద్యమ స్ఫూర్తితో యుటిఎఫ్‌ను ముందుకు తీసుకువెళ్లేందుకు ఈ భవనం వేదిక కావాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయ సమస్యలపై, విద్యారంగంలో జరిగిన పలు మార్పులు వివిధ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె శ్రీనివాసరావు, నాయకులు పి బాబురెడ్డి, ఎం వెంకటేశ్వరరెడ్డి, జెవివి రాష్ట్ర నాయకులు కుర్రా రామారావు, నాయకులు జె వినయ్‌కుమార్, ఎ శ్రీనివాసరావు, వీరారెడ్డి, డి వీరాంజనేయులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

అనారోగ్యం వల్ల హాజరు కాలేకపోతున్నా...

- ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

ప్రజాశక్తి- శృంగవరపుకోట (విజయనగరం జిల్లా)

అనారోగ్య కారణాల వల్ల శుక్రవారం కౌన్సిల్‌కు హాజరు కాలేకపోతున్నానని, మరింత సమయం ఇవ్వాలని వైసిపి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు కౌన్సిల్ చైర్మన్ మోషేష్ రాజ్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రయివేటు ఆస్పత్రి నుండి స్థానిక విలేకరులకు ఒక వీడియోను విడుదల చేశారు.

వెలువడినది

సాంస్కృతిక రంగంలో కర్తవ్యాలు

వెల : రూ. 100

ఇటీవల సాంస్కృతిక రంగంపై విస్తృతంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ఆ చర్చలకు ఉపయోగపడే విధంగా ఆ రంగంలోని ప్రముఖులు రాసిన ముఖ్యమైన వ్యాసాలు, డాక్యుమెంట్స్ కూర్పుతో ఈ పుస్తకాన్ని రూపొందించడం జరిగింది. సాంస్కృతిక రంగాన్ని వివిధ కోణాలలో లోతుగా పరిశీలించిన విలువైన స్టడీమెటీరియల్ ఈ పుస్తకంలో లభిస్తుంది. వామపక్ష శ్రేణులు, అభ్యుదయ, సామాజిక కార్యకర్తలు, సాంస్కృతిక రంగంలో పనిచేసే వారందరికీ కూడా ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుంది.

ప్రతులకు : ప్రజాశక్తి బుక్‌హౌస్ - 9490099059

2023-24లో జిడిపి 8.2 శాతం వృద్ధి

- క్యూ4లో 7.8 శాతంగా నమోదు

న్యూఢిల్లీ : దేశంలో నిరుద్యోగం పెరుగుదల, పెట్టుబడుల్లో స్తబ్దత, ప్రజల ఆదాయాలు పడిపోతున్నప్పటికీ ఆర్థిక వ్యవస్థ మాత్రం ఆశ్చర్యకరంగా పరుగులు పెట్టింది. నిపుణుల అంచనాలు మించి గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24లో స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) 8.2 శాతం వృద్ధి చెందింది. 2022-23లోని 7 శాతంతో పోల్చితే మెరుగైన వృద్ధి చోటు చేసుకుందని శుక్రవారం గణంకాల మంత్రిత్వ శాఖకు చెందిన కేంద్ర గణంకాల కార్యాలయం (ఎన్ఎస్ఒ) ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ఒడిదుడుకులకు గురైనప్పటికీ భారత్ మంచి జిడిపిని సాధించిందని తెలిపింది. తయారీ రంగం ప్రోత్సాహకర వద్ధి నమోదు చేయడంతో మెరుగైన జిడిపి గణాంకాలు సాధ్యమయ్యాయని పేర్కొంది. 2023-24లో తయారీ రంగం ఏకంగా 9.9 శాతం పెరిగింది. గనుల రంగం 7.4 శాతం, విద్యుత్ 7.5 శాతం, నిర్మాణ రంగం 9.9 శాతం చొప్పున వృద్ధిని నమోదు చేశాయని గణంకాల శాఖ పేర్కొంది. 2023-24లో జనవరి నుంచి మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో జిడిపి 7.8 శాతం పెరుగుదల చోటు చేసుకుందని ఎన్ఎస్ఒ పేర్కొంది. ఆర్‌బిఐ అంచనా వేసిన 7 శాతం కంటే వృద్ధి ఎక్కువగా ఉండటం విశేషం. 2023-24లో వ్యవసాయ రంగం వృద్ధి 1.4 శాతానికి పరిమితమయ్యింది. ఇంతక్రితం ఏడాది ఈ రంగం 4.7 శాతం వృద్ధిని కనబర్చింది.

ఏప్రిల్‌లో కీలక రంగాలు 6.2% వృద్ధి

ప్రస్తుత ఏడాది ఏప్రిల్‌లో కీలక రంగాలు 6.2 శాతం వృద్ధిని నమోదు చేశాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. విద్యుత్, నాచురల్ గ్యాస్, బొగ్గు, స్టీల్, రిఫైనరీ, ముడి చమురు, సిమెంట్ తదితర ఎనిమిది కీలక రంగాలు మార్చిలో 6 శాతం పెరిగాయి. 2023 ఏప్రిల్‌లో ఈ రంగాల్లో 4.6 శాతం పెరుగుదల ఉంది.

బ్రిటన్ నుంచి భారత్‌కు లక్ష కిలోల బంగారం

- ఆర్‌బిఐ ఖజానాలో జమ

ముంబయి : బ్రిటన్ నుంచి దాదాపు 100 టన్నుల (లక్ష కిలోల) బంగారాన్ని భారత్‌లోని ఆర్‌బిఐ ఖజానాకు తరలించారు. ఆర్‌బిఐ వద్ద ఉన్న బంగారం నిల్వల్లో సగానికి పైగా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఆఫ్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ వద్ద ఉన్నాయి. దేశీయంగా ముంబయి మింట్ రోడ్డు సహా నాగ్‌పుర్‌లోని పాత కార్యాలయాల్లో ఆర్‌బిఐ బంగారాన్ని నిల్వ చేస్తుంది. కాగా.. 1991 తర్వాత ఇంత భారీ స్థాయిలో పసిడిని తరలించడం ఇదే తొలిసారి. పటిష్ట భద్రతతో ఇంత పెద్ద మొత్తంలో బంగారాన్ని భారత్‌కు తరలించేందుకు ప్రత్యేక విమానాన్ని ఉపయోగించారు.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చిత్తులు పెరగడంతో గత కొన్నేళ్లుగా ఆర్‌బిఐ పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేస్తూ వస్తోంది. గతేడాది 27.5 టన్నుల పసిడిని కొనుగోలు చేయగా.. ఈ ఏడాది దీన్ని మరింత పెంచుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో విదేశాల్లో ఆర్‌బిఐ బంగారం నిల్వలు భారీగా పెరిగాయి. దీంతో కొంత మొత్తాన్ని భారత్‌కు తీసుకురావాలని నిర్ణయించిందని సమాచారం.

అనేక దేశాల కేంద్ర బ్యాంకులు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌లో తమ బంగారాన్ని నిల్వ చేస్తుంటాయి. భారత్ కూడా అక్కడి డిపాజిటరీల్లో పెద్దఎత్తున పసిడిని నిల్వ చేస్తూ వచ్చింది. 2024 మార్చి ముగింపు నాటికి భారత్ వద్ద 822.1 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. దీంట్లో 413.8 టన్నులు ఇతర దేశాల్లో నిల్వ చేసి ఉంచింది. బంగారం నిల్వ చేసినందుకు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు ఆర్‌బిఐ రుసుములు చెల్లించాల్సి ఉంటుంది. తాజా తరలింపునతో ఆర్‌బిఐకి కొంత నిర్వహణ వ్యయాలు తగ్గనున్నాయి.

SWARNA SECURITIES LIMITED

Regd. Office: II Floor, Swarnalok Complex, Governorpet, Vijayawada, Andhra Pradesh, India, 520002, CIN: L52520AP1990PLC011031 |
Website: https://swarnasecurities.com, Contact No.: + 91 0866-2575928 |
Email ID: swarnasecurities@rediffmail.com

31 మార్చి, 2014తో ముగిసిన త్రైమాసికం& సం॥ కొరకు ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-03-2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సం॥ 31-03-2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31-03-2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికరం)	35.13	127.33	31.08
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	25.51	87.51	24.36
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)			
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	25.51	87.51	24.36
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు సమీకృత లాభం/(నష్టం)(పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	21.51	71.51	20.88
6	ఈక్విటీ వాటా మూలధనం	300.00	300.00	300.00
7	ఇతర ఈక్విటీ (గత సం॥పు బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా రివాల్యువేషన్ రిజర్వు మినహా)	-	29.96	-
8	వాటా ఒక్కింటికి రాబడులు (అసాధారణ ఐటెంలకు ముందు)(రూ. 10/-చొ॥న) బేసిక్:	0.72	2.38	0.70
	డైల్యూటెడ్:	0.72	2.38	0.70
9	వాటా ఒక్కింటికి రాబడులు (అసాధారణ ఐటెంలకు తర్వాత)(రూ. 10/-చొ॥న) బేసిక్:	0.72	2.38	0.70
	డైల్యూటెడ్:	0.72	2.38	0.70

గమనిక:
1. పై ఫలితాలను ఆడిట్ కమిటీచేత సమీక్షించబడినవి మరియు సిఫారసుచేయబడినవి మరియు గురువారం 30 మే 2024న నిర్వహించబడిన వారి సమావేశం వద్ద కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. పైవి, సెబీ (లిస్టింగ్& అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజిలతో దాఖలుచేయబడిన త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మేట్ యొక్క నివేదిక. త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మెట్ స్టాక్ ఎక్స్చేంజి వెబ్‌సైట్ పై **www.bseindia.com** వద్ద మరియు కంపెనీ వెబ్‌సైట్ పై **www.swarnasecurities.com** వద్ద అందుబాటులో ఉంటాయి.

By the order of the Board
Swarna Securities Limited
Sd/-
Mr. M. Murali Krishna,
Managing Director

Place : Vijayawada
Date : 30-05-2024

కెజిబివిల్లో సీట్లన్నీ భర్తీ చేయాలి

- సమగ్రశిక్షా డైరెక్టరు బి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి)లో వందశాతం సీట్లను భర్తీ చేయాలని అధికారులకు సమగ్రశిక్షా డైరెక్టరు బి శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు. బాలికా విద్యను ప్రోత్సహిస్తూ వారి అభ్యున్నతికి మనసారా, అంకిత భావంతో కృషి చేయాలని చెప్పారు. అన్ని జిల్లాల గర్ల్స్‌చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (జిసిడివో)ల సమీక్ష శుక్రవారం నిర్వహించారు. రానున్న విద్యా సంవత్సరంలో కెజిబివిల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, కార్యాచరణ ప్రణాళికపై దృష్టి పెట్టాలని శ్రీనివాసరావు ఆదేశించారు. అకడమిక్ కేలండరు ప్రకారం తరగతులు బోధించని ప్రిన్సిపల్స్‌పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెడ్ క్వార్టర్లోనే ఉండి బాలికలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నాణ్యమైన విద్య, చక్కని భోజనం అందించేలా బాధ్యత వహించాలని చెప్పారు. ఈ సమావేశంలో కెజిబివి కార్యదర్శి డి మధుసూదనరావు, జాయింట్ సెక్రటరీ ఎస్ గీత, డిప్యూటీ డైరెక్టరు ఎస్‌డివి రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి బుక్‌హౌస్ మేనేజర్ శ్రీనివాసరావుకు పితృ వియోగం

ప్రజాశక్తి- కె.కోటపాడు (అనకాపల్లి జిల్లా)

దేవుడు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి బుక్‌హౌస్ మేనేజర్ బండారు శ్రీనివాసరావు తండ్రి దేవుడు (75) అనారోగ్యంతో శుక్రవారం కన్నుమూశారు. ఉదయం దేవుడు అస్వస్థతకు గురి కాగా, వెంటనే విశాఖ జిల్లా తగరపువలసలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్చారు. పరిస్థితి విషమించడంతో ఆయన మృతి చెందారు. దేముడుకు భార్య దేవుడమ్మ, కుమార్తె రామకోటి, కుమారుడు శ్రీనివాసరావు ఉన్నారు. అంత్యక్రియలు స్వగ్రామమైన అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం పైడంపేటలో నిర్వహించారు. దేవుడు భౌతికకాయం వద్ద సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎం.వెంకటేశ్వర రావు తదితరులు నివాళ్లర్పించారు. శ్రీనివాసరావును పరామర్శించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దేవుడు మృతి పట్ల ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్, చీఫ్ జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు సంతాపం తెలిపారు.

పిడుగుపాటుకు జీవాలు మృతి

ప్రజాశక్తి - హుకుంపేట (అల్లూరి సీతారామరాజు జిల్లా)

పిడుగుపాటుకు నాలుగు దుక్కిటెద్దులు, 17 మేకలు మృతి చెందిన ఘటన అల్లూరి జిల్లా హుకుంపేట మండలం దుర్గం పంచాయతీ పరిధి తోటకూరపాడు గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు... ఎప్పటిలాగే కొండ దగ్గర జీవాలు మేత మేస్తున్న సమయంలో వర్షం కురిసింది. దీంతో అవన్నీ సమీపంలోని మామిడి చెట్టు కిందకు చేరాయి. ఆ సమయంలో పిడుగు పడడంతో గ్రామానికి చెందిన పాంగి కల్యాణ్‌వి రెండు దుక్కిటెద్దులు, ఎనిమిది మేకలు, పాంగి అప్పారావువి రెండు దుక్కిటెద్దులు, నాలుగు మేకలు, పాంగి చిన్నారావువి ఐదు మేకలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి బాధితులకు నష్టపరిహారాన్ని చెల్లించాలని వైస్ ఎంపిపి సుడిపల్లి కొండలరావు డిమాండ్ చేశారు.

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
31-31-21, Ground & 1st Floor, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, Andhra Pradesh.

Case No. OA 104/2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of Rules 5 of RDBI Rules, 1993.

Between:
State Bank of India, Stressed Assets Recovery Branch, Balajinagar, Siripuram Junction, Administrative Unit, Visakhapatnam rep. by its Chief Manager **...Applicant**
And
Sri. Sannala Seshagiri Rao **... DEFENDANT**
To
Sri. Sannala Seshagiri Rao, S/o. Nagamuneendra Rao, D.No. 1-270-10, Matam Veedhi, Beside Bungalow High School, Pedana-521366, Krishna District, Andhra Pradesh.

SUMMONS TO THE DEFENDANT BY THE WAY OF PAPER PUBLICATION

WHEREAS, OA-104/2024 filed was listed before Hon'ble Presiding Officer/ Registrar on 14-06-2024.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summon/notices on the said Application under Sec 19(4) of the Act, **OA-104/2024** filed against you for recovery of debts of **Rs. 46,30,670.99 ps** (Application and copies of document enclosed). In accordance with sub section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment.
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Presiding Officer/Registrar on **14.06.2024** at 10:30 A.M. failing which the application shall be heard and decided in your presence.

Given under my hand and the seal of this Tribunal on this date: 28/05/2024.

Signature of the officer
Authorized to issue Summons

డిమాండ్ నోటీసు

ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిష్టర్డు ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కాలిన, ముంబయి-400098.

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") యొక్క సెక్షన్ 13(2) క్రింద, డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, **ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ("ఇఎఆర్‌సి")** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధీకృత అధికారి చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి, వారికి జారీచేసిన మరియు దిగువ ఇచ్చిన సదరు డిమాండ్ నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా, దిగువ రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేశారు. పైవాటితో సంబంధించి, ఇందుమూలంగా మరోసారి ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురణ నుండి 60 రోజుల్లోగా, ఇఎఆర్‌సి కి ఇందు సదరు రుణగ్రహీతలచే నిర్వహించబడినట్లైతే ఏవేని, ఇతర పత్రాలు/వ్రాతలతో చదువబడే రుణ ఒప్పందాల క్రింద దిగువ పేర్కొనబడిన తేదీల నుండి చెల్లించు వాస్తవ తేదీ/చెల్లించు తేది వరకు రుణగ్రహీతలను సదరు డిమాండ్ నోటీసులో వివరించినట్లుగా తదుపరి వడ్డీతో పాటు, దిగువ సూచించిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడినది. రుణాల బాకీని తిరిగి చెల్లించుట కొరకు హామీగా, సదరు రుణగ్రహీతచేత దిగువ అసెట్‌ను ఇఎఆర్‌సికి తాకట్టుపెట్టబడినవి.

క్ర. సం.	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు పేరు/ రుణ ఖాతా నంబరు	డిమాండ్ నోటీసు తేది& మొత్తాలు	ట్రస్ట్ & అసైనర్ వివరాలు
6.	శ్రీ ఆర్ బి ఫ్యాషన్స్ ("రుణగ్రహీత"), 2. శ్రీ ఎండి. రవూఫ్ బేగ్ ("సహ-రుణగ్రహీత") LAN:- 2336852	11.05.2024 and Rs.23,18,840.35	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి-483 మరియు హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
	ఆస్తి వివరణ: ఐటెం నం.1: (ఆస్తి డాక్యుమెంట్ నం.408/2006 ఆధారంగా కవరుచేయబడినది) కృష్ణా జిల్లా, గునదాల సబ్-రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, గవర్నర్‌పేట్ వద్దగల డోర్ నం.27-16-227 గల ఎన్‌టిఎస్ నం.148/1,2 లో 108.0చ.గ.ల ప్లింత్ ఏరియాతోపాటు, 12.0చ.గ.ల విస్తీర్ణపు ల్యాండ్ పై "దుర్గా మార్కెట్" లో మొదటి అంతస్తులో షాపు నం.26 యొక్క మొత్తం భాగం. మరియు **సరిహద్దులు: తూర్పు:** ఈ షాపు మరియు షాపు నం.27 మధ్య ఉమ్మడి గోడ మరియు పై అంతస్తు యొక్క ఉమ్మడి హక్కులు, **ఉత్తరం:** ఈ షాపు యొక్క ప్రహరీ గోడ మరియు పై అంతస్తు ఉమ్మడి హక్కు, **పడమర:** ఈ షాపు ఆస్తి మరియు పై అంతస్తు యొక్క ఉమ్మడి హక్కు, **దక్షిణం:** ఉమ్మడి నడక బాట. **ఐటెం నం.2:** (ఆస్తి డాక్యుమెంట్ నం.3546/2010 ఆధారంగా కవరుచేయబడినది) కృష్ణా జిల్లా, గునదాల సబ్-రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, గవర్నర్‌పేట్ వద్దగల డోర్ నం.27-16-227 గల ఎన్‌టిఎస్ నం.148/1,2 లో 108.0చ.గ.ల ప్లింత్ ఏరియాతోపాటు, 12.0చ.గ.ల విస్తీర్ణపు ల్యాండ్ పై "దుర్గా మార్కెట్" లో మొదటి అంతస్తులో షాపు నం.27 యొక్క మొత్తం భాగం. మరియు **సరిహద్దులు: తూర్పు:** షాపు నం.28, **ఉత్తరం:** ఈ షాపు యొక్క ప్రహరీ గోడ మరియు వి. సీతామహాలక్ష్మమ్మ ఆస్తితోపాటు మొత్తం, **పడమర:** షాపు నం.26, **దక్షిణం:** ఉమ్మడి నడక బాట.		
12.	1. మెసర్స్ శ్రీ వెంకట సాయి ఫర్నీచర్స్ ("రుణగ్రహీత"), 2. శ్రీ నాగోజి సావని ("సహ-రుణగ్రహీత"), 3. శ్రీమతి సావని జానకి ("సహ-రుణగ్రహీత") Lan:- 4448054	11.05.2024 and Rs.9,77,773.61	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 483 & హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.
	ఆస్తి వివరణ: సిమెంట్ షీటెడ్ ఇంటి సైటుయొక్క ఏదైతే 44-5.1/4 చ.గ.ల విస్తీర్ణంలో డోర్ నం.12-27-109/ఎ గల టి.ఎస్.నం.726, మున్సిపల్ అసెస్మెంట్ నం.18734/ఎ, మున్సిపల్ పాత వార్డు నం.5 పరిధుల్లో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు జిల్లా లోగల ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** కలిగలపు కోటయ్య సైటు-11.4అ.లు, **దక్షిణం:** కాలె దానోజి యొక్క ఇంటి సైటు-34-అ.లు, **పడమర:** గల్లి-12-4అ.లు, **ఉత్తరం:** కాలె మంగమ్మ యొక్క ఇంటి సైటు-34అ.లు, ఈ సరిహద్దుల్లో అన్ని ఇతర వసతులతో మరియు ఎసిసి షీటెడ్ ఇల్లు మరియు 44-5.1/4చ.గ.లు లేదా 37.35చ.మీ.ల విస్తీర్ణం.		

ఒకవేళ పై చెప్పినట్లుగా ఇఎఆర్‌సికు సదరు రుణగ్రహీతలు చెల్లించుటలో విఫలం చెందిన, అన్ని ఖర్చులుగా, సదరు రుణగ్రహీతల పూర్తి బాధ్యత పైననే, వర్తించు రూల్స్ మరియు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పై సెక్యూర్డ్ అసెట్స్ పై ఇఎఆర్‌సి చర్యలు తీసుకొనేందుకు ముందుకు సాగుతుంది. రుణగ్రహీతలు ఇఎఆర్‌సి యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనులేనిదే, అమ్మకం, లీజు లేదా ఇతర విధానాలలో పై చెప్పిన ఆస్తులను బదిలీచేయుట నుండి చట్టం క్రింద నిషేదింపబడినారు. చట్టం లేదా రూల్స్ యొక్క నియమాలను ఉల్లంఘించిన మరియు వివాదాలు కలిగించిన ఎవరైనా వ్యక్తి, జైలు శిక్షకు మరియు/లేదా జరిమానాకు బాధులగుదురు.

తేది: 01.06.2024 **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం: ముంబయి **ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున**

Edelweiss
Asset Reconstruction

తమిళనాడు మెర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్
TMB Tamilnad Mercantile Bank Ltd — Be a step ahead in life
చీరాల బ్రాంచి, డోర్ నం.:15-22-39/1, కొట్ల బజార్, ముంతవారి సెంటర్ దగ్గర, చీరాల-523155, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.,
Phone: 08594-232152, 91774-63152 Email.id.:chirala@tmbank.in, CIN :L65110TN1921PLC001908

డిమాండ్ నోటీసు
సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద

టు, రుణగ్రహీత/ తాకట్టుదారులు/ హామీదారులు: 1) శ్రీమతి షేక్ జరీనా, భర్త షేక్ రసూల్, డోర్ నం. 15-164, వేటపాలెం, ప్రకాశం-523187, ఆం.ప్ర., **2. శ్రీ షేక్ రసూల్, తండ్రి షేక్ రహమతుల్లా,** డోర్ నం. 15-164, వేటపాలెం, ప్రకాశం-523187, ఆం.ప్ర.,
డియర్ సర్/మేడం,
విషయం: శ్రీమతి షేక్ జరీనా, భర్త షేక్ రసూల్ వారిచేత **చీరాల** బ్రాంచి నుండి పొందిన **టర్మ్ లోన్ ఖాతా నం.360700950100115** ద్వారా పొందిన రుణంకు సంబంధించి, సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.

మీ అభ్యర్ధన పై, బ్యాంకు దాని **విజయవాడ** బ్రాంచి ద్వారా సమయానుసారం, షెడ్యూలు-ఎ లో పేర్కొన్న వివరాల ప్రకారం రుణగ్రహీత/రుణగ్రహీతలకు రుణ సదుపాయం మంజూరు చేశాము. మీరు, రుణగ్రహీతలు క్రియేటెడ్ చార్జ్ మరియు బ్యాంకు పేరున అవసరమైన రుణపత్రాలు నిర్వహించి సదరు రుణ సదుపాయలను తిరిగి చెల్లించుటకు చేపట్టి రుణ సదుపాయలను పొందారు.
తదుపరి రుణగ్రహీతలు/ హామీదారులు/ తాకట్టుదారులు హామీగా షెడ్యూలు బి లో మరింత వివరంగా సూచించిన ఆస్తికి సంబంధించి టైటిల్ డీడ్స్ డిపాజిట్‌చేయుట ద్వారా తాకట్టుపెట్టారు.
సమయానుసారం ఇతర సెక్యూరిటీ పత్రాలు కూడా మరియు రివైవల్ లెటర్స్ మరియు బ్యాలెన్స్ కన్ఫర్మేషన్ లెటర్స్ నిర్వహించుట ద్వారా మీచేత అక్నాలెడ్జిమెంట్ ద్వారా పై రుణ ఖాతాలులో బకాయి ఉంది. తదుపరి రుణ ఖాతా **శ్రీ మారుపల్లి రవి కుమార్, తండ్రి మారుపల్లి అయ్యన్న** వారిచే వ్యక్తిగతంగా హామీఇచ్చారు.
అనేక పర్యాయాలు కోరినప్పటికీ మీరు రుణగ్రహీత/ రుణగ్రహీతలు అసలు బాకి మరియు దానిపై వడ్డీని చెల్లించలేదు, రుణ ఖాతా సమయానుసారం జారీచేయబడిన అసెట్ క్లాసిఫికేషన్స్‌కు సంబంధించి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఆదేశాలు/ మార్గదర్శకాల ప్రకారం **03.05.2024** నాటికి **నాన్-పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ)**గా వర్గీకరించుట జరిగింది. అనేక పర్యాయాలు కోరినప్పటికీ రుణగ్రహీతలు సదరు బకాయిలును తిరిగి చెల్లించుటలో విఫలం మరియు అశ్రద్దచెందారు.
మీరు, రుణగ్రహీతలు, హామీదారులు & తాకట్టుదారులును ఇందుమూలంగా కోరునది ఏమనగా, ఈ నోటీసు తేది నుండి **60 రోజుల్లోగా** బ్యాంకుకు **03.05.2024** నాటికి **రూ.4,79,038.50పై.లు (రూపాయలు నాలుగు లక్షల డెబ్బై తొమ్మిది వేల ముప్పై ఎనిమిది మరియు యాభై పైసలు మాత్రమే)**ల మొత్తాలను బ్యాంకుకు తిరిగి చెల్లించవలసిందిగా, సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు ద్వారా కోరబడుబడుచున్నది. మీరు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితోసహా పై సదరు మొత్తాలపై నెల వారీతో **17.70%** తో తదుపరి వడ్డీని కూడా చెల్లించాల్సి ఉంటుంది.
ఒక వేళ మీరు బ్యాంకుకు బకాయిగల మొత్తాలను దానిపై తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలతోసహా చెల్లించుటలో విఫలం చెందినచో, బ్యాంకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) మరియు ఇతర వర్తించు నియమాల క్రింద వివరించిన అన్ని లేదా ఏవేని హక్కులను బ్యాంకు వినియోగిస్తుంది.
బ్యాంకు ముందస్తు అనుమతిలేకుండా, పై చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు జారీచేయబడిన తరువాత ఇందు దిగువ షెడ్యూలులో మరింత విపులంగా వివరించిన పై సదరు ఆస్తులను దేనినైనా అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల రూపేనా బదిలీచేయుట నుండి మీరు నిషేదింపబడుదురు.
సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ 8 యొక్క నియమాలపై రుణగ్రహీతలు/తాకట్టుదారులు/ హామీదారుల శ్రద్దవహించవలసిందిగా కోరబడుచున్నది.

సార్ఫసీ చట్టం యొక్క సెక్షన్ 13(8).

సెక్యూర్డ్ అసెట్స్ లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా కొటేషన్లు ఆహ్వానించుట లేదా ప్రజల నుండి టెండరు లేదా ప్రైవేట్ ట్రీటీ కొరకు బహిరంగ ప్రకటన జారీచేయు తేదీకి ముందు ఏ సమయమునైనా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు అన్ని ఖర్చులు, చార్జీలు, మరియు వ్యయాలును సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క బకాయిలను చెల్లించినట్లైతే:
1) సెక్యూర్డ్ క్రెడిటర్‌చేత లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా సెక్యూర్డ్ అసెట్స్ బదిలీచేయబడవు.
2) ఈ సబ్-సెక్షన్ క్రింద అట్టి మొత్తాలను చెల్లించుటకు ముందు ఆస్తుల లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ చేత ఏవేని చర్యలు తీసుకోబడినప్పటికీ, ఇకమీదట అట్టి సెక్యూర్డ్ అసెట్స్ లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయుట కొరకు అట్టి సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా ఏ విధమైన తదుపరి చర్యలు తీసుకోబడవు.
చట్టం యొక్క ఏవేని ఇతర వర్తించు నియమాల క్రింద ఇది అవసరమైనట్లుగా అట్టి ఇతర చర్యలు లేదా చట్టపరమైన చర్యలు ప్రారంభించుటకు బ్యాంకు హక్కులతో పక్షపాతంలేకుండా ఈనోటీసు జారీచేయబడినది.

షెడ్యూలు-ఎ

క్ర. సం.	ఖాతా నంబరుతో రుణ స్వభావం	మంజూరైన పరిమితి మొత్తం	రుణ పత్రాలు/ చివరి రినెవల్ యొక్క నిర్వహణ తేది	03.05.2024 నాటికి బకాయి మొత్తాలు (రూ)
1	Term Loan 360700950100115	Rs. 5,00,000/-	03.01.2022	Rs. 4,79,038.50
			Total	Rs. 4,79,038.50

షెడ్యూలు-బి

శ్రీమతి షేక్ జరీనా భర్త శ్రీ షేక్ రసూల్ పేరున ఉన్న ప్రకారం జిల్లా, ఎ.పి. దేశాయిపేట్ పంచాయతి, చీరాల సబ్-డిస్ట్రిక్ట్, వేటపాలెం, బ్లాక్ నం.1, డోర్ నం.:1-235 దక్షిణం వైపు, సర్వే నం.175/1, వేటపాలెం వద్దగల ల్యాండ్ యొక్క పూర్తి విస్తీర్ణం 80.00చ.గ.లు లేదా 66.88చ.మీ.లకు సమానమైన (కొలతల ప్రకారం 66.18 చ.గ.లు లేదా 55.35చ.మీ.లు) మరియు అసంపూర్తి ఇంటి నిర్మాణంగల ల్యాండ్& భవనము యొక్క ఈక్యూఎం.

తేది: 17.05.2024 **సం/- అధీకృత అధికారి, తమిళనాడు మెర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్**
ప్రదేశం: చీరాల **హైదరాబాద్ రీజియన్ (చీరాల బ్రాంచి తరపున)**

సంపాదకీయం

ఆర్‌బిఐ వితరణ!

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2023-24కు గాను భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్‌బిఐ) కేంద్ర ప్రభుత్వానికి రూ.2.11 లక్షల కోట్ల డివిడెండ్‌ను చెల్లించడానికి నిర్ణయించడం ఆశ్చర్యకరం. 2022-23లో ఇచ్చిన రూ.87,416 కోట్లు డివిడెండ్ అధికమనుకున్నదాంతో పోల్చితే ఇది ఏకంగా 140 శాతం అదనం. బ్యాలెన్స్ పెరిగిన కారణంగా డివిడెండ్ మొత్తాన్ని పెంచినట్లు ఆర్‌బిఐ తన రిపోర్ట్‌లో పేర్కొంది. 2023-24లో బ్యాలెన్స్ 11.08 శాతం పెరిగిందని గురువారం తన వార్షిక నివేదికలో ఆర్‌బిఐ వెల్లడించింది. 2023 మార్చి నాటికి కేంద్ర బ్యాంకు వద్ద రూ.63.45 లక్షల కోట్ల బ్యాలెన్స్ ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో విదేశీ పెట్టుబడులు 13.90 శాతం, బంగారం (డిపాజిట్లు, తాకట్టు రూపంలో) 18.26 శాతం, రుణాలు, అడ్వాన్సులు 30.05 శాతం చొప్పున పెరిగాయి. దీనివల్ల బ్యాలెన్స్ షీట్‌లో ఆస్తుల విలువ అమాంతం పెరిగిందని ఆర్‌బిఐ వెల్లడించింది. అదే విధంగా కరెన్సీ నోట్ల జారీ 3.88 శాతం, డిపాజిట్లు 27 శాతం, ఇతర అప్పులు 92.57 శాతం పెరిగాయని తెలిపింది. గతంలో ఎప్పుడూ లేనంత ఎక్కువగా కేంద్రానికి డివిడెండ్ చెల్లించడానికి ఆర్‌బిఐ ఇవన్నీ కారణాలుగా చూపినట్లు కనిపిస్తోంది.

భారత ఆర్థిక వ్యవస్థ కానీ స్థూల జాతీయోత్పత్తి గానీ పెరిగిందేమీ లేదు సరికదా అంతకంతకూ దిగజారుతోంది. నిజానికి అంతర్జాతీయ క్రెడిట్ రేటింగ్ సంస్థలన్నీ భారత్ రేటింగ్ తగ్గిస్తూ వస్తున్నాయి. అందుకు వారందరూ చూపిన కారణం ద్రవ్యలోటు, విదేశీ వాణిజ్య లోటు భారీగా ఉండడమే! ఇతర మార్గాల ద్వారా ద్రవ్యలోటు తగ్గించడం సాధ్యం కాని పరిస్థితిలో ఆర్‌బిఐని ప్రభావితంచేసి కేంద్ర ప్రభుత్వం డివిడెండ్‌ను విపరీతంగా పెంచేలా చేసిందన్నది అసలు విషయం. ఆ సొమ్ముతో ద్రవ్యలోటు పూడుస్తారు. కేంద్ర ప్రభుత్వ ఖజానా ఇబ్బందుల్లో పడితే ఒక ఆర్థిక వనరుగా డివిడెండ్ ను వాడుకోవాలని గతంలో ప్రయత్నించినా అది సాధ్యం కాలేదు. కానీ నరేంద్ర మోడీ రెండవసారి అధికారానికి వచ్చాక రాజ్యాంగపరమైన సంస్థలన్నిటినీ అస్మదీయులతో నింపివేశాక ఇలాంటివి సాధ్యమవుతున్నాయి. 2017-18 లో భారీ డివిడెండ్ కోసం ఒత్తిడి చేసినా ఆనాటి ఆర్‌బిఐ గవర్నర్, డిప్యూటీ గవర్నర్ తిరస్కరించి కేవలం 50 వేల కోట్లు మాత్రమే ఇచ్చిన విషయం ఆ తరువాత వెల్లడైంది. ఇలాంటివి ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం అవసరం.

ఇంత భారీగా బ్యాలెన్స్ పెరిగిందని చెబుతున్న ఆర్‌బిఐ బ్యాంకింగ్ రంగంలో ఆర్థిక మోసాలు ఎక్కువ అవుతున్నాయని తేల్చింది. ముఖ్యంగా సైబర్ మోసాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. 2023-24 ఆర్థిక సంవత్సరం లో 36,075 బ్యాంకింగ్ మోసాలు జరిగాయి. 2022-23లో 13,564 జరగగా గత ఆర్థిక సంవత్సరంలో మోసాలు దాదాపు 300 శాతం ఎక్కువగా నమోదయ్యాయి. 2021-22లో ప్రజలు రూ.45,358 కోట్ల సొమ్ము కోల్పోగా.. 2022-23లో రూ.26,127 కోట్లు, 2023-24లో రూ.13,930 కోట్లకు తగ్గడం కొద్దిగా ఊరట అనిపించవచ్చు కానీ పెరుగుతున్న మోసాల సంఖ్య మాత్రం అందరినీ నివ్వెరపరుస్తోంది. 'గడిచిన మూడేళ్లలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల్లో ఎక్కువ మోసాలు జరిగాయి. డిజిటల్ పేమెంట్స్ విభాగంలో అధిక సంఖ్యలో మోసాలు జరిగితే, రుణ విభాగంలో అధిక మొత్తంలో మోసగాళ్లు నగదు కాజేశారు. 2021-22లో 3,596 కార్డ్, ఆన్‌లైన్ మోసాలు జరిగితే, 2023-24లో ఆ సంఖ్య 29,082కు పెరిగింది' అని ఆర్‌బిఐ విశ్లేషించింది. విపరీత లాభాలు దండుకుంటున్న ప్రైవేటు బ్యాంకుల్లోనే మోసాలు ఎక్కువగా జరగడం గమనార్హం.

ప్రపంచాన్ని కుదిపేసిన 2008 నాటి ఆర్థిక సంక్షోభంలో భారత్ అంత తీవ్రంగా ప్రభావితం కాకపోవడానికి మన ఆర్థిక వ్యవస్థ మూలాలు పటిష్టంగా ఉండడమేనని ఆర్థికవేత్తలు తేల్చి చెప్పారు. ప్రభుత్వ రంగంలోని మన బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ తదితర సంస్థలు, వివిధ నియంత్రణా వ్యవస్థల గొప్పదనమది. కానీ మోడీ గద్దెనెక్కాక వాటి స్వతంత్రతను దెబ్బతీస్తూ క్రమంగా బలహీనపర్చారు. పెద్ద నోట్ల రద్దు సందర్భంగా ఆర్‌బిఐని ఎంత నిమిత్తమాత్రురాల్ని చేశారో ఆర్‌టిఐ పత్రాల ద్వారా దేశం తెలుసుకోవలసివచ్చింది. ఏ దేశ ఆర్థిక వ్యవస్థకైనా దాని సెంట్రల్ బ్యాంకు (మనకు ఆర్‌బిఐ, అమెరికాకు ఫెడ్.. ఇలా) ఎంత పటిష్టంగా, ప్రూడెంట్ గా ఉన్నాయనేది కీలకం. భారత రాజ్యాంగం రిజర్వ్ బ్యాంకు విధివిధానాల్లోనూ, అధికార విచక్షణలోనూ విశిష్ట స్థానాన్ని కల్పించింది. ఆ స్ఫూర్తిని నిలబెట్టడం అవసరం.

మహనీయుల మాట

జీవితంలో ఆనందాన్ని అందించే ఒక తలుపు మూసుకుంటే.. మరో తలుపు తెరుచుకుంటుంది. కానీ మనం మాత్రం ఆ మూసిన తలుపు వైపే చూస్తూ.. మన కోసం తెరచిన తలుపును చూడకుండా వదిలేస్తాం.

- హెలెన్ కెల్లర్

జననం : 27.6.1880

మరణం : 1.6.1968

దశాబ్దకాలంలో అమలు జరగని విభజన హామీలు

సందర్భం

కె.యస్.లక్ష్మణరావు

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి దోహదపడే విభజన చట్ట అంశాలు అమలు జరగలేదు. గత పదేళ్లుగా పారిశ్రామికాభివృద్ధి లేక ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. లక్షల సంఖ్యలో నిరుద్యోగులు ఉన్నారు. పదేళ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని చట్టంలో పేర్కొన్నారు. 2024 జూన్ 2తో ఆ గడువు ముగుస్తున్నది. విభజన చట్ట హామీలు అమలు జరగక పోవటానికి నరేంద్రమోడీ ప్రభుత్వంతో పాటు గత పదేళ్లుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న రెండు ప్రాంతీయ పార్టీలు కూడా కారకులే. 2024 మే 13న జరిగిన ఎన్నికలలో ప్రత్యేక హోదా గురించి కానీ, విభజన హామీల అమలు గురించి కానీ యన్.డి.ఎ కూటమిలో ఉన్న తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు ఎటువంటి ప్రస్తావన చేయకపోవడం దుర్మార్గమైన విషయం. అలాగే వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ప్రచారంలో గానీ, ఎన్నికల ప్రణాళికలో గానీ వీటిని పేర్కొనకపోవటం అత్యంత దుర్మార్గం. ఏది ఏమైనప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రత్యేక హోదా, విభజన హామీల విషయంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దటానికి ప్రజాభిప్రాయం కూడగట్టడం అవసరం. రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పౌరసమాజం ద్వారా ఈ కృషిని చేయవలసిన అవసరమున్నది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజించబడి 2024 జూన్ 2 నాటికి 10 సంవత్సరాలు పూర్తవుతాయి. 2014 జూన్ 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లుగా విభజించబడి, ఆ రోజు నుంచి తెలంగాణ రాష్ట్రం ఉనికిలోకి వచ్చింది. విభజన కోసం భారత ప్రభుత్వం పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 లేక ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం చేసి, రెండు తెలుగు రాష్ట్రాలకు ఆ చట్టంలో అనేక హామీలు ఇచ్చింది. ఆ చట్టంలో విభజిత ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలు దశాబ్ద కాలం అయినప్పటికీ అమలు జరగలేదు. ఈ చట్టంలో పొందుపరచిన హామీలకు, అమలుకు పదేళ్ల కాల పరిమితి విధించగా, ఆ గడువు జూన్ 2తో ముగుస్తుంది. ఆ గడువు పొడిగిస్తారా? లేదా? అనే అంశంపై ప్రస్తుతం చర్చ జరుగుతున్నది. విభజన చట్ట హామీలు అమలు జరగకపోవటానికి ప్రధాన ముద్దాయి కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వాన గల బిజెపి ప్రభుత్వమే. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన చట్ట హామీలు అమలు జరపకుండా 5 కోట్ల ఆంధ్రులకు పూర్తి అన్యాయం చేసింది. దీనితో పాటు గత పదేళ్లుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న రెండు ప్రాంతీయ పార్టీలు, 2014-19 మధ్య అధికారంలో ఉన్న తెలుగుదేశం, 2019-2024 మధ్య అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఒత్తిడి తేవడంలో వైఫల్యం చెందాయి. రెండు పార్టీలు నరేంద్రమోడీ ప్రభుత్వంతో అంటకాగాయి.

ఆంధ్రప్రదేశ్ విభజన చట్ట ఆమోద సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు ఐదేళ్లపాటు ప్రత్యేకహోదా ఇస్తామని ఆ నాటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ పార్లమెంట్ సాక్షిగా ప్రకటించారు. ఐదేళ్లు కాదు పదేళ్ల పాటు ఇవ్వాలని నాటి రాజ్యసభలో బిజెపి నాయకుడు ఎం.వెంకయ్య నాయుడు డిమాండ్ చేశారు. విభజన తరువాతి ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు లేవు. అనేక ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయి. ప్రత్యేక హోదా వలన పారిశ్రామిక, పన్నులు రాయితీలు లభించి రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందటానికి అవకాశం ఉంటుందని అనేక మంది భావించారు. 2014కు ముందు ప్రణాళికా సంఘం సిఫార్సులతో 11 రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇచ్చారు. కానీ, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా, ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని కేంద్రం ప్రకటించింది. ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగీకరించి, ప్రత్యేక ప్యాకేజీ ద్వారా రాష్ట్రానికి 70 వేల కోట్ల లబ్ధి జరుగుతుందని ప్రకటించారు. ప్రత్యేక ప్యాకేజీ దగా అర్థం కావటానికి ఆయనకు రెండేళ్లు పట్టింది. 2024 ఎన్నికలలో ఆ దగా చేసిన వారితోనే మళ్లీ తెలుగు దేశం పార్టీ, జనసేన కలిసి ఎన్‌డిఎ కూటమిగా పోటీ చేయటం ఓ రాజకీయ విషాదం. 2019-24 మధ్య అధికారంలో కొనసాగుతున్న వై.యస్. జగన్ మోహన్ రెడ్డి, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో ప్రత్యేక హోదా కోసం ఆందోళనలు, దీక్షలు చేశారు. తనకు 25 మంది లోక్‌సభ సభ్యులను ఇస్తే ప్రత్యేక హోదా సాధిస్తానని ప్రకటించారు. 22 మంది వైఎస్‌ఆర్ పార్టీ తరపున లోక్‌సభ సభ్యులుగా గెలుపొందారు. ప్రత్యేక హోదా సాధనలో పూర్తి వైఫల్యం చెంది, తమ వల్లకాదని చేతులు ఎత్తేశారు.

మౌలిక వసతులు, పరిశ్రమలు

విభజన చట్టం 13వ షెడ్యూల్‌లో పారిశ్రామికంగా వెనుకబడి ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు అనేక మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని పొందుపరిచారు. రాష్ట్రంలో దుగ్గరాజపట్నం వద్ద దశలవారీగా నూతన భారీ నౌకాశ్రయాన్ని నిర్మించి మొదటి దశ 2018 కల్లా పూర్తి చేస్తామని ప్రకటించారు. కడప జిల్లాలో సమగ్ర, భారీ ఉక్కు కర్మాగారం సెయిల్ సహకారంతో నిర్మించాలి. విశాఖపట్నంలో నూతన రైల్వేజోన్ ఏర్పాటు చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ ఫీల్డ్ ముడి చమురు శుద్ధి కర్మాగారం, పెట్రో రసాయన సముదాయాన్ని నెలకొల్పాలి. విశాఖపట్నం చెన్నై పారిశ్రామిక కారిడార్ నిర్మాణ అవకాశాలు పరిశీలించాలి. ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నుంచి హైదరాబాద్‌కు ర్యాపిడో రైలు, రోడ్డు అనుసంధానం చేయటానికి కేంద్రం చర్యలు తీసుకోవాలి. విశాఖపట్నంలోనూ, విజయవాడ-గుంటూరు-తెనాలిలో మెట్రో రైలు సౌకర్యం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. 13వ షెడ్యూల్‌లో చేర్చిన మౌలిక వసతులు, పరిశ్రమలకు సంబంధించి ఒక్క అంశం కూడా అమలు జరగలేదు.

ఉమ్మడి ఆస్తుల విభజన

రాష్ట్ర విభజన నాటికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జనాభా నిష్పత్తి 58.32 : 41.68గా ఉన్నది. ఉమ్మడి ఆస్తులను అదే నిష్పత్తిలో పంచుకోవాలని ఈ చట్టం తెలిపింది. 9,10 షెడ్యూళ్లలో ఉమ్మడి ఆస్తులను, సంస్థలను గుర్తించారు. వీటి విభజన కోసం విశ్రాంత ఐ.ఎ.యస్ అధికారి శ్రీమతి షీలా బిడేను నియమించారు. ఆమె నాయకత్వంలో ఆస్తుల పంపిణీపై కొన్ని మార్గదర్శక సూత్రాలు రూపొందించి ప్రతిపాదనలు చేశారు. అవి ఇంతవరకు అమలు జరగలేదు. ఉమ్మడి ఆస్తులలో ఆంధ్రప్రదేశ్‌కు సుమారు రూ. లక్ష కోట్లు రావాలి. ఇంత వరకు రూపాయి కూడా రాలేదు. కేంద్రం ఏ మాత్రం జోక్యం చేసుకోలేదు. ఆస్తుల పంపిణీలో కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా అన్యాయం చేసింది. విభజన చట్టం చేసి పదేళ్లు పూర్తి కావటంతో ఇప్పుడు ఆస్తుల పంపిణీ సందిగ్ధంలో పడింది. అసలు ఆస్తులను పంపిణీ చేస్తారా? లేదా? అని అనుమానం తలెత్తుతున్నది.

వెనుకబడిన జిల్లాల అభివృద్ధి

విభజన చట్టంలో సెక్షన్ 46 ప్రకారం రాయలసీమలోని 4 జిల్లాలు, ఉత్తరాంధ్రలోని 3 జిల్లాలను మొత్తం 7 జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించారు. వీటికి బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజ్ ఇచ్చి అభివృద్ధి చేస్తామని ఆ నాటి ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. అంటే ఈ జిల్లాలకు సుమారు 24 వేల కోట్లు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి. కానీ ఆచరణలో మూడేళ్లపాటు రూ.1050 కోట్లు మాత్రమే విదిల్చారు. 2015, 2016, 2017 సంవత్సరాలలో ఏడాదికి రూ.350 కోట్లు చొప్పున ఇచ్చారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ఊసేలేదు.

రాజధాని నిర్మాణం

విభజన చట్టంలో సెక్షన్ 94(3) ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రాజధాని నిర్మాణం కోసం కావలసిన సౌకర్యాలు సృష్టించటానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మద్దతు ఇవ్వాలి. దీనికి ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం రూ.42,935 కోట్లు అంచనా వేసి నివేదిక ఇచ్చింది. కేంద్రం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చింది. 2015 అక్టోబర్ 22న రాజధానికి శంకుస్థాపన చేసిన నరేంద్ర మోడి రాష్ట్రానికి చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టి మాత్రమే అందించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూ సమీకరణ చేసి తాత్కాలిక రాజధాని భవనాలు మాత్రమే నిర్మించింది. వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం 3 రాజధానుల వివాదాన్ని తెచ్చి అమరావతిలో రాజధాని నిర్మాణానికే ప్రయత్నించలేదు. భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరిగింది. రాజధాని విషయంలో కేంద్ర ప్రభుత్వం నాటకాలు కొనసాగించింది. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన ఆదేశాలివ్వకుండా ఇప్పటికీ అదే నాటకాన్ని కొనసాగిస్తున్నది.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం

విభజన చట్టంలో సెక్షన్ 90 ప్రకారం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. ప్రజ ప్రయోజనాల కోసం ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని కేంద్రమే చేపడుతుందని చట్టంలో తెలిపారు. పర్యావరణ, అటవీ, పునరావాస, పునర్నిర్మాణ అనుమతులకు కేంద్రానిదే బాధ్యత అని పేర్కొన్నారు. 2017-18 సవరించిన అంచనా మొత్తం రూ.55,656 కోట్లుగా పేర్కొన్నారు. దీనిలో భూసేకరణకు, పునరావాసానికి రూ.33 వేల కోట్లు ప్రతిపాదించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులకు పునరావాసం కల్పించడం అతి పెద్ద అంశం. 373 గ్రామాలలో 1,05,000 కుటుంబాలు నిర్వాసితులుగా మారతాయి. ఇప్పటికీ కేవలం 7 వేల కుటుంబాలకు మాత్రమే పునరావాసం జరిగి కేవలం రూ. 7 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పునరావాసం జరగకుండా పోలవరం ప్రాజెక్టు పూర్తికాదు. గత ప్రభుత్వం, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రెండూ పునరావాసాన్ని నిర్లక్ష్యం చేశాయి. కేంద్ర ప్రభుత్వం పునరావాసానికి బాధ్యత వహించాలని విభజన చట్టం తెలపగా, పునరావాస నిధులతో మాకు సంబంధం లేదని కేంద్రం చెబుతున్నది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో రెండు ప్రాంతీయ పార్టీలు, కేంద్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నాయి. ప్రాజెక్టు నిర్మాణంతో పాటు పునరావాసానికి కేంద్రం నిధులు ఇస్తేనే ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుంది.

అదేవిధంగా కృష్ణా, గోదావరి ప్రాజెక్టులకు నీటి పంపకాలపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణల మధ్య తరచూ ఉద్రిక్తతలు నెలకొంటున్నాయి. కేంద్రం నీటి వివాదాలను పరిష్కరించే బదులు విద్వేషాలను రెచ్చగొడుతున్నది. అంతర్జాతీయ జల న్యాయ సూత్రాల ఆధారంగా రెండు రాష్ట్రాల మధ్య నదీజలాల పంపిణీ జరగవలసిన అవసరం ఉన్నది.

జాతీయ విద్యాసంస్థలు

2014లో విభజన నాటికి ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ విద్యాసంస్థలు లేవు. విభజన చట్టంలో 13వ షెడ్యూల్‌లో జాతీయ విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఐ.ఐ.టి తిరుపతిలో, ఐ.ఐ.యమ్ విశాఖపట్నంలో, సెంట్రల్ యూనివర్శిటీ అనంతపురంలో, గిరిజన యూనివర్శిటీ విజయనగరంలో, యన్.ఐ.టి తాడేపల్లిగూడెంలో, ఎయిమ్స్ మంగళగిరిలో, వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరులో, పెట్రోలియం యూనివర్శిటీ విశాఖపట్నంలో ప్రతిపాదించారు. వీటిలో కొన్నింటిని ప్రారంభించారు. ఈ 11 జాతీయ విద్యాసంస్థలకు ఇప్పటికి రూ.15 వేల కోట్లు ఖర్చు చేయాలి. కానీ కేవలం 3 వేల కోట్లు ఖర్చుచేశారు. దీనితో ఈ సంస్థలు వివిధ ప్రాంతాలలో అద్దె భవనాలలో నడుస్తున్నాయి. భవనాలు నిర్మించాలన్నా, నిర్మాణానికి స్థల సేకరణ జరగాలన్నా నిధులు అవసరం. నిధులు లేక ఈ విద్యాసంస్థలలో మౌలిక వసతులు లోపించి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కారకులెవరు?

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి దోహదపడే విభజన చట్ట అంశాలు అమలు జరగలేదు. గత పదేళ్లుగా పారిశ్రామికాభివృద్ధి లేక ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. లక్షల సంఖ్యలో నిరుద్యోగులు ఉన్నారు. పదేళ్లపాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని చట్టంలో పేర్కొన్నారు. 2024 జూన్ 2తో ఆ గడువు ముగుస్తున్నది. విభజన చట్ట హామీలు అమలు జరగక పోవటానికి నరేంద్రమోడీ ప్రభుత్వంతో పాటు గత పదేళ్లుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న రెండు ప్రాంతీయ పార్టీలు కూడా కారకులే. 2024 మే 13న జరిగిన ఎన్నికలలో ప్రత్యేక హోదా గురించి కానీ, విభజన హామీల అమలు గురించి కానీ యన్.డి.ఎ కూటమిలో ఉన్న తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు ఎటువంటి ప్రస్తావన చేయకపోవడం దుర్మార్గమైన విషయం. అలాగే వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ప్రచారంలో గానీ, ఎన్నికల ప్రణాళికలో గానీ వీటిని పేర్కొనకపోవటం అత్యంత దుర్మార్గం. అదే సమయంలో 'ఇండియా' వేదిక, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని, విభజన హామీలు అమలు చేస్తామని స్పష్టంగా ప్రకటించింది.

ఏది ఏమైనప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రత్యేక హోదా, విభజన హామీల విషయంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దటానికి ప్రజాభిప్రాయం కూడగట్టడం అవసరం. రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పౌరసమాజం ద్వారా ఈ కృషిని చేయవలసిన అవసరమున్నది.

/ వ్యాసకర్త ఎమ్మెల్సీ, సెల్ : 83099 65083/

వ్యాఖ్య

రాజ్యాంగబద్ధమా? దివ్యశక్తి ప్రేరితమా?

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ చివరి దశకు చేరుకున్న ఈ సమయంలో రాజ్యాంగ రక్షణే కీలకాంశంగా ఈ ఎన్నికలు నడిచాయనేది నిస్సందేహం. ఎన్నికల ప్రారంభ ఘట్టం నుంచి 'ఇండియా' వేదిక పార్టీలు ఎన్నికల రంగంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే ఒక ప్రధాన ఇతివృత్తమని చెబుతూనే వచ్చాయి.

గత దశాబ్ది కాలంలోనూ దేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రజానీకం వివిధ రకాలైన నియంతృత్వ కోణాలను చూశారు. ప్రతిపక్షాలు రాజ్యాంగ పరిరక్షణ అన్న ఈ పిలుపునిస్తున్న తరుణంలోనే మోడీ బిజెపికి నాలుగు వందలకు పైగా స్థానాలు రావాలనే నినాదం ఎత్తుకున్నారు. బిజెపి నాయకులు అనేక మంది రాజ్యాంగాన్ని మార్చాలంటే 400 స్థానాలు గానీ భారీ మెజారిటీ గానీ కావాలనే వాదన ఎత్తుకోవడంతో రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం వుందనేది మరింతగా ధృవపడింది.

రాజ్యాంగాన్ని మార్చాలంటే లోక్‌సభలో భారీ అధిక్యత వుండాలి గనకనే బిజెపి 400 స్థానాల సాధన లక్ష్యంగా పెట్టుకుందని ఆ పార్టీ ఎంపి అనంత కుమార్ బెంగళూరులో చెప్పారు. ఫైజాబాద్ బిజెపి ఎం.పి లల్లూ సింగ్, నాగూర్ బిజెపి అభ్యర్థి జ్యోతి మీర్ధా, మీరట్‌లో ఆ పార్టీ అభ్యర్థి అరుణ్ గోవిల్ కూడా ఇలాంటి అభిప్రాయాలే వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార క్రమంలో బిజెపి నాయకులు వ్యక్తం చేసిన ఈ అభిప్రాయాలతో రాజ్యాంగాన్ని రక్షించుకోవాలనే ప్రతిపక్ష ఉద్యమానికి మరింత బలం చేకూరింది. రాజ్యాంగాన్ని రక్షించుకోవాలనే ఈ పిలుపుకు ప్రజల నుంచి ఎంత గట్టి ప్రతిస్పందన వస్తున్నదో బిజెపి నేతలకు మరీ ముఖ్యంగా నరేంద్ర మోడీ, అమిత్ షా లకు నివేదికలు అందాయి. డా॥బి.ఆర్. అంబేద్కర్‌ను రాజ్యాంగ నిర్మాతగా గౌరవించే దళిత వర్గాలలో ఈ ప్రచారం మరింతగా చొచ్చుకు పోయిందని కూడా వారికి నివేదికలు చేరాయి.

ఎదురుదాడితో జవాబు

దాంతో నరేంద్ర మోడీ ప్రతిపక్షాల ఈ ఆరోపణను గట్టిగా ఖండించే పని మొదలుపెట్టారు. తొలి దశ పోలింగ్ ముగింపులోగానే ఆయన రాజ్యాంగం తమ పార్టీకి పవిత్రమైందని ప్రకటించారు. గీత, రామాయణ్, బైబిల్, ఖురాన్‌ల లాగే ప్రభుత్వం దాన్ని పవిత్రంగా చూస్తుందని ఆయన పేర్కొన్నారు. అంతేగాక అంబేద్కర్ వచ్చినా రాజ్యాంగాన్ని మార్చలేరని చెప్పేదాకా వెళ్లారు. కాంగ్రెస్ 'ఇండియా' వేదిక పార్టీలే రాజ్యాంగాన్ని మారుస్తాయంటూ బిగ్గరగా గొంతు పెంచి ఎదురు దాడికి దిగారు. 'ఇండియా' వేదిక ఆరోపణ చేరవలసిన వారికి చేరింది గనకే తప్పు చేసిన వాళ్ల తరహాలో ఈ ప్రతిస్పందనకు దిగారన్నమాట.

రాజ్యాంగానికి ప్రమాదం అనే దానిలో మరో అంశం కూడా మోడీని ఇబ్బంది పెట్టింది. రాజ్యాంగాన్ని మార్చితే ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి రిజర్వేషన్లు రద్దయిపోతాయనే ఆరోపణ కూడా ఆయనకు మింగుడు పడలేదు. కొంతమంది ఓటర్ల బృందం మీడియాతో మాట్లాడేప్పుడు ఈ విధంగా ఆందోళన వెలిబుచ్చారు. దాంతో రాజ్యాంగ మార్పు అనే ఈ అంశాన్ని మతపరమైన మలుపు తిప్పి ఎదురుదాడి చేయడానికి మోడీ ప్రయత్నించారు. రాజ్యాంగాన్ని మార్చడం ద్వారా ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి రిజర్వేషన్లను మత ప్రాతిపదికన ముస్లింలకు కట్టబెట్టేందుకు 'ఇండియా' వేదిక ప్రయత్నిస్తున్నదని ఆయన వరుసగా ఒక్కో సమావేశంలో ఆరోపణలు గుప్పించారు. కర్ణాటకలోనూ తెలంగాణలోనూ ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇవ్వడాన్ని మోడీ, అమిత్ షా అదే పనిగా ప్రస్తావిస్తూ వచ్చారు. కాంగ్రెస్ 'ఇండియా' వేదిక పార్టీలూ హిందువుల రిజర్వేషన్లనే గాక ఆస్తులను కూడా లాగేసుకుని ముస్లింలకు అప్పగిస్తారని వారు ప్రచారం చేశారు.

ముస్లిం రిజర్వేషన్ల నిజమేమిటి?

కాని వాస్తవం ఏమంటే వెనకబడిన తరగతులుగా ప్రకటించబడి, ఒబిసి ప్రతిపత్తితో ముస్లిం వర్గాలకు కల్పించిన రిజర్వేషన్లను మత ప్రాతిపదికన ఇచ్చినట్టుగా చిత్రించడం మోసపూరతమైంది. ఒబిసి ల విషయంలో రాజ్యాంగ అధికరణాలు 15(4), 16(4) కింద వెనకబడిన తరగతుల లెక్కలో రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. ఈ అధికరణాలు మతంతో నిమిత్తం లేకుండా వెనకబడిన తనాన్ని ఎలా నిర్వచించాలో చెబుతున్నాయి. శాస్త్రీయ అధ్యయనం ప్రకారం సామాజికంగా విద్యాపరంగా వెనకబడిన వారిగా రాష్ట్రాల బిసి కమిషన్లచే గుర్తించబడిన ముస్లిం గ్రూపులను చాలా రాష్ట్రాలలో ఒబిసి వర్గాలలో చేర్చారు. నిజానికి మోడీ స్వయంగా కొన్నేళ్ల కిందట ఎ.ఎన్.ఐ కి ఇంటర్వ్యూ ఇస్తూ 70 ముస్లిం గ్రూపులకు ఒబిసి ప్రతిపత్తి కల్పించడానికి తానే కారణమని గొప్పలు చెప్పుకున్నారు.

వాస్తవానికి మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి ముప్పు తెచ్చిపెడుతున్నదనే అభిప్రాయం ఏర్పడ్డం వల్లనే ప్రజలలో పెద్దభాగం ఆయనకు వ్యతిరేకంగా ఓటేయాలనే గట్టి వైఖరికి వచ్చారు. ఆ కారణంగానే ఈ ఎన్నికల ఫలితం ఎలా వుంటుందనే దానిపైన, తదనంతర పరిణామాలపైన అలజడి నెలకొన్నది. పదేళ్ల మోడీ ప్రభుత్వం అన్ని రాజ్యాంగ సంస్థలకూ వ్యవస్థలకూ ముప్పుగా పరిణమించింది. ఈ ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘం వ్యవహరించిన అనేక సందేహాలకు దారితీసింది. అసలు ఈ సంఘం ఎన్నికలు న్యాయంగా, స్వేచ్ఛగా నిర్వహించగలదా అనే సందేహాలు తెచ్చిపెట్టింది. ప్రధాన మంత్రి మతతత్వ భాషణలతో రెచ్చగొట్టే విధంగా ఎన్నికల ప్రచారం నడుపుతుంటే అరికట్టడంలో దారుణంగా విఫలమైంది. పోలైన ఓట్ల శాతం కచ్చితంగా అందించడంలోనూ విముఖత ప్రదర్శితమైంది. దీనిపై సుప్రీం కోర్టు వరకూ వెళ్లిన తర్వాత మాత్రమే కదలిక వచ్చింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేయడంలోనూ అన్ని విధాల వైఫల్యం కానవచ్చింది. వీటన్నిటి కారణంగానే ఎన్నికల సంఘంపై భయాలు పెరిగాయి.

కొసమెరుపులు

చివరి దశ పోలింగ్‌కు కొద్ది రోజుల ముందే మే 31న పదవీ విరమణ చేయవలసిన సైనిక దళాల ప్రధానాధికారి మనోజ్ పాండే పదవీ కాలాన్ని ప్రభుత్వం నెల రోజులపాటు పొడిగించింది. గతంలో ఎన్నడూ కనీవినీ ఎరగని చర్య ఇది (1975లో ఒకసారి తప్ప మరే ఇతర సైనికదళ ప్రధానాధికారికీ పొడగింపు ఇచ్చింది లేదు). వున్నవారి పదవీ విరమణ లోపు కొత్తవారి పేరు ప్రకటించకపోతే అప్పటి వరకూ ఒక తాత్కాలిక ప్రధానాధికారిని నియమించేవారు. ప్రస్తుత సందర్భంలోనైతే కొత్త ప్రధానాధికారిని రాబోయే ప్రభుత్వం నియమించవలసి వుంటుంది. ఇప్పుడు ఇలా ఎందుకు పొడగింపు ఇచ్చారనే ఎలాంటి వివరణ కానీ ఎన్నికల సంఘం ఇందుకు అనుమతి ఇచ్చిందా అనే స్పష్టత గానీ లేవు. దాంతో ఎన్నికల అనంతర పరిస్థితిపై అన్ని రకాల ఊహాగానాలకూ ఆస్కారం ఏర్పడింది.

ఇక చివరగా చూస్తే నరేంద్ర మోడీ తనకు తానే రాజ్యాంగం పట్ల తన విధేయతను ప్రశ్నార్థకం చేసుకున్నారు. దేశానికి ప్రజలకూ సేవ చేయడం కోసం ఆ పరమాత్ముడే తనను పంపించాడంటూ ఆఖరి దశ ప్రచార ఘట్టంలో ఆయన విచిత్రమైన ప్రకటన చేశారు. తాను ఆ విధంగా నమ్ముతున్నానన్నారు. అంటే తాను దేవుడికి తప్ప మరెవరికీ జవాబుదారీ కాదని స్పష్టంగా చెప్పారన్నమాట. ఇప్పుడు పోలింగ్ ఆఖరి దశలో చివరి 48 గంటలు ఆయన కన్యాకుమారిలో వివేకానంద శిలాఖండంపై కూర్చుని ధ్యానం చేయబోతున్నారు. కనుక ఇకపై ఆయన భవిష్యత్ చర్యలు రాజ్యాంగం ప్రకారం నడుస్తాయా లేక దివ్యశక్తి ప్రపూరితంగా నిర్దేశించబడతాయా అన్నది చూడవలసిందే.

(మే 26 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

జనవాక్యం

పెరుగుతున్న జువెనైల్ నేరాలు

చిన్నారులు పదమూడు సంవత్సరాల వయస్సు నుంచే వివిధ చెడు వ్యసనాలకు బానిసలవుతూ, పలు నేరాలు చేస్తూ పట్టుబడుతూ జైళ్లలో మగ్గుతున్నారు. జువెనైల్ నేరాలు పెరిగిపోతున్నాయి. తల్లిదండ్రులను బెదిరించి మరీ ఖరీదైన సెల్ ఫోన్లు, మోటార్ సైకిళ్ళు కొనడం. మరికొందరు పిల్లలు తమ తెలివితేటలను సైబర్ నేరాలు చేయడానికి వినియోగిస్తున్నారు. ధనిక కుటుంబాల నుంచి పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అనేక మంది యువత పలు నేరాల్లో నిందితులుగా మారటం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డు ప్రమాదాల్లో, అమ్మాయిలపై అఘాయిత్యాలు చేయడంలో, సైబర్ నేరాలు చేయడంలో రోజు రోజుకు బాలల సంఖ్య పెరగటంతో భావి భారత్‌కు పెను ప్రమాదం పొంచి ఉంది. ఇకనైనా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకంలో తగు శ్రద్ధ తీసుకోవాలి. పిల్లల అలవాట్లు, వారి స్నేహాలపై దృష్టి సారించాలి. మితిమీరిన గారాబం మంచిది కాదు. స్థాయికి మించి ఏ పనీ చేయరాదు. కష్టార్జితం విలువ నేర్పాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలతో ప్రతీరోజూ కొంత సమయం గడపాలి. నైతిక, మానవ విలువలు నూరిపోయాలి. పుస్తక పఠనం అలవాటు చేయాలి. అవసరం మేరకు మాత్రమే నెట్, సెల్ ఫోన్ వాడే విధంగా చూడాలి. క్రీడలలో మంచి ప్రావీణ్యత చూపే విధంగా, మంచి భవిష్యత్తును నిర్మించుకునే విధంగా నేటి యువతను తయారు చేయటం మనందరి కర్తవ్యం.

- ఐ. ప్రసాదరావు

ధ్యానంలో మోడీ.. దేశం సంగతేంటి?

- గతంలో మోడీ అమెరికా పర్యటన సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్‌కు బాధ్యతలు
- ఇన్‌ఛార్జిని నియమించకపోవటం బాధ్యతారాహిత్యం
- ప్రధాని తీరుపై మాజీ ఉన్నతాధికారుల అసంతృప్తి

న్యూఢిల్లీ: ఏడు దశల లోక్‌సభ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. ఎన్నికల ప్రచారపర్వంలో తలమునకలైన బిజెపి, కాంగ్రెస్ సహా ప్రధాన పార్టీల నాయకులు ఇప్పుడు ఎవరి తోచిన విధంగా వారు ఉపశమనం పొందుతున్నారు. కన్యాకుమారిలోని వివేకానంద శిలా స్మారకం వద్ద "ధ్యానం చేయటానికి" వెళ్లిన ప్రధాని మోడీ నిర్ణయంపైనా చర్చనీయాంశంగా మారింది. ప్రధానిగా ఆయన బాధ్యతలు ఎవరు చూస్తారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

జూలై 6, 2022న జారీ చేసిన మంత్రి మండలి జాబితా ప్రకారం.. సీనియారిటీ పరంగా ప్రధాని తర్వాత, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముందు స్థానంలో ఉన్నారు. మోడీ ధ్యానం చేస్తున్నందున ఆయన తన విధులను నిర్వర్తించలేకపోతే, రాజ్‌నాథ్‌సింగ్ బాధ్యత వహించాలి. ఇప్పటి వరకూ మోడీ.. ఉప ప్రధానిగా ఎవరినీ నియమించలేదు. తన మొదటి దఫా పాలనలో 2014 సెప్టెంబరులో అమెరికాలో పర్యటించినప్పుడు.. నాటి హోం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను "అత్యవసర ప్రభుత్వ వ్యవహారాలను" నిర్వహించటానికి మోడీ అధికారికంగా నియమించారు. ఈ మేరకు ఒక నోట్ కూడా విడుదలైంది. మోడీ తన రెండు రోజుల (45 గంటల నిడివి) ధ్యానం కోసం బయలుదేరిన రోజు మే 30న ప్రధాన మంత్రి కార్యాలయం (పిఎంఒ) నుంచి ఎటువంటి పత్రికా ప్రకటనా వెలువడకపోవటం గమనార్హం. ప్రధాని బాధ్యతలు చూడటానికి ఇన్‌ఛార్జిగా ఎవరినీ నియమించకపోవటం పట్ల మాజీ ఉన్నతాధికారులు సైతం మోడీ తీరును తప్పుబడుతున్నారు.

మాజీ పిఎంఒ అధికారి మాట్లాడుతూ.. "ఆయన న్యూక్లియర్ కమాండ్‌కు ఏకైక అధిపతి కాబట్టి తాత్కాలిక ప్రధాని పేరును సూచించాలి. ఇన్‌ఛార్జిగా ఒకరిని నియమించకపోవటం చాలా బాధ్యతారాహిత్యం" అని అన్నారు. ఒక మాజీ క్యాబినెట్ సెక్రెటరీ మాట్లాడుతూ.. "పాకిస్తాన్‌తో తీవ్రమైన సరిహద్దు పరిస్థితి వంటి చాలా అత్యవసర పరిస్థితుల్లో ప్రధాని పూర్తిగా ధ్యానంలోకి వెళ్లారు. అలాంటి పరిస్థితుల్లో ఆయన తన ధ్యానం నుంచి మేల్కొనవలసి ఉంటుంది. అయితే సాధారణ విషయాలను ఆయన క్యాబినెట్, సీనియర్ మంత్రులు నిర్వహించగలరు" అని చెప్పారు. విదేశాంగశాఖ మాజీ కార్యదర్శి మాట్లాడుతూ.. "ఈ విషయంలో స్పష్టమైన సమాధానాలు లేవు. కానీ మూడు విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి. మొదటిది, ప్రభుత్వం బహుశా స్వయంగా నడుస్తున్నది. మధ్య మంత్రులు లేకుండా మెరుగైన పని చేస్తున్నది. అయితే, ప్రధాని నిర్ణయం కోసం పరిస్థితి ఏర్పడినప్పుడు, పిఎంఒ ఆయనకు అంతరాయం కలిగించాలా? వద్దా? అనే దానిపై నిర్ణయం తీసుకుంటుంది. ప్రధాని ఎప్పుడైనా పూర్తిగా అజ్ఞాతంలో ఉండే అవకాశం. ఇది సాధారణంగా జరగదు" అని చెప్పారు.

న్యూక్లియర్ ప్రోటోకాల్‌తో చాలా ప్రావీణ్యం ఉన్న ఒక సీనియర్ మాజీ అధికారి మాట్లాడుతూ.. "పీఎం లేదా కమాండ్ చైన్‌లో ఎవరైనా అసమర్థమైన లేదా చంపబడినా లేదా గైర్హాజరైనప్పుడు అణు వ్యవస్థ స్పష్టమైన అధికారం, వారసత్వం ఉంటుంది. రక్షణ విషయంలో కూడా ఇదే వర్తిస్తుంది. మిగిలిన, పౌర వస్తు గురించి, రాజ్యాంగ స్థానం గురించి కచ్చితంగా తెలియదు" అని చెప్పారు. పిఎంఒ మాజీ అధికారి ఒకరు మాట్లాడుతూ.. "సాంకేతికంగా, ఎవరూ బాధ్యత వహించాల్సిన అవసరం లేదు. ఆయన ధ్యానంలో ఉన్నాడు కానీ అసమర్థుడు కాదు. ఏ రకమైన మెడికల్ కోమాలో కూడా లేదు. ఇది స్వీయంగా విధించుకున్న ఐసోలేషన్. కాబట్టి, అత్యవసర పరిస్థితుల్లో ఉల్లంఘించవచ్చు. మన పాలనలో అనేక కార్యకలాపాలు జరుగుతూ ఏదైనా అనూహ్య పరిస్థితి ఉన్నది. కాబట్టి, మతపరమైన నిబంధనలను అధిగమిస్తూ ప్రధాని అప్రమత్తం చేయాలని ప్రోటోకాల్ డిమాండ్ చేస్తుంది" అని చెప్పారు.


కన్యాకుమారిలో ధ్యానం చేస్తున్న ప్రధాని మోడీ

2019 ఎన్నికల తర్వాత అలా..

2019లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసిన వెంటనే ప్రధాని మోడీ కేదార్‌నాథ్‌లోని రుద్ర ధ్యాన గుహలో "ధ్యానం" చేశారు. ఆ సమయంలో ఆయన ధ్యానంలో ఉన్న ఫొటోలు ప్రధాన స్రవంతి మీడియాతో పాటు సోషల్ మీడియాలోనూ విపరీతంగా ప్రచారానికి దారితీసింది. 17న సాధారణ ఎన్నికల చివరి రోజున ఆయన 17 గంటలు మాత్రమే ధ్యానంలో గడిపారు. ఇప్పుడు దాదాపు రెండ్రోజులు 45 గంటల పాటు కన్యాకుమారిలో ధ్యానంలో ఉంటున్నారు. ఎన్నికల కోడ్, సైలెంట్ పీరియడ్ అమలులో ఉన్నప్పటికీ మోడీ ధ్యానం కోసం వెళ్లటం, మీడియా ప్రచారం కల్పించటం పట్ల గతంలోనూ భారత ఎన్నికల సంఘం (ఇసిఐ)కు ఫిర్యాదులు అందాయి. ఈసారి కూడా కాంగ్రెస్ మోడీ ధ్యానం విషయంలో విపరీత ప్రచారంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అధికారికంగా ఫిర్యాదు చేసింది. అయినప్పటికీ, ఇసిఐ నుంచి ఎలాంటి స్పందనా లేకపోవటం గమనార్హం.

కన్యాకుమారిలో ధ్యానం దేనికి?

కన్యాకుమారిలో ధ్యానం చేయాలనే ప్రధాని నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. ఇక్కడున్న శిలకు.. స్వామి వివేకానంద జ్ఞానోదయం పొందిన శిలగా పేరున్నది. దీనికి వివేకానంద రాక్ అనేది పేరు. ఇది హిందూ మహాసముద్రం, అరేబియా సముద్రం, బంగాళాఖాతం సంగమం వద్ద కన్యాకుమారి వావతుట్ బీచ్ నుంచి 500 మీటర్ల దూరంలో ఉన్న ఒక చిన్న రాతి ద్వీపం. 1892లో, స్వామి వివేకానంద ధ్యానం చేయటానికి కన్యాకుమారి తీరం నుంచి రాతి ద్వీపానికి ఈదారు. ఆయన అక్కడ మూడు రోజులు పగలు, రాత్రి తపస్సు చేసి జ్ఞానోదయం పొందారని ఆయన శిష్యుల నమ్మకం.

ప్రచార స్టంట్

మోడీ ధ్యాన నిర్ణయం ప్రచారార్భాటం తప్పితే మరొకటి కాదని పలువురు విశ్లేషకులు అంటున్నారు. ముఖ్యంగా, దక్షిణాదిలో బిజెపికి బలం లేదని, తమిళనాడులో ఆయన పర్యటనలు ఎన్నికల ముందు నుంచి ఎక్కువగానే జరిగాయనీ, ఇక్కడ 'ఆధ్యాత్మిక' పేరుతో ప్రచారం కల్పించుకోవటమే మోడీ నిర్ణయంలో ఉన్న నిజ ఉద్దేశమని అంటున్నారు. ధ్యాన స్థలంగా వివేకానంద శిలా స్మారకాన్ని ఎంపిక చేయటం కూడా ప్రాముఖ్యతను సంతరించుకున్నది. 2024లోనే తమిళనాడులో ఏడు సార్లు పర్యటించిన మోడీ.. గత మూడేళ్లలో తన దక్షిణాది పర్యటనలలో మూడో వంతుకు పైగా ఇక్కడే జరిగిందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

ఐదు దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటకలలో.. 131 లోక్‌సభ సీట్లు (543 లోక్‌సభ స్థానాలకు గానూ) ఉన్నాయి. ఒక్క తమిళనాడు నుంచే అధికంగా 39 స్థానాలు ఉన్నాయి. దక్షిణాదిలో బిజెపి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని మోడీ మే 20న పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు.

నేడు చివరి దశ పోలింగ్

- 8 రాష్ట్రాల్లో 57 ఎంపి, ఒడిశాలో 42 ఎమ్మెల్యే స్థానాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక ఎన్నికల చివరి (ఏడో) దశ పోలింగ్‌కు సర్వంసిద్ధమైంది. దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 57 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఒడిశాలో 42 అసెంబ్లీ స్థానాలకు కూడా పోలింగ్ జరగనుంది. ఈ దశలో మొత్తం 10.06 కోట్ల ఓటర్లు తమ ఓటు హక్కును ఉపయోగించుకోనున్నారు. 1.09 లక్షల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. దేశవ్యాప్తంగా 172 మంది పరిశీలకులున్నారు. 2,707 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్, 2,799 మంది స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, 1,080 వీడియో సర్వేలెన్స్ టీమ్స్, 560 వీడియో వ్యూయింగ్ టీమ్స్ ఎన్నికల పనుల్లో ఉన్నాయి. ఇప్పటి వరకు ఆరు దశల్లో 28 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 486 లోక్‌సభ స్థానాలకు పోలింగు పూర్తయ్యింది.

రూ.1,100 కోట్లు సీజ్ : గత ఎన్నికలతో పోల్చితే 182 శాతం ఎక్కువ

ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి మే 30 వరకు దేశవ్యాప్తంగా ఐటి సోదాల్లో రూ.1,100 కోట్లను ఐటి (ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్) శాఖ సీజ్ చేసింది. భారీ మొత్తంలో బంగారాన్ని కూడా అధికారులు సీజ్ చేశారు. గత లోక్‌సభ (2019) ఎన్నికల్లో ఐటిశాఖ అధికారులు రూ.390 కోట్లు నగదును సీజ్ చేశారు. 2019 ఎన్నికలతో పోల్చితే ఈ ఏడాది 2024 ఎన్నికల్లో సీజ్ చేసిన నగదు విలువ దాదాపు 182 శాతం అధికమని అధికారులు చెప్పారు. నగదు, ఆభరణాల స్వాధీనంలో ఢిల్లీ, కర్ణాటక అగ్రస్థానంలో నిలిచాయి. ఒక్కో రాష్ట్రం రూ.200 కోట్లకుపైగా జప్తు చేసింది. రూ.150 కోట్లతో తమిళనాడు రెండో అత్యధిక జప్తు చేసిన రాష్ట్రంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా సహా పలు రాష్ట్రాల్లో కలిపి దాదాపు రూ.వంద కోట్ల వరకు అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

BEFORE THE HON'BLE COURT OF THE DISTRICT CONSUMER FORUM-II AT VISAKHAPATNAM
IA /24 IN CC/150/2022
Between:
K.N.S.Ravindra Babu, S/o. Mr.K. Trisulapani, H. No. 45-30-14, Bagya Lakshmi Nilayam, Jagannadhapuram, Akkayapalem, Visakhapatnam - 530016. **...Complainant**
And:
Radha Madhav Toyota or Leela Krishna Toyota, No. 4,151, NH-5, Prasadampadu, Currency Nagar: Vijayawada, AndhraPradesh - 521108 & Ors. **...Opposite parties**
NOTICE
Radha Madhav Toyota or Leela Krishna Toyota, No.4,151, NH-5, Prasadampadu, Currency Nagar, Vijaywada , AndhraPradesh-521108, **at**
OPPOSITE PARTY - 1
Complainant has filed consumer case against opposite party for recovery of a sum of **Rs.4,92,026/-** (Rupees Four lakhs Ninety two thousandTwenty Six Rupees only) together with subsequent interest and costs. Number of times the Honourable Forum ordered notice to you through forum and by registered post, in all the times notices were returned unserved. Therefore, you are hereby summoned to appear in the above named-forum and in the above numbered case on **07-06-2024. at 10.30 AM.** either in person or through a pleader duly instructed and participate in the case proceedings, as otherwise in your absence the matter will proceed with further.
H. HYNDHAVI, Advocate
Suite No. 200. Sree Vishnu Apartment, Road No. 01, Daspalla Hills, Visakhapatnam, AP - 530002.
Cell No. 9790104941.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ✦ DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా : 40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. సెల్ : 7625079119
Email: vijaywada@canfinhomes.com. CIN:L8511OKA1987LC008699

స్థిరాస్తి అమ్మకం కొరకు ప్రకటన
అనుబంధం IV-A రూల్ 9 (1) కి సంబంధించిన నిబంధనలను చూడండి (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9 (1) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా / ఛార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, విజయవాడ** బ్రాంచి వారిచే భౌతికంగా స్వాధీనత చేసుకోబడి **తేది. 26-06-2024**న **"ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా సరే"** అనే ప్రాతిపదికపై అమ్మకం జరుపబడును. **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారిచే **శ్రీ వక్కలగడ్డ పిచ్చేశ్వరరావు (ఋణగ్రహీత), శ్రీమతి నాగ మణి వక్కలగడ్డ** (సహా-ఋణగ్రహీత), తేది 31-05-2024 నాటికి చెల్లించవలసిన **బకాయి మొత్తము రూ. 30,46,708/- (అక్షరాలా ముప్పై లక్షల నలభై ఆరు వేల ఏడు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే)** వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతోసహా, **రిజర్వు ధర : రూ. 20,50,000/- (అక్షరాలా ఇరవై లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)** మరియు **ధరావత్తు సొమ్ము రూ. 2,05,000/- (అక్షరాలా రెండు లక్షల ఐదు వేల రూపాయలు మాత్రమే)**

స్థిరాస్తి వివరములు :

షెడ్యూల్ : కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామం & పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 87/2 వద్ద మొత్తం 387.2 చ॥గ॥ల విస్తీర్ణంలో స్థలం నందు నిర్మించిన శ్రీ లక్ష్మీ రెసిడెన్సీ నందు అవిభక్త వాటా 30.00 చ॥గ॥ల విస్తీర్ణంతో పాటు ప్లింత్ ఏరియా 750 చ॥అ॥లు, కామన్ ఏరియా 100 చ॥అ॥లు కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లతో గ్రౌండ్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. జి.ఎఫ్-2కి హద్దులు : **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** మాచిన కృష్ణమూర్తి గారి ఆస్తి, **పడమర :** కామన్ కారిడార్, **దక్షిణం :** ఈ ఫ్లాట్‌కి మరియు ఫ్లాట్ నెం. జి.ఎఫ్-1కి మధ్య జాయింట్ గోడ, **ఉత్తరం :** కన్నెగంటి హనుమంతరావు గారి ఆస్తి. **స్థలమునకు హద్దులు : తూర్పు :** మాచిన కృష్ణమూర్తి గారి ఆస్తి, **పడమర :** 30 అ॥ వెడల్పు పంచాయితీ బజారు, **దక్షిణం :** శ్రీ సాయి రెసిడెన్సీ, **ఉత్తరం :** కన్నెగంటి హనుమంతరావు గారి ఆస్తి. **Encumbrance Nil**
Property Co-Ordinates : 16.476883, 80.674866
అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్ : **(www.canfinhomes.com)** నందు ఇవ్వబడినవి. దయచేసి ఈ క్రింది లింక్‌ను దర్శించండి **http://www.canfinhomes.com/searchauction.aspx.**
తేది : 31-05-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ఉపాధి పనుల్లోనూ 'వెలివేత'

- దళిత మహిళ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి

ఉపాధి హామీ పనుల్లోనూ కులరక్కసి కాటేస్తోంది. తాము చెప్పినట్టు వారికి ఉపాధి పనుల నుండి కూడా వెలివేస్తున్నారు. దీనిని అడ్డుకోవాల్సిన అధికారయంత్రాంగం చూసీ చూడనట్లు ఊరుకుంటోంది. తిరుపతి జిల్లాలో చోటుచేసుకున్న ఈ సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పరమాలపల్లికి చెందిన దళితుడైన బాలరాజుకు గాయకుడిగా, అంబేద్కర్ వాదిగా స్థానికంగా గుర్తింపు ఉంది. గత ఏడాది అక్టోబర్‌లో గ్రామంలో జరిగిన తాంత్రిక పూజలను ఆయన అడ్డుకున్నారు. వాటిని నిర్వహిస్తున్న గ్రామ పెద్దలపై కేసులు పెట్టారు. దీంతో కక్ష కట్టిన స్థానిక పెత్తందారులు బాలరాజు కుటుంబాన్ని గ్రామం నుండి వెలి వేశారు. ఈ క్రమంలో ఊరు బయటే ఉంటూ బాలరాజు న్యాయపోరాటం చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం గ్రామంలో ఉపాధి హామీ పరులు ప్రారంభమైనాయి. ఆ పనుల కోసం బాలరాజు భార్య పద్మ వెళ్ళారు. అయితే, స్థానిక పెత్తందారుల ప్రోద్బలంతో ఉపాధి కూలీల్లోనే కొందరు ఆమెకు పని ఇవ్వడానికి వీలులేదని అడ్డుపడ్డారు. గ్రామం విధించిన రూ.లక్ష జరిమానా కట్టడంతోపాటు బహిరంగ క్షమాపణలు చెబితేనే తమతో కలిసి పనిచేసేందుకు ఒప్పుకుంటామని చెప్పారు. దీనికి పద్మ అంగీకరించకపోవడంతో ఉపాధి కూలీలు పనులు మానేసి ఇళ్లకు తిరిగి వెళ్లిపోయారు. అప్పటి నుంచి పనులను వాయిదా వేస్తూ వచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్ గురువారం తిరిగి ప్రారంభించారు. విషయం తెలుసుకున్న బాలరాజు భార్య పద్మ పనుల కోసం మళ్లీ వెళ్లారు. కూలీలు ఒప్పుకోకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై పద్మ అక్కడే నిద్ర మాత్రలుమింగి ఆత్మహత్యా ప్రయత్నం చేశారు. విషయం తెలిసి అక్కడకు చేరుకున్న ఆమె భర్త బాలరాజు 108 సాయంతో శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడ చికిత్స పొందుతున్నారు. జిల్లా కలెక్టర్, ఎస్‌పి స్పందించి తమకు న్యాయం చేయాలని బాలరాజు కోరారు.

'బర్డ్ ఫ్లూతో అప్రమత్తంగా వుండాలి'

న్యూఢిల్లీ : ఇళ్లలో పెంచుకునే పక్షులు, కోళ్ల వంటివి అసాధారణ రీతిలో మరణిస్తే అప్రమత్తతతో వెంటనే ఆ సమాచారాన్ని పశు సంవర్ధక శాఖ అధికారులతో పంచుకోవాల్సిందిగా కేంద్రం, రాష్ట్రాలను ఆదేశించింది. అటువంటపుడు అవియన్ ఇన్‌ఫ్లూయంజా (బర్డ్ ఫ్లూ వైరస్)కు రూపొందించిన జాతీయ కార్యాచరణ ప్రణాళికకు అనుగుణంగా ప్రజారోగ్య కార్యాచరణను చేపట్టడానికి వీలుంటుందని పేర్కొంది. జాతీయ వ్యాధి నియంత్రణా కేంద్రం (ఎన్‌సిడిసి), కేంద్ర పశు సంవర్ధక శాఖ కలిసి ఈ నెల 25న సంయుక్తంగా ఒక ప్రకటన జారీ చేశాయి. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ (నెల్లూరు), మహారాష్ట్ర (నాగ్‌పూర్), కేరళ (అలప్పూజ, కొట్టాయం, పతనంతిట్ట జిల్లాలు), జార్ఖండ్ (రాంచి) రాష్ట్రాల్లోని కోళ్లల్లో బర్డ్ ఫ్లూ వైరస్ పెచ్చరిల్లినట్లు వార్తలు వచ్చాయి.

గోప్యత ఎందుకు?

(మొదటిపేజీ తరువాయి)

ఆ జాబితా విడుదల చేసేలా ఒక అత్యున్నత అధికారి ద్వారా జిల్లా యంత్రాంగంపై ఒత్తిడి తెస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ ఆరోపణలపై కూడా అధికారయంత్రాంగం స్పందించకపోవడం గమనార్హం.

తాత్కాలిక లెక్కలే...

గ్రామాల వారీగా అసైన్డ్ భూమి సాగుదారులు ఎవరు? వారికి ఏ సంవత్సరంలో ప్రభుత్వం అప్పగించింది? 2003కు మునుపు ఇచ్చిన భూమి ఎంత? వాటిని అసైన్డ్ పట్టాదారులే సాగు చేస్తున్నారా? లేక వారి వారసులు సాగు చేస్తున్నారా? అప్పట్లో ఇచ్చిన భూమంతా వీరిచేతిలోనే ఉందా? లేక ఇతరులెవరైనా సాగు చేస్తున్నారా? అన్న అంశాలపై గత ఏడాది అక్టోబర్‌లో అధికారులు వివరాలు సేకరించారు. జిల్లాలో ఇప్పటి 55వేల నుంచి 60వేల ఎకరాలు వరకు అసైన్డ్ భూములు ఉన్నాయని, 2003 నాటి ముందు ఇచ్చిన భూములు 33,946 ఎకరాలు ఉన్నట్టు అప్పట్లో అధికారులు అంచనాగా చెప్పారు. సర్వే కొనసాగుతున్నందున ఈ సంఖ్య ఇంకా పెరగవచ్చని కూడా వెల్లడించారు. అయితే, ఆ సమాచారాన్ని వెల్లడించలేదు. రైతులకు వారికి సంక్రమించే హక్కుల గురించి వివరించలేదు. అన్ని వివరాలను గోప్యంగా ఉంచేశారు. జిల్లాలో అసైన్డ్ భూములను భారీ ఎత్తున పెద్దలు కబ్జా చేశారంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారయంత్రాంగాన్ని ప్రజాశక్తి కలిసినా దాటవేతే సమాధానంగా వచ్చింది. నాలుగైదు రోజులుగా ప్రయత్నిస్తున్నా అధికారుల వైఖరిలో మార్పు లేకపోవడం, సమాచాం ఇవ్వడానికి సిద్ధపడకపోవడం గమనార్హం.

మరిన్ని మండలాల్లోనూ ....

పూసపాటిరేగ, భోగాపురం మండలాలతోపాటు తాజాగా కొత్తవలస, వేపాడ, గంట్యాడ మండలాల్లోని అసైన్డ్ భూములను చేజిక్కించుకునేందుకు పెద్దలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. గంట్యాడ మండలం పెద మధుపాడ రెవెన్యూ పరిధిలో 150 ఎకరాల్లో 200 మంది దళితులు, ఇతర పేద సామాజికవర్గాలు సాగు చేస్తున్నారు. వీరిలో 150 మందికి పూర్వికుల పేరున పట్టాలు ఉన్నాయి. వీరంతా 30ఏళ్లగా సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వ ఆర్డినెన్స్‌తో తమ పేరున పట్టాలు అందుతాయని మిగతా వారంతా భావించారు. కానీ, అధికారులు ఈ భూమినిగానీ, ఇందులోని రైతులనుగానీ ప్రకటించలేదు. తాజాగా కొంతమంది స్థానికేతర పెత్తందారు కొనుగోలు చేసేందుకు వెళ్లినట్లు తెలిసింది. 'మీపేర్లు రికార్డులో లేవు. కానీ, మీరు మాకు అమ్మేస్తే మేము ఏదొకలాగా రిజిస్ట్రేషన్లు చేయించుకుంటాం.... ఆలోచించుకోండి... ఊరకే వస్తున్న డబ్బులను ఎందుకు వదులు కుంటారు?' అంటూ సదరు వ్యక్తులు దళితులను మభ్యపెట్టడానికి ప్రయత్నించారు.

అసైన్డు భూములపై సమగ్ర విచారణ జరపాలి : సిపిఎం డిమాండ్

జిల్లాలోని అసైన్డు భూముల క్రయ విక్రయాలపై ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ నిర్వహించి, వివరాలను బహిర్గతం చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'అధికారులు అసైన్డు భూములు, ఫ్రీ హోల్డ్ చేసిన భూముల వివరాలను వెల్లడించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారుల ఒత్తిడికి జిల్లా యంత్రాంగం లొంగిపోయిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారం పేదలను, దళితులను భూమి నుంచి దూరం చేస్తోంది.' అని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

చైనా, అమెరికా రక్షణ మంత్రుల భేటీ

- తైవాన్, దక్షిణ చైనా సముద్ర జలాలపై అమెరికా తీరును నిరసించిన చైనా

సింగపూర్ : చైనా, అమెరికా రక్షణ మంత్రులు డాంగ్ జన్, లాయిడ్ ఆస్టిన్ శుక్రవారం సింగపూర్‌లోని షాంగ్రిలా హోటల్‌లో సమావేశమయ్యారు. 2022 తర్వాత మొదటిసారిగా ముఖాముఖి జరిగిన ఈ సమావేశం సానుకూలంగా, ఆచరణాత్మకంగా, నిర్మాణాత్మకమైన రీతితో సాగిందని చైనా జాతీయ రక్షణ శాఖ ప్రతినిధి వూ కియాన్ విలేకర్లకు తెలిపారు. నేతల ద్వైపాక్షిక సమావేశం అనంతరం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడారు. సైనిక చీఫ్‌ల మధ్య మరింత సమాచార మార్పిడికి చైనా సిద్ధంగా వుందని చెప్పారు. వ్యూహాత్మక స్థాయిలో జరిగిన ఈ సమావేశం ముందుగా అనుకున్న షెడ్యూల్ కన్నా కాస్త ఎక్కువగా దాదాపు 75 నిముషాల పాటు సాగింది. ఇరు ప్రభుత్వాలకు సంబంధించిన పలు అంశాలపై నేతలు ఇరువురు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. ఇరు దేశాల సైనిక విభాగాల మధ్య సంబంధాలు, అలాగే తైవాన్ అంశంపై, దక్షిణ చైనా సముద్ర జలాలు, ఉక్రెయిన్ సంక్షోభం, పాలస్తీనా - ఇజ్రాయిల్ యుద్ధం అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తైవాన్ అంశంపై చైనా దృఢ వైఖరిని డాంగ్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.. తైవాన్ కొత్త ప్రాంతీయ నేత ఎన్నిక సందర్భంగా అమెరికా ఆయనకు అభినందనలు తెలియజేయడం, ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రతినిధి బృందాన్ని పంపడంపై చైనా తీవ్రంగా స్పందించింది. తైవాన్ అంశం పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని స్పష్టం చేసింది. బయటి వారెవరికీ అందులో జోక్యం చేసుకునే హక్కు లేదని పునరుద్ఘాటించింది. ఒకే చైనా సూత్రాన్ని, గతంలో చైనా - అమెరికా జారీ చేసిన సంయుక్త ప్రకటనలను అమెరికా ఉల్లంఘిస్తోందని పేర్కొంది. తద్వారా తైవాన్ వేర్పాటువాద శక్తులకు తప్పుడు సంకేతాలు పంపుతోందని పేర్కొంది. ఇప్పటివరకు చేసిన తప్పులను సరిదిద్దుకునేందుకు దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని అమెరికా పక్షానికి చైనా సూచించింది. తైవాన్ స్వాతంత్ర్యానికి మద్దతుగా ఎలాంటి సైనిక మార్గాలను ఉపయోగించవద్దని పేర్కొంది. ఇక దక్షిణ చైనా సముద్ర జలాలకు సంబంధించి చూసినట్లైతే, బయటి శక్తులు ఇస్తున్న మద్దతుతో ఫిలిప్పైన్స్ తానిచ్చిన హామీలనే ఉల్లంఘించిందని డాంగ్ పేర్కొన్నారు. ముఖ్యంగా సైనిక విన్యాసాల ముసుగులో ఫిలిప్పైన్స్ భూభాగంపై అమెరికా తన మధ్యంతర శ్రేణి క్షిపణి వ్యవస్థను మోహరించిందని అన్నారు. చైనా దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఇటువంటి కవ్వింపు చర్యలు కొనసాగించడాన్ని చైనా ఎంత మాత్రమూ సహించబోదని స్పష్టం చేశారు.

సెక్స్ కుంభకోణంలో ట్రంప్ దోషి

- జులై 11న శిక్ష ఖరారు
- న్యూయార్క్‌లోని మన్‌హటన్ కోర్టు తీర్పు

న్యూయార్క్ : అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సెక్స్ కుంభకోణంలో దోషిగా తేలాడు. ఎనిమిదేళ్ల క్రితం నాటి ఈ కేసుపై న్యూయార్క్‌లోని మన్‌హటన్ జ్యూరీ రెండు రోజుల విచారణ అనంతరం గురువారం ఏకగ్రీవంగా ఈ తీర్పు వెలువరించింది. ఆ సమయంలో కోర్టు వెలుపల ఉన్న జనం ట్రంప్ దోషి, దోషి, దోషి అంటూ బిగ్గరగా నినదించారు లైంగిక కుంభకోణానికి సంబంధించి ట్రంప్‌పై మోపిన 34 నేరాభియోగాలూ నిజమని కోర్టు నిర్ధారించింది. ముందుగా కుదుర్చుకున్న డీల్ ప్రకారం ఓ పోర్న్ స్టార్ (శృంగార తార) డేనియల్స్‌కు కొహెన్ ద్వారా లక్షా 50 వేల డాలర్లు చెల్లించాడని, 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికలను ప్రభావితం చేయడానికి చట్ట విరుద్ధంగా వ్యాపార రికార్డులను తారుమారు చేయడం వంటి నేరాలకు పాల్పడ్డాడని కోర్టు తెలిపింది. ఇందుకు సంబంధించి ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఫోన్ సంభాషణలు, క్యాన్సిల్ చెక్కులు, డీల్ కుదుర్చుకున్నప్పుడు జరిగిన సంభాషణల వీడియోలు అన్ని ఆధారాలు ఉండడంతో ట్రంప్ అడ్డంగా బుక్కయ్యారు. ఆయన పాల్పడిన ఈ నేరాలకు జులై 11న శిక్ష ఖరారు చేయనున్నట్లు మన్‌హటన్ కోర్టు న్యాయమూర్తులు తెలిపారు. న్యూయార్క్ చట్టం ప్రకారం ఈ నేరాలకు గాను ఆయనకు నాలుగేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశముంది. అయితే, న్యూయార్క్ రాష్ట్ర, ఫెడరల్ చట్టాల కింద గతంలో ఇటువంటి కేసుల్లో ఇచ్చిన తీర్పులను బట్టి కూడా శిక్ష పరిమాణాన్ని నిర్ణయించవచ్చు. జులై 15న అంటే న్యూయార్క్ సుప్రీం కోర్టు శిక్ష ఖరారు చేసిన నాలుగు రోజుల తరువాత . డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరపు అభ్యర్థిగా లాంఛనంగా నామినేట్ చేసే కార్యక్రమం మిల్వాంకెలో జరగనుంది. ట్రంప్ సెక్స్ భాగోతంపై అమెరికన్ పౌరుడొకరు ఇలా వ్యాఖ్యానించారు. దేశ చరిత్రలోనే మొదటి సారి ఓ క్రిమినల్ వైట్‌హౌస్‌లో ప్రవేశించేందుకు యత్నిస్తున్నాడని అన్నారు.. సెక్స్ కుంభకోణంలో అమెరికా ప్రస్తుత, లేదా మాజీ అధ్యక్షులొకరు ఇలా దోషిగా పట్టుబడడం ఆ దేశ చరిత్రలో ఇదే మొదటిసారి.. ట్రంప్ పచ్చి అబద్ధాల కోరు, శ్వేతజాతి దురహంకారి, స్త్రీ ద్వేషి. అయితే మితవాద మీడియా దీనికి భిన్నమైన వాణిని వినిపిస్తున్నది. ట్రంప్ అమెరికన్లను మోసగించే నేరస్తుడేమీ కాదని, పైగా బాధితుడు అని నమ్మించే యత్నం చేస్తున్నాయి. బైడెన్ కుట్రకు ఆయన బాధితుడని రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులు వాదిస్తున్నారు. కోర్టు తీర్పుపై ట్రంప్ స్పందిస్తూ ఇది అవమానకరమైన తీర్పు అని విమర్శించాడు. దీనిపై ఉన్నత న్యాయస్థానంలో అప్పీలు చేస్తానని చెప్పాడు. అధ్యక్షుడు బైడెన్ మాట్లాడుతూ, చట్టానికి ఎవరూ అతీతులు కాదని అన్నారు.

ట్రంప్‌కు ఓటేసే ఛాన్స్ ఉందా?

అమెరికా రాజ్యాంగం ప్రకారం ... ఏదైనా కేసులో దోషిగా తేలిన వ్యక్తి దేశాధ్యక్ష ఎన్నికల్లో పాల్గొనేందుకు ఎలాంటి ఆటంకం లేదు. ఒకవేళ ట్రంప్‌కు శిక్ష పడితే, ఆ సమయంలో ఆయన ఓటు వేయవచ్చా? లేదా? అన్న అంశంపై స్పష్టత లేదు. ఫ్లోరిడా నివాసి అయిన ట్రంప్‌కు అక్కడే ఓటు ఉన్నది. ఒకవేళ ఎన్నికలు జరిగే లోపు ఆయన శిక్ష కాలం ముగిస్తే, అప్పుడు ట్రంప్‌కు ఓటు వేసే ఛాన్సు ఉంటుంది.

నియంతృత్వం నుంచి రక్షించేందుకే !

- కేజ్రీవాల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నియంతృత్వం నుంచి దేశాన్ని రక్షించడానికే జైలుకు వెళ్తున్నానని, అందుకు గర్వపడుతున్నానని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన 21 రోజుల మధ్యంతర బెయిల్ గడువు శనివారంతో ముగియనున్న నేపథ్యంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు."నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుంది. ధర్మాసనం ఇచ్చిన బెయిల్ గడువు నేటితో ముగిసిపోతుంది. తిరిగి పోలీసులకు లొంగిపోతున్నా. ఈసారి నన్ను ఎన్ని రోజులు జైల్లో ఉంచుతారో తెలీదు. నన్ను మాట్లాడనివ్వకుండా భయపెట్టడానికి అనేక విధాలుగా ప్రయత్నించారు. నేను జైలులో ఉన్నప్పుడు నాకు మందులు, ఇన్సులిన్ ఇంజక్షన్ ఇవ్వలేదు. ఢిల్లీ ప్రజలు సంతోషంగా ఉంటే కేజ్రీవాల్ సంతోషంగా ఉంటాడు. నేను మీ మధ్య లేకపోయినా మహిళలకు ప్రతి నెలా వెయ్యి రూపాయలు అందించే పథకం సహా సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయి" అని కేజ్రీవాల్ చెప్పారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంటినుంచి బయల్దేరి వెళ్లి తీహార్ జైలులో లొంగిపోనున్నట్లు తెలిపారు.

ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్
IKF FINANCE
హెడ్ ఆఫీసు: 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010.
బ్యాంక్ ఇమెయిల్ ఐడి: auctions@ikffinapp.com, ఫోన్ నం.: 0866-2474633/644.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
అనుబంధం-4-ఎ (రూల్ 6(2) & 8(6)కు నియమాలను చూడండి)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు **ది ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తాకట్టు/చార్జ్‌చేయబడినవి, ఏదైతే, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచేత భౌతికంగా స్వాధీనంచేసుకోబడినవి. పట్టికలో పేర్కొన్నట్లుగా రుణగ్రహీతలు& హామీదారుల నుండి ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు మిగతా బకాయిలను రికవరీచేయుట కొరకు వాటిని ఇ-వేలంలో **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతాయి. రుణగ్రహీతలు మరియు హామీదారులు, బకాయి మొత్తాలు, స్థిరాస్తి సంక్షిప్త వివరణ మరియు దానిపై తెలిసిన రుణభారాలు, స్వాధీనం రకం, రిజర్వుధర మరియు ధరావత్తు డిపాజిట్ మరియు వేలం సమయం యొక్క వివరాలు కూడా దిగువ ఇవ్వబడినవి:

రుణగ్రహీతలు/సహా-రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారు పేరు: **(1) ఎ.పి. స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్- మ్యూచువల్లి ఏయిడెడ్ కొ-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, రిజిస్టర్డు నం. ఎఎంసి/కెఎన్ఎ/డిసిఒ/2016/122,** ప్రతినిధియైన దీని **చైర్మన్/ ప్రెసిడెంట్: అద్దాల సుబ్బరాజు, (2) ది సెక్రటరీ,** ఎ.పి.స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్- మ్యూచువల్లి ఎడిడెడ్ కొ-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటి లిమిటెడ్. ఇరువురి నివాసం: డోర్ నం. 54-16-3/3, ప్లాట్ నం.48, రోడ్ నం.3, లోయొలా గార్డెన్స్ కాలనీ, లోయొలా డిగ్రీ కాలేజి ఎదురుగా, విజయవాడ-520008. **(3) అద్దాల సుబ్బ రాజు, తండ్రి రాణి సత్యనారాయణ రాజు,** డోర్ నం. 16-2-227/212, సర్దార్ పటేల్ నగర్, తిరుమలగిరి, హైదరాబాద్, తెలంగాణ-500085. **(4) నాదేండ్ల విశ్వనాథ్ నాయుడు తండ్రి ఎన్. లక్ష్మయ్య నాయుడు,** డోర్ నం. 9-17/ఎ, చినగోర్పాడు, గోర్పాడు, పెద్దగోర్పాడు, చిత్తూరు, ఆం.ప్ర.-517112.
సహా-రుణగ్రహీతలు/హామీదారులు: **వి. నరసింహా రావు వండవాసు, తండ్రి పూర్ణ చంద్ర రావు వండవాసు,** డోర్ నం. 1-5-15/3, ప్రశాంత్ నగర్ కాలనీ, పాత అల్వాల్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500010.
పూర్తి బకాయి: **20.03.2024** నాటికి **రూ.8,82,35,035/- (రూపాయలు ఎనిమిది కోట్ల ఎనభై రెండు లక్షల ముప్పై ఐదు వేల ముప్పై ఐదు మాత్రమే),** తదుపరి వడ్డీతోపాటు. **1) ఎల్ఎన్-211130, 2) ఎల్ఎన్-221160, 3) ఎల్ఎన్-231207.**
స్వాధీనతా స్థితి (నిర్మాణాత్మక/భౌతికం): **భౌతికం స్వాధీనం-29.05.2023.**

ఆస్తుల వివరణ

ఐటెం నం.1: ఇబ్రహీంపట్నం పరిధుల్లో కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామపంచాయతి, నావెపోతవరం గ్రామం, ఇంజినీరింగ్ కాలేజి రోడ్ వద్దగల 4180.8చ.గ.ల విస్తీర్ణంతో ఆర్.ఎస్.నం.3/5B, 4/1A, 4/1B, 4/2A(P), 4/2B(P), 4,5 6(P)5/3(P), 6/7, 6/12(P),10/1, 5, 5/14/1A, 5/1B, 5/2, 15/1A, 15/1B, 15/1C, 15/2A, 15/2B, 15/2C, 16/1(P), 20/1B2, 20/1B3, 20/2A, 20/2B(P), 21/1, 21/2, 21/3, 21/4, 21/5, 21/6, 21/7, 23/1(P), 23/2, 28/1, 28/2, 28/3, 28/4, 29/1A, 29/1B, 29/2, 30, 3, 6/8 AND 62(P) .**"శ్రీహరిపురం గవర్నమెంట్ ఎంప్లాయీస్ కాలనీ"** లో ఆమోదిత లేఔట్ ప్లాన్ ఎంఎయు61-డిపిఓవిఐజె(ఎల్ఎడి)/3/2019, ప్లాట్ నం.1 యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: డోర్ నం.4-163/ఎ దగ్గర, **తూర్పు:** 40'-0" వెడల్పు లేఔట్ రోడ్, **దక్షిణం:** వ్యవసాయ భూమి, **పడమర:** 60'.0" వెడల్పు డొంక రోడ్, **ఉత్తరం:** 80'.0" వెడల్పు రోడ్డు, సిబిఆర్ స్పోర్ట్స్ అకాడెమి ప్రక్కన.

ఐటెం నం.2: ఇబ్రహీంపట్నం పరిధుల్లో కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామపంచాయతి, నావెపోతవరం గ్రామం, ఇంజినీరింగ్ కాలేజి రోడ్ వద్దగల 2446.31చ.గ.ల విస్తీర్ణంతో ఆర్.ఎస్.నం.3/5B, 4/1A, 4/1B, 4/2A(P), 4/2B(P), 4,5 6(P)5/3(P), 6/7, 6/12(P),10/1, 5, 5/14/1A, 5/1B, 5/2, 15/1A, 15/1B, 15/1C, 15/2A, 15/2B, 15/2C, 16/1(P), 20/1B2, 20/1B3, 20/2A, 20/2B(P), 21/1, 21/2, 21/3, 21/4, 21/5, 21/6, 21/7, 23/1(P), 23/2, 28/1, 28/2, 28/3, 28/4, 29/1A, 29/1B, 29/2, 30, 6/8, AND 62(P) .**"శ్రీహరిపురం గవర్నమెంట్ ఎంప్లాయీస్ కాలనీ"** లో ఆమోదిత లేఔట్ ప్లాన్ ఎంఎయు62-డిపిఓవిఐజె(ఎల్ఎడి)/3/2019, ప్లాట్ నం.757 యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: డోర్ నం.4-163/ఎ దగ్గర, **తూర్పు:** 60'-0" వెడల్పు లేఔట్ రోడ్, **దక్షిణం:** 80'-0" వెడల్పు లేఔట్ రోడ్, **పడమర:** సిబిఆర్ స్పోర్ట్స్ అకాడెమి, **ఉత్తరం:** ప్రతిపాదిత పార్కు సైటు.

ఐటెం నం.3: ఇబ్రహీంపట్నం పరిధుల్లో కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామపంచాయతి, నావెపోతవరం గ్రామం, ఇంజినీరింగ్ కాలేజి రోడ్ వద్దగల 5623.57చ.గ.లకుగాను 5082.57చ.గ.ల విస్తీర్ణంతో ఆర్.ఎస్.నం.3/5B, 4/1A, 4/1 B, 4/2A(P), 4/2B(P), 4,5 6(P)5/3(P), 6/7, 6/12(P),10/1, 5, 5/14/1A, 5/1B, 5/2, 15/1A, 15/1B, 15/1C, 15/2A, 15/2B, 15/2C, 16/1(P), 20/1B2, 20/1B3, 20/2A, 20/2B(P), 21/1, 21/2, 21/3, 21/4, 21/5, 21/6, 21/7, 23/1(P), 23/2, 28/1, 28/2, 28/3, 28/4, 29/1A, 29/1 B, 29/2, 30, 6/8AND 62(P).**"శ్రీహరిపురం గవర్నమెంట్ ఎంప్లాయీస్ కాలనీ"** లో ఆమోదిత లేఔట్ ప్లాన్ ఎంఎయు62-డిపిఓవిఐజె(ఎల్ఎడి)/3/2019, ప్లాట్ నం.257 యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: డోర్ నం.4-163/ఎ దగ్గర, **తూర్పు:** ప్లాట్ నం.257 యొక్క భాగం మరియు ఇతరు ల్యాండ్, **దక్షిణం:** వ్యవసాయ భూమి, **పడమర:** పుప్పల వేంకటేశ్వర్లు ఆస్తి, **ఉత్తరం:** పుప్పల వేంకటేశ్వర్లు ఆస్తి.

ఐటెం నం.4: ఇబ్రహీంపట్నం పరిధుల్లో కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామపంచాయతి, నావెపోతవరం గ్రామం, ఇంజినీరింగ్ కాలేజి రోడ్ వద్దగల 5623.57చ.గ.లకుగాను 541చ.గ.ల విస్తీర్ణంతో ఆర్.ఎస్.నం.3/5B, 4/1A, 4/1B, 4/2A(P), 4/2B(P), 4,5 6(P)5/3(P), 6/7, 6/12(P), 10/1, 5, 5/14/1A, 5/1B, 5/2, 15/1A, 15/1B, 15/1C, 15/2A, 15/2B, 15/2C, 16/1(P), 20/1B2, 20/1B3, 20/2A, 20/2B(P), 21/1, 21/2, 21/3, 21/4, 21/5, 21/6, 21/7, 23/1(P), 23/2, 28/1, 28/2, 28/3, 28/4, 29/1A, 29/1B, 29/2, 30, 6/8 AND 62(P).**"శ్రీహరిపురం గవర్నమెంట్ ఎంప్లాయీస్ కాలనీ"** లో ఆమోదిత లేఔట్ ప్లాన్ ఎంఎయు62-డిపిఓవిఐజె(ఎల్ఎడి)/3/2019, ప్లాట్ నం.257 యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: డోర్ నం.4-163/ఎ తో, **తూర్పు:** 40'-0"వెడల్పు లేఔట్ రోడ్, **దక్షిణం:** వ్యవసాయ భూమి, **పడమర:** ప్లాట్ నం.257 యొక్క పార్ట్ మరియు పుప్పల వేంకటేశ్వర్లు ఆస్తి, **ఉత్తరం:** 40'-0"వెడల్పు లేఔట్ రోడ్.

రిజర్వు ధర ఐటెం నం. 1 : Rs. 2,09,04,000/- ఐటెం నం. 2 : Rs.1,22,31,550/- ఐటెం నం. 3 & 4: Rs.2,81,17,850/-	**ధరావత్తు (ఇఎండి):** ఐటెం నం. 1: Rs. 20,90,400/- ఐటెం నం. 2 : Rs. 12,23,155/- ఐటెం నం. 3 & 4 : Rs. 28,11,785/-
బిడ్ పెంపుదల రూ.25,000/-	ధరావత్తు డిపాజిట్ తేది: 15.06.2024న లేదా ముందుగా
వేలం తేది: ఐటెం నం.1 నుండి 4: 17.06.2024	**వేలం సమయాలు:** ఐటెం నం.1- సమయం ఉ॥11.00గం.ల నుండి ఉ॥ 11.30గం.ల వరకు ఐటెం నం.2- సమయం మ॥ 12.00గం.ల నుండి మ॥ 12.30గం.ల వరకు ఐటెం నం.3&4- సమయం మ॥ 1.00గం.ల నుండి మ॥ 1.30గం.ల వరకు
తెలిసిన రుణభారాలు: తెలియదు	లింకు https://www.bankeauctions.com.ను పరిశీలించండి

ధరావత్తు డిపాజిట్ వివరాలు (ధరావత్తు) వివరాలు: ఇందు దిగువ పేర్కొన్న ఖాతా వివరాలకు ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి రూపేనా ధరావత్తు మొత్తాన్ని డిపాజిట్‌చేయవలెను: **ఖాతా నం.: 11520200015059, ఐఎఫ్ఎస్‌సి: ఎఫ్‌డిఆర్ఎల్0001152, బ్యాంకు పేరు: ది ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి: గవర్నర్‌పేట్, విజయవాడ-520 002 నం. ఎల్ఐఇఎన్ ఖాతా (ఆఫీసు ఖాతా)**
సంప్రదించాల్సిన వ్యక్తి మరియు పరిశీలన తేది: శ్రీ డి. శ్రీనివాస రావు, మొబైల్ నం.9866509585. ఏదేని పని దినమున 03.06.2024 నుండి 08.06.2024 వరకు ఉ॥ 11.00గం.ల నుండి సా॥ 4.00గం.ల మధ్య.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్** వెబ్‌సైట్ లో ఇవ్వబడిన లింకు. http://auctions@lkffinapp.com.ను పరిశీలించండి.
తేది: 31.05.2024, ప్రదేశం: విజయవాడ. **సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్.**

ఓరుగల్లు కోట చూశాం..

హాయ్ ఫ్రెండ్స్!

నా పేరు ఎం. గగన్ నాగ్. 7వ తరగతి చదువుతున్నాను. మా తమ్ముడి పేరు హేమంత్. ఇటీవల మా అమ్మా, నాన్నలతో కలిసి మేము వరంగల్ వెళ్ళాము. 7వ తరగతి సోషల్‌బుక్‌లో కాకతీయుల గురించి ఓ పాఠం ఉంది. ఈ పాఠాన్ని మా టీచర్ బాగా చెప్పారు. దీనితో నాకు వరంగల్ చూడాలనిపించింది. ఈ విషయాన్ని అమ్మానాన్నకి చెప్పాను. వారు మమ్మల్ని వరంగల్ తీసుకెళ్లారు.

వరంగల్‌లో మేము వేయి స్తంభాల గుడి, ఓరుగల్లు కోట, ఖుష్ మహల్, భద్ర కాళీ దేవాలయం చూసాం. ఇందులో వేయి స్తంభాల గుడి చాలా బావుంది. ఈ దేవాలయానికి ఇటీవల మరమ్మతులు చేశారు. అదే విధంగా ఓరుగల్లు కోటలో కాకతీయ కళా తోరణాలు ఉన్నాయి. అనేక అందమైన శిల్పాలు కూడా ఉన్నాయి. కాకతీయులు తవ్వించిన అనేక చెరువులు వరంగల్ చుట్టుపక్కల ఉన్నాయి. కోట పక్కనే ఏకశిల పిల్లల పార్క్ ఉంది. దాని పక్కనే ఓ చెరువు కూడా ఉంది. అందులో బోటింగ్ సౌకర్యం కూడా ఉంది. నేను వరంగల్‌ను ప్రత్యక్షంగా చూడటం వల్ల, మా టీచర్ చెప్పిన పాఠం నాకు ఎప్పటికీ గుర్తు ఉంటుంది.

ఫ్రెండ్స్! మీరు కూడా వరంగల్ తప్పకుండా చూడండి.

- ఎం. గగన్ నాగ్,
తిరువూరు.

టి.వివేక వర్ధిని,
9వ తరగతి,
భాష్యం స్కూలు,
పశ్చిమ గోదావరి జిల్లా.

పి.మిస్బా,
7వ తరగతి ,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
యాదమరి,
చిత్తూరు జిల్లా.

బాలల్లారా! పాపల్లారా!

బాలల్లారా! పాపల్లారా!
భావితరానికి పౌరుల్లారా!
అందరం ఒకటై కలిసుందాం
ఆటా పాటా ఆడుకుందాం

చక్కగా చదువులు
చదువుకుందాం
విజ్ఞాన విలువలు
పెంపొందించుకుందాం

మనమంతా ఒక్కటే
బాలలంతా ఒక్కటే
బాలల్లారా! పాపల్లారా!
భావితరానికి పౌరుల్లారా!

తల్లిదండ్రుల మాట నిలబెట్టాలి
గురువులను గౌరవించాలి
మంచి పేరు తెచ్చుకోవాలి
సేవాభావం అలవర్చుకోవాలి

- ఎల్. ప్రఫుల్ల చంద్ర,
63005 46700.

గమనిక

వేసవి సెలవుల్లో పిల్లలకు తోడుగా ప్రతిరోజూ 'వేసవి విడిది' ముస్తాబై వస్తోంది. విద్యార్థినీ విద్యార్థుల రచనలను ఆహ్వానిస్తోంది. కథలు, కవితలు, బొమ్మలు, సెలవుల్లో మీ అనుభవాలు, ప్రయాణ విశేషాలు, ఇతరత్రా కబుర్లు మెయిల్‌కి లేదా
వాట్సాప్ నెం : 8332925496కి పంపండి.
మెయిల్ ఐడీ : chinnaarips@gmail.com
- ఎడిటర్

చైతన్య కిరణాలు..

'కాలేజీ క్యాంపస్‌లు ఇంజినీర్లు, డాక్టర్లు, లాయర్లు, ఉపాధ్యాయులను తయారు చేయగలిగితే, మంచి రాజకీయ నాయకులను ఎందుకు తయారు చేయకూడదు? వ్యవస్థను మార్చడమే మా లక్ష్యం' అని ఎయిర్ కండిషన్ లేని పార్టీ ఆఫీసులో ఓ చిన్న గదిలో కూర్చొన్న ప్రతీక్ ఉర్ రెహ్మాన్ తన పిడికిలి బిగించి మాట్లాడుతున్నాడు. దక్షిణ బెంగాల్ డైమండ్ హార్బర్ నియోజకవర్గంలో సిపిఎం బలపర్చిన అభ్యర్థి అతడు. కొంత కాలంగా పార్టీ బలహీనపడడం గురించి కూడా ఆ యువకుడు మాట్లాడాడు. 'సున్నా ఎప్పటికీ సాపేక్షమే. ఇది ప్రారంభం అని మేము నమ్ముతాం. ఇక్కడ నిస్సహాయతకు చోటు లేదు. సరికొత్త ప్రారంభమనే వాస్తవానికి మేము ఎప్పుడూ ప్రేరేపించబడుతూనే ఉంటాం' అంటున్న ప్రతీక్ ప్రచారంలో భాగంగా రోడ్డుపై కొన్ని కిలోమీటర్ల దూరం కాలినడకన ప్రయాణించారు. ఎదురైన ప్రతి ఒక్కరినీ పలకరించడం, కరచాలనం చేస్తూ వడివడిగా ముందుకు కదిలారు. దారిలో కొన్ని సమూహాలు పూలదండలతో సాదర స్వాగతాలు పలికాయి. ప్రచారం ముగించుకుని పార్టీ కార్యాలయంలోకి ప్రవేశిస్తున్నప్పుడు గుంపులో నుండి వచ్చిన ఓ యువకుడు కరచాలనం చేసి గ్లూకోజ్ కలిపిన నీళ్ల సీసా అందించాడు. ఇంకో నాలుగడుగులు వేశాక, మరో అభిమాని, తన గుప్పెట్లో ఉన్న నోట్లను రెహమాన్ జేబులో కుక్కాడు. 'పార్టీ ఫండ్‌గా వాడుకో.. బెస్ట్ ఆఫ్ లక్' అని అతనికి వినిపించేలా చెప్పాడు. ప్రతీక్ ఈ ఎన్నికల్లో టిఎంసి అభ్యర్థి, మమతాబెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి వ్యతిరేకంగా బరిలో దిగారు.

2021 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో మీనాక్షి ముఖర్జీ, సృజన్ భట్టాచార్య, దీప్సితాధర్, ప్రతీక్ ఉర్ రెహమాన్, ఓషి ముఖర్జీ, సయాన్ బెనర్జీ, కలతన్ దాస్ గుప్తా, సోనామణి వంటి యువ నాయకులు ఎంతో నిబద్ధతతో వామపక్ష అభ్యర్థులుగా పోటీ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లోనూ ఈ యువ నాయకుల్లో పలువురు సిపిఎం తరపున తృణమూల్, బిజెపి అభ్యర్థులను ఢీకొడుతున్నారు. నిరాడంబర ప్రచారంతో ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు.

శ్రీజన్ భట్టాచార్య

కలకత్తా దక్షిణ ప్రాంతమైన నక్తలకి 20 కిలోమీటర్ల దూరంలోని జాదవపూర్ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థిగా నిలబడ్డారు శ్రీజన్ భట్టాచార్య. నిరడంబరానికి మారుపేరుగా నిలిచే సిపిఎం నాయకత్వాన్ని పుణికిపుచ్చుకున్న ఈ యువ నాయకత్వం కూడా వారి బాటలోనే నడుస్తోంది. ప్రచారంలో పాల్గొన్న శ్రీజన్ విరామ సమయంలో రోడ్డు పక్కనే ఉన్న చిన్న హోటల్‌లో భోజనం చేశారు. 'మా పార్టీ పునర్వైభవం పొందుతోంది. అత్యధిక సంఖ్యలో ఉన్న యువతకు మేం ప్రతినిధులుగా నిలబడ్డాం. కోట్ల మంది కలలకు మేం ప్రతిరూపంగా కనిపిస్తున్నాం. మున్ముందు మరింత మంది యువ నాయకులను పార్టీలో చూస్తాం. ఇప్పటికే మేము కొన్ని ఫలితాలను అంచనా వేశాం. ప్రస్తుత ఎన్నికల్లో ఏం జరుగుతుందో చూడాలి. అయితే వామపక్షాల పట్ల ప్రజల్లో సానుకూల అవగాహన ఏర్పడిందని గట్టిగా చెప్పగలను' అంటున్న శ్రీజన్ ... టిఎంసి అభ్యర్థి సయోని ఘోష్, బిజెపి అభ్యర్థి అనిర్బన్ గంగొలితో తలపడుతున్నారు.

దీప్సిత ధర్

జాదవ్‌పూర్ నుండి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీరామ్‌పూర్‌లో దీప్సిత ధర్ ర్యాలీ నిర్వహిస్తున్నారు. జెఎన్‌యులో భూగోళశాస్త్రంలో పిహెచ్‌డి చేసిన దీప్సిత ఈ ఎన్నికల్లో సిపిఎం తరపున అభ్యర్థిగా నిలబడ్డారు. దంకుని రైల్వే స్టేషన్ సమీపంలో ఉదయం 9 గంటలకు సిపిఎం ఏరియా కమిటీ కార్యాలయం వందలాది మంది సిపిఎం కార్యకర్తలతో నిండి పోయింది. ఎర్ర జెండాలతో, బ్యానర్లతో అలంకరించిన కొన్ని ఈ రిక్షాలు ఆ మార్గంలో రోడ్డుకు ఇరువైపులా నిలబడి ఉన్నాయి. ప్రచారానికి సిద్ధమవుతున్న దీప్సితా పార్టీ కార్యాలయంలోని ఓ చిన్న గదిలో కూర్చొని రాజకీయాలపై అనర్గళంగా మాట్లాడారు.

'మా పార్టీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మాత్రమే పనిచేయదు. విద్యార్థుల సమస్యలు, విద్యాహక్కుల సాధన, అనేక ఇతర సమస్యల కోసం మేం, నిత్యం ప్రజా ఉద్యమాల్లో ఉంటాం. కోవిడ్ లాక్‌డౌన్ కాలంలో కూడా క్యాంటీన్లు నిర్వహిస్తూ రోడ్డు పైనే గడిపాం. బాధిత ప్రజలకు సాయం చేశాం. ప్రజలతో మమేకమవ్వడమే ఎజెండాగా మేము పనిచేస్తాం. ఈ సామాజిక కార్యకలాపాలు భవిష్యత్తు పార్టీ పునర్నిర్మాణంలో ఎంతో దోహదపడతాయి' అని దీప్సిత చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో ఆమె టిఎంసి మాజీ ఎంపీ కల్యాణ్ బెనర్జీకి, బిజెపి అభ్యర్థి కబీర్ శంకర్ బోస్‌కి వ్యతిరేకంగా బరిలో నిలిచారు.

దీప్సితాధర్
శ్రీజన్ భట్టాచార్య
ప్రతీక్ ఉర్ రెహమాన్

దాడులు నిత్యకృత్యం..

సిపిఎం బలపర్చిన ఈ యువ నాయకత్వం ఎన్నికల్లో ప్రాణాలకు తెగించి మరీ పోరాడుతున్నారు. ప్రతిసారీ వారిపై దాడులు నిత్యకృత్యం. ప్రత్యర్థులు ఒక్కోసారి ప్రాణాపాయానికి తెగబడుతున్నారు. అయినా ఎక్కడా బెదరకుండా మళ్లీ మళ్లీ పోటీలో నిలబడి తమ సత్తా చూపుతున్నారు ఈ యువ నాయకత్వం. ప్రతీక్ నిలబడిన డైమండ్ హార్బర్ నియోజకవర్గంలోనైతే అడుగడుగునా ప్రచారానికి ఆటంకం కలిగించారు. పేరు, ఎన్నికల గుర్తు ఉన్న వందలాది పోస్టర్లు, బ్యానర్లు చింపివేశారు. గోడల మీద రాసిన నినాదాలను కూడా చెరిపేశారు. పైగా ఈ నియోజకవర్గంలో గణనీయమైన ఓటు బ్యాంకు వున్న ప్రాంతాల్లో వందలాది మంది ఓట్లు తీసివేశారు. ఓటింగ్ లిస్ట్‌లో పేర్లు ఉన్నా బూత్‌లోకి అనుమతులు ఇవ్వడం లేదు. ఇంటి నుండి బయటికి రాకుండా కాపలా కాసే బృందాలు కూడా గ్రామాల్లో పహారా కాస్తున్నాయి. ఇన్ని ప్రతికూలతల్లో ప్రాణాలకు తెగించి మరీ ఈ యువనేతలు పోరాడుతున్నారు.

2021లో శ్రీజన్ భట్టాచార్య, ప్రతీక్ ఉర్ రెహ్మాన్‌తో ప్రారంభమైన సిపిఎం యువ నాయకత్వం ప్రస్తుత ఎన్నికల్లో మరింత సంఖ్యను పెంచుకుని ముందుకు సాగుతోంది. బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రచారానికి వెళ్లిన ప్రతిసారీ, 'జీతే ఆయే' (విజయవంతంగా తిరిగి రండి) అన్న నినాదాలతో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు నిండిపోతున్నాయి. ఈ చైతన్యం వాడవాడలా రావాలి.

ఆగస్టు 15న పుష్ప - 2

అదే రోజు రఘుతాత కూడా విడుదల

అల్లు అర్జున్ నటించిన చిత్రం పుష్ప-2. ఆగస్టు 15న ఈ సినిమాను విడుదల చేస్తామని చిత్ర యూనిట్ ప్రకటించింది. కీర్తి సురేష్ నటిస్తున్న తాజా చిత్రం 'రఘు తాత' సుమన్ కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. హోంబలే ఫిల్మ్స్ నిర్మిస్తున్న తొలి తమిళ చిత్రమిది. ఈ సినిమా నుంచి టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. 'మహానటి' చిత్రానికి గాను కీర్తి సురేష్ నేషనల్ అవార్డు అందుకుంటే.. అల్లు అర్జున్ కూడా పుష్ప చిత్రం ద్వారా నేషనల్ అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా ఈ రెండు చిత్రాలు విడుదల కానున్నాయి. ఇద్దరూ నేషనల్ అవార్డు అందుకున్న స్టార్స్ ఒకేరోజున బాక్సాఫీస్ వద్ద పోటీ పడనున్నారు. వాస్తవానికి కమల్ హాసన్ నటించిన ఇండియన్ 2 కూడా అదేరోజున విడుదల చేయాలనుకున్నారు. పుష్ప 2 వల్ల దానిని విరమించుకున్నారు. రఘు తాత చిత్రంతో కీర్తి సురేష్ బన్నీ సినిమాకు పోటీగా రేసులోకి దిగుతున్నారు.

ఒప్పందం కుదరాలంటే దాడులు నిలిపేయాలి

- తేల్చిచెప్పిన హమాస్

గాజా : ఇజ్రాయిల్ గనక దాడులను ఆపేసినట్లైతే బందీలు, ఖైదీల మార్పిడితో సహ పూర్తి స్థాయిలో ఒప్పందం కుదుర్చుకోవడానికి సిద్ధంగా వున్నామని హమాస్ గురువారం మధ్యవర్తులకు తెలిపింది. కాల్పుల విరమణకై ఈజిప్ట్, కతార్ మధ్యవర్తిత్వంలో జరుగుతున్న చర్చలు ఓ కొలిక్కి వస్తున్న తరుణంలో ఇజ్రాయిల్ ఏకపక్షంగా రఫాపై వైమానిక దాడులతోబాటు భూతల దాడులకు దిగింది.. దీంతో చర్చలు ప్రతిష్టంభనలో పడ్డాయి. దాడులు ఆపాలని అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినా, ఇజ్రాయిల్ వాటిని ఏ మాత్రం ఖాతరు చేయలేదు. దాడులను అది మరింత తీవ్రతరం చేసింది. కాల్పుల విరమణ తక్షణమే జరగాలని అంతర్జాతీయ సమాజం ఒత్తిడి తెస్తుండడంతో చర్చల పునరుద్ధరణకు మధ్యవర్తులు మళ్లీ చొరవ చూపారు. ఇజ్రాయిల్ తన దురాక్రమణపూరిత దాడులను కొనసాగిస్తూనే ఉంది. ఆహారం, మందులు, ఇంధన సరఫరాలను అడ్డుకోవడంతో పాలస్తీనీయులు ఆకలి, అనారోగ్యంతో చనిపోతున్నారు.

నిర్ణయాత్మక అంతర్జాతీయ కార్యాచరణ అవశ్యం

ఇజ్రాయిల్‌కు ఆయుధాలపై ఆంక్షలు విధించడంతో సహా నిర్ణయాత్మక అంతర్జాతీయ కార్యాచరణ చేపట్టాల్సిన అవసరముందని ఐక్యరాజ్య సమితి నిపుణులు పలువురు డిమాండ్ చేశారు.. రఫాలో వేలాదిగా బలగాలు మోహరించడం, ప్రతిరోజూ డజన్ల సంఖ్యలో పాలస్తీనియన్లు మరణించడం, ఇప్పటికే 36వేల మంది చనిపోయారు. పది లక్షల మందికి పైగా ప్రజలు నిర్వాసితులయ్యారు.

7, 8 తేదీల్లో హైదరాబాద్‌లో 'ప్రపంచ వరి' సదస్సు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జూన్ 7,8 తేదీల్లో హైదరాబాద్‌నగరంలో 'ప్రపంచ వరి' సదస్సు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల నుంచి ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలు హాజరయ్యే ఈ సదస్సుకు సన్నాహాలు ముమ్మరం చేసినట్టు పేర్కొన్నారు. నిర్వాహకులు, అంతర్జాతీయ పంటల సంస్థ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మెర్సిడేజ్ జోన్స్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త అల్తాస్ జానయ్య శుక్రవారం సచివాలయంలో మంత్రి తుమ్మలతో సమావేశమయ్యారు.

సదస్సు నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రపంచవ్యాప్తంగా 150 మంది వరి ధాన్యం ఎగుమతిదారులు, దిగుమతిదారులతోపాటు అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు, విత్తన కంపెనీల ప్రతినిధులు, అభ్యుదయ రైతులు, రైస్‌మిల్లర్లు పాల్గొంటారని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా తెలిపారు. ఏయే దేశాల్లో ఏరకం వరికి డిమాండ్ ఉందో ఈ సదస్సులో తెలుసుకునే అవకాశం ఉంది.

భారతదేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో జరిగే ప్రపంచ వరి సదస్సులో అత్యుత్తమ వ్యవసాయ యాజమాన్య పద్ధతులు, యాంత్రీకరణపై రైతులకు అవగాహన కల్పించనున్నారు.

వచ్చేది 'ఇండియా' సర్కారే : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : వచ్చేది 'ఇండియా' ప్రభుత్వమేనని, దేశం కోసం కాంగ్రెస్ కొత్త విజన్ తీసుకువస్తున్నదని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు వీడియో సందేశం విడుదల చేశారు. దేశ రాజ్యాంగాన్ని, సంస్థలను రక్షించడానికి స్థిరంగా నిలబడిన ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో అనేక సందర్భాలలో ప్రధాని తప్పుదోవ పట్టించడానికి పదేపదే ప్రయత్నించినప్పటికీ, దాన్ని ఎదుర్కొని ప్రజలకు సంబంధించిన సమస్యలపైనే దృష్టి పెట్టామన్నారు. 'దేశంలోని ప్రతి విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు హామీలను ప్రజల ముందుంచాం. దేశంలోని ప్రతి మూలకు ప్రజాన్యాయం చేకూర్చుతామనే మా సందేశాన్ని వినిపించాం' అని అన్నారు.

'ఇండియా'లో చేరడానికి క్యూలో ఉన్నారు

ఇండియా వేదికలో చేరడానికి ఎన్‌డిఎ నాయకులు క్యూలో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ శుక్రవారం వెల్లడించింది. ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు జైరాం రమేష్, పవన్ ఖేరా, సుప్రియా శ్రీనతే మాట్లాడారు. ఇండియా వేదికకు అనుకూలంగా రానున్న తీర్పు అనేక మంది ఎన్‌డిఎ నాయకులను ఇండియా వేదికలో చేర్చడానికి ప్రేరేపిస్తుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

120 మందికిపైగా బ్రిటన్ ఎంపీలు పోటీకి దూరం

లండన్ : జూలై 4వ తేదీన బ్రిటన్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం బ్రిటన్ పార్లమెంట్ రద్దయింది. గత పద్నాలుగేళ్లుగా కన్జర్వేటివ్ పార్టీనే అధికారంలో ఉంది. అది అనుసరించిన నయా ఉదారవాద విధానాలు బ్రిటన్ ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీశాయి.. ఒపీనియన్ పోల్స్ అంచనాల ప్రకారం... ఈసారి లేబర్‌పార్టీ అధికారంలోకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఎన్నికల ప్రచారానికి కూడా కేవలం ఐదు వారాలే సమయం వున్న నేపథ్యంలో కన్సర్వేటివ్ పార్టీకి ఎదురుదెబ్బే తగిలింది. దాదాపు 129 మంది ఎంపీలు ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ప్రకటించారు. వీరిలో 77 మంది ఆ పార్టీకి చెందిన సీనియర్లే ఉన్నారు. వీరంతా పోటీకి దూరమవ్వడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

మనీష్ సిసోడియా కస్టడీ పొడిగింపు

న్యూఢిల్లీ : ఢిల్లీ మాజీ మంత్రి, ఆప్ నాయకుడు మనీష్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీని శుక్రవారం ఢిల్లీ కోర్టు జులై 3 వరకూ పొడిగించింది. జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసోడియాను కోర్టు ముందు పోలీసులు హాజరుపర్చారు. ప్రత్యేక జడ్జి కావేరీ బవేజా రిమాండ్‌ను పొడిగించారు. మద్యం పాలసీ కేసులో సిసోడియాను గత ఏడాది మార్చి 9న ఇడి అరెస్టు చేసింది.

వార్మప్ మ్యాచ్‌కు టీమిండియా సిద్ధం

- ప్రధాన టోర్నీకి ముందు బంగ్లాదేశ్‌తో ఏకైక పోరు నేడు
- రాత్రి 8.00గం॥ల నుంచి

న్యూయార్క్: ఐసిసి టి20 ప్రపంచకప్ రేపటినుంచి ప్రారంభం కానుంది. ఆదివారం ఉదయం అమెరికా-కెనడా జట్ల మధ్య డెల్లాస్ వేదికగా జరిగే తొలి పోరుతో ఈ మెగా సంగ్రామం ప్రారంభం కానుంది. అదేరోజు రాత్రి గయానా వేదికగా వెస్టిండీస్-పపువ్యూగేనియా జట్ల మరో మ్యాచ్ జరగనుంది. ఈ మెగా టోర్నీకి ముందు అన్ని జట్లు వార్మప్ మ్యాచ్‌లను ఇప్పటికే ఆడగా.. ఐపిఎల్ ముగియడంతో న్యూయార్క్‌కు చేరుకున్న టీమిండియా ఏకైక వార్మప్ మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌తో శనివారం రాత్రి తలపడనుంది. ఈ టోర్నమెంట్ అనంతరం కోచ్ రాహుల్ ద్రావిడ్ పదవీకాలం ముగియనుండడంతో టైటిల్ కొట్టాలన్న కసితో టీమిండియా బరిలోకి దిగుతోంది. ఎన్నో ఏళ్లుగా అందని ద్రాక్షలా ఉన్న ఈ టైటిల్‌ను బరిలో టీమిండియా టాప్ ర్యాంక్‌తో బరిలోకి దిగుతోంది. అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి) టి20 ప్రపంచకప్ టోర్నీ ప్రారంభానికి ముందు నిర్వహించిన ఫొటో షూట్ కార్యక్రమంలో టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం కొంతసేపు వర్షం కురిసినా.. వర్షం తగ్గాక టీమిండియా ఆటగాళ్లు మైదానంలో ప్రాక్టీస్‌లో నిమగ్నమయ్యారు. గురువారం సాయంత్రం విరాట్ కోహ్లి ముంబయి విమానాశ్రయం నుంచి న్యూయార్క్‌కు బయల్దేరాడు. అతడు బంగ్లాదేశ్‌తో వార్మప్ మ్యాచ్‌కు ముందు జట్టుతో కలవనున్నాడు. మెగా టోర్నీలో టీమిండియా జూన్ 5న ఐర్లాండ్‌తో తొలిపోరులో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది.

టి20 ప్రపంచకప్ రేపటినుంచే..

చరిత్ర సృష్టించిన త్రీసా, గాయత్రి

సింగపూర్ ఓపెన్ మహిళల డబుల్స్ సెమీస్‌కు తొలిసారి

సింగపూర్: భారత మహిళల డబుల్స్ జోడీ త్రీసా జోలీ, గాయత్రి గోపీచంద్ చరిత్ర సృష్టించాడు. ఈ టోర్నమెంట్ చరిత్రలో సెమీస్‌కు చేరిన తొలి మహిళల జంటగా వీరు ఈ ఫీట్‌ను నెలకొల్పారు. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో త్రీసా, గాయత్రి ద్వయం హాంకాంగ్ జంటను చిత్తుచేసి సెమీస్‌కు చేరారు. చివరి పాయింట్ వరకు ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో హాంకాంగ్ జంటను త్రీసా-గాయత్రి చిత్తు చేశారు. హోరాహోరీగా సాగిన క్వార్టర్‌ఫైనల్లో త్రీసా-గాయత్రి 18-21, 21-19, 24-22తో నెగ్గి బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్-750 ఈవెంట్‌లో తొలిసారి సెమీఫైనల్లో అడుగుపెట్టారు. శనివారం జరిగే సెమీఫైనల్లో త్రిసా, గాయత్రి జోడీకి జపాన్‌కు చెందిన నమి మత్సుయమ, చిహరు షిఫాతో తలపడనున్నారు.

ప్రి క్వార్టర్స్‌కు కోకా గాఫ్

ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ



పారిస్: అమెరికా సంచలనం, 3వ ర్యాంకర్ కోకా గాఫ్ ప్రి క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన మూడోరౌండ్ పోటీలో గాఫ్ 6-2, 6-4తో ఉక్రెయిన్‌కు చెందిన డయానాపై వరుససెట్లలో విజయం సాధించింది. ప్రి క్వార్టర్స్‌లో గాఫ్.. ఇటలీకి చెందిన 51వ ర్యాంకర్ ఎలిసెబెట్టాతో తలపడనుంది. ఎస్ట్రిమెస్కా ఈ మ్యాచ్‌లో అనవసర తప్పిదాలు చేయడంతో భారీ మూల్యం చెల్లించుకొని ఓటమిపాలైంది. ఇక రష్యాకు చెందిన 17వ సీడ్ సమసనోవా, 19వ సీడ్ అజరెంకా, 20వ సీడ్ పయెంచుకోవా మూడోరౌండ్‌లో ఓటమిపాలయ్యారు. సమసనోవా 6-7(4-7), 2-6తో కొక్లెటెర్రొ(ఇటలీ), అజరెంకా 3-6, 6-3, 5-7తో ఆండ్రీవా(రష్యా) చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక పయెంచుకోవా 4-6, 4-6తో బోగ్డాన్(రొమేనియా) చేతిలో పరాజయాన్ని చవిచూసింది.

ఐసిసి టి20 ప్రపంచకప్ (గ్రూప్ లీగ్) మ్యాచ్‌ల షెడ్యూల్

తేదీ	ఎవరెవరికి?	వేదిక	సమయం
02(ఆది)	అమెరికా × కెనడా వెస్టిండీస్ × పపువ్యూగేనియా	డెల్లాస్ గయానా	ఉ.6.00గం॥లకు రా.8.00గం॥లకు
03(సోమ)	నమీబియా × ఒమన్ శ్రీలంక × దక్షిణాఫ్రికా	బార్బొడాస్ న్యూయార్క్	ఉ.6.00గం॥లకు రా.8.00గం॥లకు
04(మంగళ)	ఆఫ్ఘనిస్తాన్ × ఉగాండా ఇంగ్లండ్ × స్కాట్లాండ్ నెదర్లాండ్స్ × నేపాల్	గయానా బార్బొడాస్ డెల్లాస్	ఉ.6.00గం॥లకు రా.8.00గం॥లకు రా.9.00గం॥లకు
05(బుధ)	**ఇండియా × ఐర్లాండ్**	**న్యూయార్క్**	**రా.8.00గం॥లకు**
06(గురు)	పపువ్యూగేనియా × ఉగాండా ఆస్ట్రేలియా × ఒమన్ అమెరికా × పాకిస్తాన్	గయానా బార్బొడాస్ డెల్లాస్	ఉ.5.00గం॥లకు ఉ.6.00గం॥లకు రా.9.00గం॥లకు
07(శుక్ర)	నమీబియా × స్కాట్లాండ్ కెనడా × ఐర్లాండ్	బార్బొడాస్ న్యూయార్క్	ఉ.12.30గం॥లకు రా.8.00గం॥లకు
08(శని)	న్యూజిలాండ్ × ఆఫ్ఘనిస్తాన్ శ్రీలంక × బంగ్లాదేశ్ నెదర్లాండ్స్ × దక్షిణాఫ్రికా	గయానా డెల్లాస్ న్యూయార్క్	ఉ.5.00గం॥లకు ఉ.6.00గం॥లకు రా.8.00గం॥లకు
09(ఆది)	వెస్టిండీస్ × ఉగాండా **ఇండియా × పాకిస్తాన్** ఒమన్ × స్కాట్లాండ్	గయానా **న్యూయార్క్** ఆంటిగ్వా	ఉ.6.00గం॥లకు **రా.8.00గం॥లకు** రా.9.30గం॥లకు
10(సోమ)	దక్షిణాఫ్రికా × బంగ్లాదేశ్	న్యూయార్క్	రా.8.00గం॥లకు
11(మంగళ)	పాకిస్తాన్ × కెనడా	న్యూయార్క్	రా.8.00గం॥లకు
12(బుధ)	శ్రీలంక × నేపాల్ ఆస్ట్రేలియా × నమీబియా **ఇండియా × అమెరికా**	ఫ్లోరిడా ఆంటిగ్వా **న్యూయార్క్**	ఉ.5.00గం॥లకు ఉ.6.00గం॥లకు **రా.8.00గం॥లకు**
13(గురు)	వెస్టిండీస్ × న్యూజిలాండ్ బంగ్లాదేశ్ × నెదర్లాండ్స్	ట్రినిడాడ్ సె.విన్సెంట్	ఉ.6.00గం॥లకు రా.8.00గం॥లకు
14(శుక్ర)	ఇంగ్లండ్ × ఒమన్ ఆఫ్ఘనిస్తాన్ × పపువ్యూగేనియా అమెరికా × ఐర్లాండ్	ఆంటిగ్వా ట్రినిడాడ్ ఫ్లోరిడా	ఉ.12.30గం॥లకు ఉ.6.00గం॥లకు రా.8.00గం॥లకు
15(శని)	దక్షిణాఫ్రికా × నేపాల్ **ఇండియా × కెనడా** నమీబియా × ఇంగ్లండ్	సె.విన్సెంట్ **ఫ్లోరిడా** ఆంటిగ్వా	ఉ.5.00గం॥లకు **రా.8.00గం॥లకు** రా.9.30గం॥లకు
16(ఆది)	ఆస్ట్రేలియా × స్కాట్లాండ్ పాకిస్తాన్ × ఐర్లాండ్	సె.లూసియా ఫ్లోరిడా	ఉ.6.00గం॥లకు రా.8.00గం॥లకు
17(సోమ)	బంగ్లాదేశ్ × నేపాల్ శ్రీలంక × నెదర్లాండ్స్ న్యూజిలాండ్ × పపువ్యూగేనియా	సె.లూసియా సె.లూసియా ట్రినిడాడ్	ఉ.5.00గం॥లకు ఉ.6.00గం॥లకు రా.8.00గం॥లకు
18(మంగళ)	వెస్టిండీస్ × ఆఫ్ఘనిస్తాన్	సె.లూసియా	ఉ.6.00గం॥లకు

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68